RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 14 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఏప్రిల్, 27, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో
# రైతు రుణమాఫీ

- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్,26,తెలంగాణ పత్రిక:** సమాజం లోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవే ర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు-రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు.



## కర్రెగుట్టల్లో భారీ
# ఎన్‌కౌంటర్...
## 38 మంది మావోయిస్టులు మృతి!



**ములుగు:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగుతోంది. ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్ తగిలింది. భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి. ఐదో రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. బలగాలకు దిశానిర్దేశం చేస్తూ గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో శనివారం దాడుల్లో భాగంగా 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. శుక్రవారం తుపాకులు, బాంబుల శబ్దాలు మారుమోగాయి. ఉదయం ఏడు గంటల నుంచే నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లు చక్కర్లు కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు. గత రాత్రి 10 గంటల వరకు భారీ కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపించాయని అన్నారు.



# 15వ రోజ్‌గార్ మేళా..
## 51,000 మందికి నియామకపత్రాల పంపిణీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26:** 15వ రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ఉద్యోగాలు పొందిన 51,236 మందికి ప్రధాని నరేంద్ర మోడీనియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా 47 ప్రదేశాల్లో నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌ను ఉద్దేశించి ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. దేశంలో యువతకు అనేక అవకాశాలున్నాయని తెలిపారు. దేశంలో స్వయం ఉపాధి అవకాశాలు నిరంతరం పెరుగుతూనే ఉండేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 'యువత కొత్త బాధ్యతలు చేపట్టి భారతదేశ ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, అంతర్గత భద్రత, ప్రజల సంక్షేమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. యువత ఎంత అంకితభావంతో ఉంటే, అంత వేగంగా వికసిత్ భారత్ సాధ్యం అవుతుంది' అని వ్యాఖ్యానించారు.స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా,డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు ఆవిష్కరణ, ప్రతిభకు వెలికి తీయడానికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు.

# రాహుల్ గాంధీకి పూణే కోర్టు సమన్లు



లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పుణే కోర్టు సమన్లు జారీచ సింది. లండన్ పర్యటన సమయంలో స్వాతంత్ర్య సమర యోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల హైకోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. వాటిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. దీనిపై శుక్రవారం విచారణ జరగ్గా.. సుప్రీంకోర్టు కూడా రాహుల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన వ్యాఖ్యలు బాధ్యాతారహితంగా ఉన్నాయని మండిపడింది. ఈ కేసులో భాగంగానే ఆయనకు కోర్టు శనివారం సమన్లు ఇచ్చింది. కాగా.. సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ రాహుల్‌పై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు గతంలో తేల్చారు.

## కేసీఆర్ కు కుటుంబ సభ్యుల నుంచే
# ముప్పు..
### - ఎంపీ అరవింద్



**హైదరాబాద్,ఏప్రిల్,26,తెలంగాణ పత్రిక:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కు ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకేగత కొన్నేళ్లుగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారన్నారు. అందరు ఒకే దగ్గర ఉంటేతనను కుటుంబ సభ్యులే చంపేఅవకాశం ఉందనే భయంతో కేసీఆర్ దూరంగా ఉంటున్నారని ఎంపీ ధర్మపురిఅరవింద్ షాకింగ్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ధర్మపురి అరవింద్ మీడియాతో మాట్లాడుతూ కన్న బిడ్డలు ఆయనను కలవాలన్నముందుగా అపాయింట్మెంట్ ఉండాల్సిందేనని చెప్పారు.మాజీ మంత్రి కేటీఆర్‌పై అరవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై టెక్నికల్ రిపోర్ట్‌ను మీడియాకు ఇచ్చారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో
# రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత!

**హైదరాబాద్,ఏప్రిల్,26,తెలంగాణ పత్రిక:** ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాం తంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన




విషయం తెలిసిందే.శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో కొనసా గుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ స్పష్టం చేసింది.



## ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట
# పెహల్ గాం ఘటన
### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్


**హైదరాబాద్,ఏప్రిల్,26,తెలంగాణ పత్రిక:** ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందిం చేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వణుకుపు ట్టేలా చర్యలుండబోతున్నాయన్నారు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకో బోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఇవాళ నిర్వహించిన..



## కుప్వారా, మాచిల్‌లో భారీగా
# ఆయుధాలు స్వాధీనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. భద్రతా బలగాలు రాష్ట్రం నలుమూలలు ఉగ్రవాదలు కోసంజల్లెడ పడుతున్నాయి. ఇప్పటికే లష్కర్-ఎ-తాయిబా ప్రధాన కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రతా బలగాలు హతమార్చాయి. ఉగ్రవాదులు భద్రతా బలగాల నుంచి తప్పించుకొనేందుకు స్థావరాలను మారుస్తున్నారు. ఈ నేపథ్యంలో కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల కోసం నిర్వహించిన కూంబింగ్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాదులు భారీగా దాచి పెట్టిన ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మాచిల్ ప్రాంతంలో కూడా నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి.

# కాళేశ్వరం నాణ్యత లోపానికి కారణమైన వాళ్లపై చర్యలు తప్పవు
### - మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్,26,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నదుల అభివృద్ధి,సంరక్షణ సంస్థ నివేదికలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన డొల్లతనం పూర్తిగా బహిర్గతమైందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు అబద్ధాలు చెప్పడం తప్ప మరేమీ తెలియదని ఎద్దేవా చేశారు. నివేదిక ఆధారంగా తప్పిదాలపై తప్పకుండా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ఎనిమిదో వింతే అని వ్యాఖ్యానించిన కోమటిరెడ్డి.. మూడు సంవత్సరాల్లో నిర్మించి, రెండు సంవత్సరాల్లో కూలిపోయే ప్రాజెక్టు నిజంగానే ఎనిమిదో వింత అంటూ తీవ్రంగా విమర్శించారు. నివేదిక ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణాలు మన్నికలేకపోయాయని స్పష్టం అయ్యిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు దేవుడు నోరు ఇచ్చాడు తప్ప ఇంకేమీ ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రాజెక్టుకు, కాళేశ్వరం ప్రాజెక్టుకు పోలిక ఏమిటి? అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో నీరు మళ్లించే పనిలో కెటీఆర్ ప్రమేయం ఉందని, అయితే కేటీఆర్‌కు ఏ మాత్రం అవగాహన లేదని వ్యాఖ్యానించారు.



## ఫెమినా మిస్ ఇండియాకు స్వాగతం పలికిన మంత్రి పొన్నం, స్మితా సబర్వాల్

**హైదరాబాద్,ఏప్రిల్,26,తెలంగాణ పత్రిక:** 72వ మిస్ వరల్డ్ పోటీలనేపథ్యంలో ఫెమినా మిస్ ఇండియా-2023 నందినిగుప్తా హైదరాబాద్ నగరంలో సందడి చేశారు. ఈ మేరకు శనివారం బేగంపేట టూరిజం ప్లాజాలో నందిని గుప్తాకు మంత్రి పొన్నం ప్రభాకర్,టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్ ఆమెకుస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నందిని గుప్తను సత్కరించారు.కాగా,72వ మిస్ వరల్డ్ అందాల పోటీలు తెలంగాణలో జరగనున్న విషయం తెలిసిందే.

## పహల్‌గామ్ ఉగ్రదాడిపై విచారణకు సిద్ధం: పాక్ ప్రధాని



**ఇస్లామాబాద్,ఏప్రిల్ 26:** ఫహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణకాండ సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండించిన దేశ ప్రజలు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కేంద్రం కూడా పాకిస్థాన్‌పై ప్రతిదాడిని ప్రారంభించింది. సింధు జలలా ఒప్పందం నిలిపివేత.. భారత్‌లో నివసిస్తున్న పాక్ పౌరుల వీసా రద్దు వంటి చర్యలను చేపట్టింది.

# మన రాష్ట్రం,మనబీఆర్ఎస్,మన కేసీఆర్

## కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ - పట్టణాలు ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం..బోయిన్ పల్లి లో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక బైక్ ర్యాలీ





సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 26 తెలం గాణ పత్రిక :చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో చలోవరంగల్ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పిలుపు నిచ్చారు.కూకట్ పల్లి నియోజకవర్గ ఓల్డ్ బోయిన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలతో ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో చలో వరంగల్ సన్నాహక బైక్ ర్యాలీ నిర్వహించారు..ఈ ర్యాలీ పార్టీ కార్యాలయం నుంచి దుబాయ్ గేట్,అంజయ్య నగర్,బడా మసీద్, హస్మత్ పేట్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా తిరుగుతూ ప్రచారాన్ని సాగింది..ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో నవ యువకుడిలా పార్టీతో పాటు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారని ముద్దం అన్నారు. 119 డివిజన్ నుండి 1000 మందికి పైగా సభకు తరలి వెళ్లనున్నట్లు, లక్షలాది మందితో జరిగే సభను విజయవంతం చేయాలని ముద్దం నరసింహ యాదవ్ కోరారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగం కోసం దేశ ప్రజలంతాఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారని ముద్దం అన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో బిఆర్ఎస్ నాయకులు మధ్య ఎలాంటి విభేదాలు లేవు అన్ని అందరూ పార్టీ కోసమే పని చేస్తున్నట్లు ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రి జంగయ్య, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్,మట్టి శ్రీనివాస్,రాజ ముదిరాజ్, బుర్రియాదగిరి,పోచయ్య,హరినాథ్, రాజు గౌడ్, మక్కల సత్యనారాయణ,కోమటి బాలరాజ్, చందు యాదవ్, వెంకటేష్ యాదవ్,మన్నే ఉదయ్ యాదవ్,కుమ్మరి బాలరాజ్, ఐలేష్ అంజి,దేవేందర్, బబ్లు,చిన్న, రవి,అమీర్,గణేష్, శ్రావణ్, దస్తగిరి,సంపత్,సురేష్,నాగరాజు, వెంకటేష్, ధనరాజ్,బాబా,దశరథ్,కార్తీక్, బిఆర్ఎస్ నాయకులు,ముద్దం యువసేన అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర ప్రభుత్వం భద్రతా వైఫల్యంతోనే పహల్గాం లో టూరిస్టులపై ఉగ్రదాడి జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజొద్దీన్




సదాశివపేట,ఏప్రిల్ 26, (తెలంగాణ పత్రిక ) శనివారం సదాశివపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపడం హేయమైన చర్య అన్నారు . మోడీ సర్కార్ నిగా వైఫల్యంతోనే ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోకి ప్రవేశించారని కేంద్ర నిఘా సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు . పహల్గాం లో ఉగ్ర దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినం గా శిక్షించాలని బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ కోరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెహ్మాన్ నాయకులు షఫీ అహ్మద్,ముస్తాపా, పాండు, వెంకట్ గౌడ్, ప్రియాంక, శంకరమ్మ, జ్యోతి, సాధిక్ అలీ, బిపాషా, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు



మెట్టుపల్లి, 26,ఏప్రిల్,. ( తెలంగాణ పత్రిక )సమాజం లోని అన్నీ వర్గాల ప్రజలకు న్యాయ విజ్ఞానం అందించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నాం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకి ఆయన ముఖ్య అతిథి గా హాజరు ఐయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయరంగానికి సంబంధించిన జడ్జీలు, న్యాయవాదులు, పోలిసులు కూడా నిత్య విద్యార్థులే నని, ప్రతి ఒక్కరూ సబ్జెక్ట్ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నరసయ్య, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, దయ్యా రాజారాం లు వివిధ సామాజిక అంశాలు, చట్టాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ , లోక్ అదాలత్ సభ్యులు వద్దేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, దయాకర్ వర్మ, శేఖర్, నర్సయ్య, గోపి, వెంకటేష్, రాజేశ్వర్ గౌడ్ మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన జీడిపల్లి రాంరెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్26(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పొట్టనోల్ల పోచయ్య ఆకస్మిక మరణం బాధాకరమని శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబీకులకు మనోధైర్యం అందించి రూపాయలు 2500/- ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోచయ్య కుమారుడు రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా, నేడు పోచయ్య మరణంతో వారి కుటుంబానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బికారి పెంటోజీ, బండారు స్వామి గౌడ్, కొమురయ్య, లింగం, ఎల్లయ్య, మల్లయ్య, కనకయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జి ఎం విజయభాస్కర రెడ్డి

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక):సింగరేణి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు.శనివారం గోలేటి శ్రీ భీమన్న మైదానంలో వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. 25 రోజుల పాటు శిక్షణ శిబిరం ఉంటుందన్నారు. ఫుట్ బాల్ , వాలీ బాల్ , అథ్లెటిక్స్ ను విద్యార్థులు ఉత్సాహం గా సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ ఓ టు జి ఏం కె రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఇంచార్జి పీ ఓ జే శంకర్ , ,సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ , స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నఎమ్మెల్సీ కవిత

### కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజిమ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26 : బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసు లో అడ్డంగా దొరికి జైలు పాలై ఆ తర్వాత మితిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడు తున్న దని కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజిమ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పై చేసిన కామెంట్ పై స్పందించి న మహమ్మద్ అజిమ్ ఎమ్మెల్సీ కవిత ఉద్దేశించి మాట్లాడుతూ నేను రాజకీయంలో బలంగా ఉన్నానని అపోహ లో దురుద్దేశ్యముతో రాహుల్ గాంధీని కల్వకుంట్ల కవిత విమర్శించడం జరుగుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి పోకుండా నియోజకవర్గం ప్రజల లో సమస్యలను వినిపించకుండా అక్కడ ఉన్న ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే ఆ ప్రజలను కూడా పట్టించుకోని నాయకుడు ఎవరైతే ఉన్నారంటే అది కేసీఆర్ కల్వకుంట్ల కవితలే అన్నారు. బంగారు తెలంగాణ చేస్తా అని అప్పుల తెలంగాణ చేసింది కేసీఆర్ అని విమర్శించారు. కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో ఐదు నెలలు జైలు జీవితం గడిపింది నిజము కాదా అని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత జాగృతి పేరుతో వందల కోట్లు సంపాదించింది మీరు కదా అన్నారు. రాహుల్ గాంధీని విమర్శిస్తే ఊరుకునే పరిస్థితి లేదని ఖబడ్దార్ కల్వకుంట్ల కవిత అంటూ హెచ్చరించారు.



## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర....

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,26 (తెలంగాణ పత్రిక): ఆంధ్రపాలకుల చెర నుండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని తనదైన మార్క్ పాలనతో కేసీఆర్ ముందుకు నడిపించారన్నారు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. రేగొండ మండలం తిరుమలగిరి,జూబ్లీనగర్, అర్ జీ తండా,భాగీర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .. ఈ సందర్భంగా వారు మాట్లాడుడుతూ.... ఆంధ్ర పాలకుల పరిపాలనలో తెలంగాణ ప్రజలకు జరుగతున్న అన్యాయాల నుండి తెలంగాణ ప్రజల కష్టాలను నెరవేర్చడం కొరకు ప్రత్యేక తెలంగాణయే శరణ్యం అని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నీళ్ళు, నిధులు, నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బిఆర్ ఎస్ పార్టీ, ఉద్యమనేత కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరిని ఒక్కే తాటిపై నడిపించి అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ ప్రజలను తన నీడన కాపాడుకున్న జెండా గులాబీ జెండా. కేసీఆర్ తన మార్క్ పాలనలో అభివృద్ధి సంక్షేమ



రంగంలో కారు వేగంతో దూసుకెళ్లి అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. పదవుల కోసం పుట్టిన పార్టీ కాదు తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ 2025 నాటికి 25 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యమ గడ్డ ఓరుగల్లు (ఎల్కతుర్తి) వేదికగా నిర్వహిస్తున్న రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలుదాం బహిరంగ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## జోరుగా గుట్కాల అమ్మకాలు..! పట్టించుకోని అధికారులు..!



చేర్యాల, ఏప్రిల్ 26, (తెలంగాణ పత్రిక):చేర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాలలో గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గుట్కాల పై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్రాణానంతగా అమ్మకాలను అరికట్టడంలో సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదని, అమ్మకాలను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. చేర్యాల పట్టణంలోని వివిధ సూపర్ మార్కెట్లో , కట్ మిట్ షాపుల్లో హెూల్ సేల్ ధరల పేరుతో చేర్యాల పట్టణంలోని పలు పాన్ షాప్ లకు, కిరాణా షాపులకు, సమీప గ్రామాలలోని చిన్న పెద్ద కిరాణా షాపులకు గుట్కాలు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం గుట్కాలు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకొని కేసులు పెడతామని చెప్పినప్పటికీ అమ్మకాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. యువత పొగాకుకు అలవాటు పడి గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సరు, నోటి క్యాన్సరు, వివిధ రోగాల బారిన పడి తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిలిస్తున్నారు. అధికారులు రైడింగ్ కోసం వచ్చినప్పుడు ఆ ఒక్కరోజు జాగ్రత్త పడుతూ గుట్కాల స్టాకును వారి కంట పడకుండా దాచేసి గుట్కా వ్యాపారులు అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారు. తనిఖీలు ముగిసిన అనంతరం యధావిధిగా అమ్మకాలను కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి, చర్యలు తీసుకోకుండా పటిష్టంగా చర్యలు తీసుకొని అమ్మకపు దారులపై కేసులు పెట్టడమే కాకుండా వారిషాపులను మూసివేయాలని ప్రజల కోరుకుంటున్నారు.

## సెలవులకు ఊరెళ్తున్నారా..

# జరభద్రం! ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక)వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం




చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

## ఐకెపి సెంటర్ ప్రారంభం మార్కెట్ డైరెక్టర్ హింగే రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) ముద్దునూరు గ్రామంలో మార్కెట్ డైరెక్టర్ హీంగే రామారావు ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ప్రారంభోత్స కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర 500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపిఎం గుజ్జుల రాజకుమార్ సీసీ బాబు ఏఈఓ రాజేష్ మార్కెట్ డైరెక్టర్ హీంగే రామారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు పసుల సదానందం మాజీ ఎంపిటిసి దొడ్డ కుమారస్వామి మహిళా అధ్యక్షురాలు రమ మండల నాయకులు కోరే రాజేష్ బండారి ప్రకాష్ కృష్ణ ప్రశాంత్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## జిల్లా న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం



వేములవాడ,ఏప్రిల్,26, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి, రాజన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సభ్యులు నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, జక్కుల పద్మ, బూర సరిత, ఉన్నారు.

## ఆర్టీసీ యాప్‌ల సేవలపై ప్రచారం



తెలంగాణ పత్రిక,ఏప్రిల్,26, (ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో):ఆర్టీసీ యాప్‌ల ద్వారా అందిస్తున్న అత్యాధునిక సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో, శనివారం రోజు ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.వి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆసిఫాబాద్ పట్టణంలోని పలుప్రభుత్వ కార్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఎస్పి కి (జిల్లా పోలీసు అధికారి) %ఌ=% కోడ్ స్కానర్ తో కూడిన ప్రత్యేక కీ చైన్ ను అందజేశారు. అంతేకాక, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కి, ఎస్.హెచ్.ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) కీ కూడా ఈ కీచైన్లు అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, "ఆర్టీసీ అందిస్తున్న ఆధునిక సౌకర్యాలను ప్రయాణికులు పూర్తిగా వినియోగించుకోవాలి," అని సూచించారు. ఆర్టీసీ యాప్‌ల వల్ల ప్రయాణికులకు సులభతరమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన ప్రశంసించారు.

## గురుకుల ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు స్వీకరణ

బోథ్, ఏప్రిల్ 26,తెలంగాణ పత్రిక: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సొసైటీ పరిధిలోని జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకుల కళాశాల బాలికలు బోథ్ ప్రిన్సిపల్ జీ. సంగీత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 239 గురుకుల జూనియర్ కళాశాలలు ఉండగా వీటిలో ఎం.పీ.సీ,బైపిసి,సి.ఈ.సి. ఎం.ఈ. సి.వొకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నావని పేర్కొన్నారు.ఈ విద్య సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైనా విద్యార్థులు మాత్రమే ఈ ప్రవే శానికి అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మే 15వ తేదీ వరకు సొసైటీ అధికారిక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ tgswreis.telangana.gov.in సందర్శించాలని తెలిపారు.



# సంపాదకీయం

## ఇబ్బందుల్లో నల్ల సముద్ర నౌకా ఒప్పందం?

నల్ల సముద్ర ప్రాంతంలో నౌకల స్వేచ్ఛా రవాణా, ఇంధన వ్యవస్థలపై అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ఒప్పందం ఇబ్బందుల్లో పడిందా అంటే వస్తున్న వార్తలు దాన్నే సూచిస్తున్నాయి. పరస్పరం ఇంధన వ్యవస్థల మీద దాడులు చేసుకోకూడదనేది ఒధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్‌స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం. ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు. దీనిలో ప్రధాన అంశం. దీన్ని ఉల్లంఘించినట్లు రెండు దేశాలు బుధవారం నాడు పరస్పరం ఆరోపించుకున్నప్పటికీ అమెరికా రంగంలోకి దిగితే పరిస్థితి చక్కపడవచ్చు. అయితే తమ వ్యవసాయ, ఎరువుల ఎగుమతి లావాదేవీలకు సంబంధించి తమ రిజర్వు, వ్యవసాయ బ్యాంకులు, ద్రవ్య సంస్థల మీద ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తేనే తమ వైపు నుంచి ఒప్పందం అమలు జరుగుతుందని అంటూనే మార్చి 18 నుంచి తాము ఎలాంటి దాడులు చేయలేదని రష్యా అంటోంది. అదంతా నిజం కాదు, ఆ రోజు నుంచి ఇప్పటికి ఎనిమిది ఇంధన వసతులపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ ప్రత్యారోపణ చేయగా క్రిమియా లోని గ్యాస్ నిల్వలతో సహా తమ పైప్‌లైన్ల మీద జెలెన్‌స్కీ సేనలు దాడి చేసినట్లు పుతిన్ యంత్రాంగం ప్రకటించింది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా వైపు నుంచి ఇది రాసిన సమయానికి ఎలాంటి స్పందన, ప్రకటన వెలువడలేదు. ఈ ఒప్పందంతో ఐరోపా యూనియన్‌కు ఎలాంటి ప్రమేయం, పాత్ర లేదు. రష్యా సైనిక చర్యకు ప్రతిగా అమెరికాతో పాటు ఐరోపా దేశాలు కూడా ఆంక్షలు అమలు జరుపుతున్నాయి. బేషరతుగా ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలిగితేనే తాము వాటి ఎత్తివేత గురించి ఆలోచిస్తామని ఐరోపా యూనియన్ ఇప్పటికే ప్రకటించింది. దీని గురించి అమెరికా నుంచి ఎలాంటి ప్రతిపాదన వెలువడలేదు. అందువలన ఏం జరుగుతుంది, ఒప్పందం ఎలా అమలు జరుగుతుందనేది ఎవరూ చెప్పలేని స్థితి. ఇంధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్‌స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం. ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు. భారత్, చైనా తటస్థంగా ఉన్నాయి తప్ప రష్యాకు మద్దతు ఇచ్చాయనటమే పెద్ద వక్రీకరణ. రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. అమెరికా–రష్యా రాజీపడి దగ్గరైతే ఐరోపా దేశాలు చైనాకు దగ్గర కావచ్చని గతంలోనే జోశ్యాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు పశ్చిమ దేశాల దళాలను నియోగించాలన్న ప్రతిపాదనకు చైనా మద్దతు తెలిపినట్లు చెప్పటానికి ఆధారాలేమిటో తెలియదు. ఈ సంక్షోభం త్వరగా పరిష్కారం కావాలని చైనా గతంలోనే బహిరంగంగా ప్రకటించింది తప్ప ఎవరికీ మద్దతు ఇవ్వలేదు, ఖండించనూ లేదు. అయితే పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది, అదే భారత్ కూడా చేసింది. శాంతి స్థాపక వ్యవహారాల చొరవలో తమ ప్రమేయం గురించి సీ జిన్‌పింగ్ వాకబు చేస్తున్నట్లు జర్మన్ పత్రిక ఒకటి రాసిన ఆధారం ఐరోపా వ్యవహారాల్లో చైనా ప్రమేయా నికి అమెరికా అంగీకరిస్తుందా? దాని అనుయాయులుగా ఉన్న పశ్చిమ ఐరోపా ధనిక దేశాలు సరేనంటాయా? ఇప్పటికైతే ఊహాజనితమే, ప్రపంచ రాజకీయ చిత్రపటమే మారిపోతుంది !

# గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతి ఘనంగా రామానుజన్ 105వ వర్ధంతి

## మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక: గణిత శాస్త్ర ప్రసిద్ధుడు రామానుజన్ వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో గణితశాస్త్ర వేత్త రామానుజన్ 105వ,వర్ధంతిని మహనీయుల స్ఫూర్తి వేదికఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ భారతీయ గణిత మేధావి ఇరవైయవ శతాబ్దపు గణితశాస్త్రంలో ప్రసిద్ధుడు రామానుజన్ లెక్కల్లో కొత్త సూత్రాలను నేర్పిన రామానుజన్ మానవ లోకానికి కొత్త అంశాన్ని పరిచయం చేసి చరిత్రలో నిలిచిపోయిన గణిత శాస్త్ర ప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజన్. బీజగణితము త్రికోణమితి కలన గణితము వైశ్లేషిక రేఖాగణితం మొదలైన వాటి పైన ఆనాడు సంఖ్యావాదానికి సంబంధించిన ఇతను ఎక్కువ ప్రధాన సంఖ్యలు ఇంటిగ్రల్ మ్యాజిక్ స్క్వేర్ కంటిన్యూడ్ ప్రొడక్షన్స్ పై పరిశోధన చేశాడు. రెండు కంటే పెద్దది అయిన ప్రతి సరి సంఖ్య ను ప్రధాన సంఖ్యల మొత్తంగా రాయవచ్చని వివరణ ఇచ్చాడు రచించిన గ్రంథంలోని దాదాపు 6000 సిద్ధాంతాలకు నిరూపణలు తెలియజేశాడు. ఇంగ్లాండ్లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో డాక్టర్.జి హెచ్‌ఆర్ డి వద్ద పరిశోధనలు చేశాడు ఇంగ్లాండులో శ్రీనివాస రామానుజన్ ఆరేళ్ళ పాటు కఠోరమైన శ్రమ చేసి 32 పరిశోధనా పత్రాలు సమర్పించాడు ఇతని ప్రతిభను గుర్తించిన ఇంగ్లాండ్ ప్రభుత్వం ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ ఆఫ్ ది అనే గౌరవంతో సత్కరించింది ఈ గౌరవాన్ని పొందిన మొదటి భారతీయుడు శ్రీనివాస రామానుజన్, త్రికోణమితిని అవపోసన పట్టాడు జార్జి కార్ రాసిన శుద్ధ అనువర్తన గణిత శాస్త్ర గ్రంథం పై అనేక సిద్ధాంతాలకు, విశ్లేషణాత్మకంగా సూక్ష్మంగా వివరణలు రాశాడు రామానుజన్ ప్రతిభను గుర్తించే ఫ్రైడ్ నోట్బుక్ గా ప్రాముఖ్యత చెందాయి మద్రాస్ విశ్వవిద్యాలయం ఇతని ప్రతిభను గుర్తించి 1913లో నెలకు 75 రూపాయల ఉపకార వేతనం మంజూరు చేసింది మరింత ఉత్సాహంతో రామానుజన్ సుమారు 120 సిద్ధాంతాలను అనేక సూత్రాలను ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు విశ్వవిద్యాలయం పంపించాడు. ఇంగ్లాండ్లో వారితో కలిసి రామానుజన్ అనేక సిద్ధాంతాలు ముఖ్యంగా సంఖ్యావ్యవస్థలో శర్విలపద్ధతి బీజ గణిత సర్వ సమీకరణాలు దీర్ఘవృత్తాకార ప్రమేయాలు వంటివి అనేకం రాశాడు 1918లో ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది భారత ప్రభుత్వం రామానుజన్ గణితానికి చేసిన అమోఘమైన సేవను గుర్తించి అతని పేరున తపాల బిళ్ళలపై ముద్రించారు 125వ జయంతి సందర్భంగా 2012 సంవత్సరాన్ని గణితసంవత్సరంగా ప్రకటించింది. అన్వేషణలో అద్భుతాలు ముఖ్యంగా చిన్నతనంలో బయటపడతాయి కాబట్టి ప్రతి విద్యార్థి గణితంపైన ఆసక్తిని పెంచుకోవాలి నిత్యం సాధనతో గణితాన్ని సులభతరం చేసుకోవచ్చని ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి పాల్గొని ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం గురించి మాట్లాడారు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాలేమియా గాయకుడు



మీదిండ్ల కృష్ణయ్య యుటిఎఫ్ నాయకులు వెంకటేష్, దర్శన్ కుమార్, బాలస్వామి, నాగరాజు, వెంకటేష్, నరసింహ ఎర్రంభాస్కర్,పానుగంటి రాములు, డిటిఎఫ్ నాయకులు ఈరపోగు నరసింహ, సత్తార్, పి ఆర్ టి యు నాయకుడు ఏటూరి రంగన్న, డి టి యు నాయకులు బండారి శ్రీనివాసులు,సులిగిరి వెంకటస్వామి, విశ్రాంత ఉపాధ్యాయులు భద్ర సేనయ్య, భగవంతు రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారి, వనపర్తి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వరాచారి, సత్యం చారి, సురేష్ చారి, గంగాధర్ చారి నాగరాజు చారి, వనపర్తి పండిత పరిషత్ నాయకులు దర్శన్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభతో బీజేపీ, కాంగ్రెస్‌ల గుండెలు ఘల్లుమనాలి....ప్రతి కార్యకర్త సైనికుడిలా సభకు కదలాలి...

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవి రవీందర్

కుకునూరుపల్లి, ఏప్రిల్ 26,(తెలంగాణ పత్రిక): ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్, బీజేపీ లకు వణుకు పుడుతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. శనివారం కుకునూరుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ వాదులు, కార్మిక, కర్షక లోకం కదలి వచ్చి మన ఇంటి పార్టీ బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కళ్ళు తెరిచే విధంగా సభలో కేసీఆర్ ప్రసంగం ఉండనుందన్నారు. కోసం పుట్టిన మన ఇంటి పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్



బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొని తెలంగాణ ప్రజల దశదిశను మార్చా రన్నారు. తెలంగాణ అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే తెలంగాణ అని అన్నారు. రజతోత్సవ సభను ఏర్పాటు చేయడం చూసి జీర్ణయించుకోలేకపోతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ 420 హామీలతో గద్దెనెక్కి 16 నెలల పాలనలో రాష్ట్ర అభివృద్ధి అటకెక్కిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక రాష్ట్ర స్థితిగతులను అధోగతి పాలు చేసిన చరిత్ర కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ బహిరంగ సభతో దేశ, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రమే మారిపోనుందని దేవి రవీందర్ అన్నారు.

# రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందిస్తున్న నాణ్యమైన సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి...రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 26 :–ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందిస్తున్న నాణ్యమైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ సూచించారు. శనివారం రోజున ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొమ్మిది సంవత్సరాల పాప అండాశయ కాన్సర్ తో బాధపడుతూ రిమ్స్ లో చేరినట్లు తెలిపారు. పీడియాట్రిక్ సర్జన్ దేవిదాస్ పాపను పరీక్షించి విజయవంతంగా సర్జరీ చేశారని పేర్కొన్నారు. రిమ్స్ లో అత్యంత నాణ్యమయిన సేవలందిస్తున్నామని వెల్లడించారు. ఖాళీగా ఉన్న విభాగాల్లోనూ వైద్యుల భర్తీకి కృషి చేస్తున్నామన్నారు.

# బంగారం దొంగతనం చేసిన వ్యక్తుల అరెస్టు

ధర్మసాగర్ ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక): బంగారం దొంగతనం చేసిన వ్యక్తులను ధర్మసాగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్న సంఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఏప్రిల్ 23వ తేదీన రాంపూర్ గజ్జలబండ ప్రాంతంలో నివసిస్తున్న బానోత్ శంకర్ అనే వ్యక్తి ఇంట్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బీరువా పగలగొట్టి అందులో ఉన్నటువంటి నాలుగు బంగారు కమ్మలు (ముప్పావుతులం) వెండి వస్తువులు దొంగిలించారని ఇట్టి దొంగతనంపై బాధితులు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వగా ఆ దరఖాస్తు పై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ ప్రారంభం చేసి రెండు రోజుల్లోనే అట్టి దొంగతనంకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను ధరావత్ గణేష్ తండ్రి వీరన్న వృత్తి లారీ డ్రైవర్ మేస్త్రి పని యాదవ నగర్ హనుమకొండ బానోతు విజయ్ తండ్రి రాములు వృత్తి కారు డ్రైవర్ మేస్త్రీ పని ఇందిరమ్మ క్వార్టర్స్ కడిపికొండ లుగా గుర్తించి అట్టి వారిని పట్టుకుని విచారించగా నేరస్తులు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి తమ ద్విచక్ర వాహనానికి టి ఆర్ నెంబర్ పెట్టుకొని




ఒంటరిగా ఉన్న ఇండ్ల లోకి చొరబడి దొంగతనాలు చేస్తున్నామని ఒప్పుకున్నారని ఇట్టి వ్యక్తులపై గతంలో కేయూసీ సుబేదారి మడికొండ పోలీస్ స్టేషన్ లో పలు దొంగతనాల కేసులు కలవనీ అన్నారు. ఈ దొంగలను పట్టుకునీ కేసు చేదించిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్లు జానీ పాషా నర్సింగరావు కానిస్టేబుల్స్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామములో సాంస్కృతిక కార్యక్రమాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ అంజనా నాట్యాలాయ గురువు సాయి శ్రీ శిష్య బృందం చే భరతనాట్య నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. నాట్య సుధా, పుష్పాంజలి, విష్ణు స్తుతి, పలుకే బంగారమాయెనా, లక్ష్మి అష్టకం, చక్కని తల్లికి, ముద్దుగారే యశోద, శ్రీమన్నారాయణ, అదిగో అల్లదిగో, ఇదిగో భద్రాద్రి, నటేశ కౌతం, రాజా రాజేశ్వరి స్తోత్రం, రామ కోదండ రామ , శ్రీ విఘ్న రాజాం భజే, మొదలైన అంశాలను కళాకారులూ అదితి, జాహ్నవి, సుధీక్ష, వర్షిణి, మాన్యశ్రీ, అక్షర, భావన, రిషిక, అనన్య, ఆకాంక్ష, అంజనీ, వైనవి, వార్షిత, హర్షిత, శ్రీనిధి, కనిష్క మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మున్సిపల్ శనిటేషన్ కార్మికుడు గణేష్ ను పరామర్శించిన

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–ఏప్రిల్ 26 :– ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో రిమ్స్ ఆర్థో వార్డు లో చికిచ్చ పొందుతున్న భారంపూర్ కు చెందిన ఎలామాల గణేష్ ను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మెరుగు చిరంజీవి తో పాటు యూనియన్ జిల్లా నాయకులు సంగీత, ఉషాన్న, సురేష్, నక్క శంకర్, చిన్నయ్య, లతో కలిసి రిమ్స్ ఆసుపత్రి ఆర్థో వార్డు పాస్ట్ ఫ్లోర్ లో గణేష్ ను పరామర్శించి ఎలా గరిగిందని అడిగి తెలుసుకున్నారు సిర్ర దేవేందర్ మీడియా తో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుడు ఎలామాల గత బుధవారం మున్సిపల్ విధులు ముగించుకొని మధ్యాహ్నం 2:30 ని.లకు భారంపూర్ కు ద్విచక్ర వాహనం పై బయలుదేరాగ భారంపూర్ డౌనల్ వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం పై పాస్టుగా వచ్చి గణేష్ వాహనం ను డి కొట్టి వెళ్లి పోవడం తో గణేష్ తర్ రోడు పై పడడం తో కాళీ మోకాలి చిప్ప పగిలి కాళీ తొడ భాగం లో క్రాక్ రావడం జరిగిందన్నారు. పోలుసులు వెంటనే ఆ వ్యక్తి ని పట్టుకొని ఎలామాల గణేష్ కు న్యాయం చేయాలన్నారు లేకుంటే గణేష్ కు న్యాయం చేసేంత వరకు సంఘం పోరాటం చేస్తుందన్నారు.

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద పంపిణీ

మునగాల – ప్రతినిధి, ఎప్రిల్ 26, (తెలంగాణ పత్రిక) కోదాడ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు బండారు సాంబశివరావు పద్మ దంపతుల మనుమరాలు చార్వి పుట్టిన రోజు సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని శనివారం ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా అనాథ వృద్ధాశ్రమంలో జరుపుకొని సేవా దృక్పథం కలిగి ఉండటం అభినందనీయం అని, చార్వి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిపిఓ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ ,జ్యోతి , కుటుంబ సభ్యులు జయకృష్ణ ,అశ్విని, సాయి కృష్ణ ,తవిడిశెట్టి లక్ష్మీనారాయణ ,ముక్తేశ్వరి బండారు రంగారావు, తదితరులు పాల్గొన్నారు.




# వెల్దుర్తి మండలం లోని పలు గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి తీవ్ర నష్టం

వెల్దుర్తి, ఏప్రిల్ 26, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు, భారీ వృక్షాలు నేల కోరిగాయి. ఆరేగూడెం లో గొల్ల శ్రీను కు చెందిన రేకులు షెడ్ ధ్వంసం కావడంతో సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లింది. అదేవిధంగా కుక్కల జోగులుకు చెందిన 10 వేల సామర్థ్యం గల పౌల్ట్రీ షెడ్ పూర్తిగా ధ్వంసం అయింది. షెడ్ రేకులు, వాటర్ ట్యాంక్ లు, ఒకవైపు మట్టిగోడ పూర్తిగా దెబ్బతింది. ఘటనలో సుమారు 25 లక్షలు ఆస్తినష్టం సంబవించిందని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు. వెల్దుర్తి – కుకునూర్ ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఎల్కపల్లి లో సాతేల్లి కిష్టయ్య నివాస గుడిసె ధ్వంసం కావడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. ప్రమాద సమయంలో వృద్ధురాలు ఇంట్లో ఉన్నట్లు తెలిసింది. గ్రామశివారులోని పంట పొలాలు వద్ద విద్యుత్ పోల్ విరగడంతో ట్రాన్స్ ఫార్మర్ పడిపోయింది. ప్రభుత్వం గాలివానకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి



చేశారు. గ్రామంలో పలు పంటలు సైతం దెబ్బతిన్నడంతో తీవ్రంగా నష్టపో యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసు కున్న రెవిన్యూ అధికారి నర్సింగ్ యాదవ్ ఆయా గ్రామాల్లో పర్యటించి నష్ట తీవ్రత అంచనా వేశారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి రైతులకు జరిగిన నష్టం పై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం మాజీ సర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుపరచాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 26( తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టం లను సమర్ధవంతంగా అమలు పరచాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు మరియు పాము పౌండ్స్ నిర్మాణం మరియు త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. భూమి ఉన్నవారికి ఆయిల్ పంపు, పందుల పెంపకం, పాడి పరిశ్రమ, పవర్ లోడర్ వంటివి భూమి లేని వారికి చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పిండి మిల్లు వంటి యూనిట్లు స్థాపించడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటుందని తెలియచెప్పాలన్నారు. జల్ సెంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమం లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి జిల్లాలో అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన మరియు ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ మరియు పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్లు తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలనే ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# వనపర్తి జిల్లా పర్యటన ఆరోగ్య కార్యకలాపాల సమీక్ష

## - తెలంగాణ రాష్ట్ర వైద్యా ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీంద్ర నాయక్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాను తెలంగాణ రాష్ట్ర వైద్యా ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీంద్ర నాయక్, పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తకోట, మదనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడి ఆరోగ్య సేవల అమలు తీరును, సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా, ఆయా కేంద్రాలలో అందుతున్న ఆరోగ్య సేవలు, రోగులకి సమయానుకూలంగా చికిత్స అందుబాటులో ఉన్నదా అనే విషయాలను జాతీయ ఆరోగ్య కార్యక్రమాల (నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్) అమలు పరిస్థితిని, మాతృ మరియు శిశు ఆరోగ్య సేవలు, టీకా కార్యక్రమాల నిర్వహణను, జనన మరణ నమోదుల నిర్వహణను, కేంద్రాలలో ఔషధాల నిల్వను వివరంగా పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజలకు అత్యుత్తమ సేవలందించడానికి నిష్ఠతో పని చేయాలి. ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమం లక్ష్యాలను చేరుకునేలా కలిసికట్టుగా ముందుకు సాగాలి, అని తెలిపారు. వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో, ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని, సవాళ్ళను, పరిష్కార మార్గాలను గురించి చర్చించారు. అధికారి, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తూ, ప్రజలకు గుణాత్మకమైన ఆరోగ్య సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఝాన్సీ, రియా, మంజుల, కుమారి పరిమళ, జిల్లా డాటా మేనేజర్లు వెంకటకృష్ణా రెడ్డి, గిరిజ, డిస్టిక్ ప్రోగ్రాం అధికారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనశుద్ధితో మెరుగైన లాభాలు

## - మేలు రకం విత్తనం ఎంపిక కీలకం

## - తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి



ఎల్లారెడ్డి, ఏప్రిల్26(తెలంగాణ పత్రిక):పంట సాగుకు ముందు రైతన్నలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడితో పాటు అధిక లాభం పొందవచ్చు. అందులో ప్రధానంగా మేలు రకం విత్తనాలను ఎంపిక,విత్తన శుద్ధి పాటిస్తే పంటను తెగుళ్లబారిన పడకుండా రక్షించుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు తెలియజేశారు. సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు విత్తన శుద్ధి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు. రైతులకు విత్తనశుద్ధి ప్రాముఖ్యత వివరించి,రైతులకు స్వయంగా విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో నేర్పించారు. వానకాలంలో బోర్లు,బావుల కింద మెట్ట పొలాల్లో వేరుశనగ,కంది,పత్తి,వరి పంట సాగు చేసే రైతులు విత్తనశుద్ధి పాటిస్తే మంచి దిగుబడితోపాటు తక్కువ ఖర్చుతో అధిక లాభం పొందవచ్చని వివరించారు. గ్రామాల్లో వానకాలం సాగుపై రైతన్నలకు సూచనలు,సలహాలు ఇచ్చి అవగాహన కల్పిస్తున్నమని అన్నారు. ప్రధానంగా విత్తనశుద్ధి,మేలు రకం విత్తనంపై రైతులు సందేహాలు నివృత్తి చేసుకుంటున్నారని తెలిపారు. ఎక్కువ మంది రైతులు విత్తన శుద్ధి,మేలైన రకం విత్తనాలు అనుసరిస్తున్నారని కొనియాడారు. అన్నదాతలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## గోవా అక్వాటిక్ క్రౌన్ 2025

# ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ అకాడమీ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) గోవా అక్వాటిక్ క్రౌన్ 2025 ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ అకాడమీ, ఇండియా వారు నిర్వహించిన స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో వాల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న మంగ రమేష్ వాళ్ళ చిన్న కుమారుడు మంగ ప్రవీణ్ పాల్గొని దాదాపు 380 మంది అభ్యర్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు అందులో ఉత్తమ ప్రతిభ చూపించిన పదిమంది అభ్యర్థులకు బహుమతులను బహూకరిస్తారు, ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మంగ రమేష్ చిన్న కుమారుడు మంగ ప్రవీణ్ 8వ స్థానంలో బహుమతి పొందాడు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం గారు మాట్లాడుతూ దేశవాళీ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపర్చి కొత్తగూడెం ఏరియాకు పేరు తెచ్చినందుకు సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు క్రీడలకు, వ్యాయామముకు తప్పక సమయం కేటాయిస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ ఓ టు జి ఎం జీవీ కోటిరెడ్డి, డీజిఎం (పర్సనల్) బి. శివకేశవరావు, క్వాలిటీ ఇంచార్జ్ మదన్మోహన్, ఉద్యోగులు సిహెచ్ సాగర్, బిక్కీ చంద్రశేఖర్, హనోకు రాజు, ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది

# పాల్వంచ మున్సిపాలిటీలో వృదాగ పోతున్న నీరు. పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు.

### - ఫోన్లు చేసిన స్పందించని మున్సిపాలిటీ అధికారులు.- సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్న పాల్వంచ పట్టణ ప్రజలు.-కలెక్టర్ ఆదేశాలు పాల్వంచ మున్సిపాలిటీ అధికారులకు పట్టవా.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మున్సిపాలిటీలో పలుచోట్ల పైపులైన్లు పలిగి నీరు వృధాగా పోతున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం సమాచారం ఇవ్వడానికి ప్రజలు ఫోన్లు చేసినా మున్సిపాలిటీ అధికారులు కనీసం ఫోన్లు లిఫ్ట్ చేయని పరిస్థితి నెలకొంది. అసలే ఎండాకాలం,ఎండలు మండుతున్నాయి. నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ కనీసం మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై పాల్వంచ పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని కొన్ని కాలనీలో ఇంకా అరకొరగా వారానికి ఒకసారి మంచినీళ్లు ఇస్తున్న పరిస్థితి ఉన్నప్పటికీ. రోడ్లపై మాత్రం నీళ్లు ఏరులై వృధా పోతున్నా,అటువైపుగా చూడలేనంత బిజీ అయిపోయారు మున్సిపాలిటీ అధికారులు. మరోపక్క పైపుపు పలిగి డ్రైనేజి నీళ్లు వస్తున్నాయని వనమా కాలనీ నుండి జయమ్మ కాలనీ మధ్యలో మంచినీళ్ల పైపు పగిలి నీటి కలుషితం అవుతుందని. రోగాల బారిన పడుతున్నామని. గత రెండు నెలలక్రితం. ఆ కాలనీ ప్రజలు మున్సిపాలిటీ ఏఈ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పట్టించుకున్న పాపను పోలేదని అంటున్నారు. ఎందుకింత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారు అర్థం కాని పరిస్థితి నెలకొందిని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. (పట్టణాలు పల్లెల్లో నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నేర్తనట్లుగా వ్యవహరిస్తున్నారని. ప్రజలు బహుటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి పట్టణంలోని పలు ప్రాంతాలలో పైపులు పలిగి వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని ప్రజలకు మంచినీటిని అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు....

## రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక

# విధానాలను ఎండగట్టండి...

## - సొప్పదండి విద్యాసాగర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



నంగునూరు, ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎప్పటి కప్పుడు ఎండగట్టి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం మండల స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో కాశ్మీరులోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన పౌరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీజేపీ సాధించేలా కృషి చేయాలని సూచించారు. బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం బీజేపీ మండల శాఖ అధ్యక్షుడిగా చౌడిచర్ల వెంకట్రామిరెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోల సతీశ్ గౌడ్, బండి రాజు, ముడికె లక్ష్మణ్, నార్లపురం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శులుగా బండి సతీశ్, పప్పు సురేందర్ రెడ్డి, పిల్లి కరుణాకర్, ముక్కెర శ్రవణ్ కుమార్, కోశాధికారిగా బూరుగు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులుగా అచ్చిన రవి, కలకుంట్ల స్వామి, భూక్య కృష్ణ, సయాద్ రమేశ్, కార్యవర్గ సభ్యులుగా పంగ నరసింహారెడ్డి, మంత్రి కొమురయ్య, ఇంద్రసేనారెడ్డి, వస్తాదుల యాదగిరి, బంగారం గణేశ్, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా దాబోయిన మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా జ్యోతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షునిగా పులిగిల్ల లింగప్రసాద్, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా జీడిపల్లి రజనీకర్ రెడ్డి, ఎస్సీ దళిత మోర్చా అధ్యక్షునిగా బెండల రాజలింగం, ఎస్టీ దళిత మోర్చా అధ్యక్షునిగా మాలోతు రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా గగులోతు మహేశ్ నాయక్, మండల అధికార ప్రతినిధిగా నిమ్మ అక్షిత్ రెడ్డి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బీజేపీ జిల్లా నాయకులు వాసర యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, పేరాల తిరుపతిరావు, పప్పు సురేందర్ రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు

# ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు



నర్సంపేట ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎం ఏ సి ఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం అయో ధ్యనగర్ గ్రామంలో ఎం ఎ సి ఎస్ అయోధ్య నగర్ రైతు సంఘల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రవీందర్ రావు ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపనిఅయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య కదులు సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు పెండ్లి కొంత%శీ% రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు

# వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను పెట్టుకుంటే చర్యలు తప్పవు వనపర్తి సీఐ కృష్ణయ్య

## సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో తొక్కించిన సీఐ



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి సీఐ క్రిష్ణ ట్రాఫిక్ ఎస్సైల ఆధ్వర్యంలో మాడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పు చేసి వింతశబ్దం వచ్చే వాటిని అమర్చి రోడ్లపై అకస్మాత్తుగా ఇంత శబ్దాలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెల రోజులుగా జిల్లా కేంద్రంలో 66 మోడీ ఫైడ్ సైలెన్సర్లను తొలగించి ఒక్కొక్క వాహనదారునికి వెయ్యి రూపాయలు జరిమాన విధించామని తెలిపారు. ఇప్పటివరకు తొలగించిన 66 మోడీ ఫైడ్ సైలెన్సర్ల ఎన్నిసార్లను పాలిటెక్నిక్ కళాశాల ముందు రోడ్డు రోలర్ (ఇంజన్ గుండు)తో తొక్కించడం జరిగింది. శబ్ద కాలుష్యంతో ఇరుగు పొరుగు వాహనాలకు, శబ్దంతో పాదచారులకు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఉద్దేశంతో ప్రత్యేక నియంత్రణా కార్యక్రమం నిర్వహించి పట్టణంలో అన్ని తొలిగించనున్నట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ బలోపేతం అవుతుంది రహదారుల భద్రత పెరుగుతుంది ప్రజల ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ సభ ను విజయవంతం చేయాలి





మందమర్రి టౌన్ ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ లో పాల్గొన్న చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరియు మంచిర్యాల బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు విజిత్ రావు చెన్నూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, టిబి జీకే ఎస్ , యూత్ విద్యార్థి సోషల్ మీడియా , కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



మందమర్రి టౌన్ ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం రోజున మందమర్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మందమర్రి బస్టాండ్ లో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ కార్యక్రమాన్ని మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్ సారధ్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పిలుపుమేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగిందని, భారతీయులపై దాడిని ఖండిస్తున్నామని,ఉగ్రవాదులు చేసిన ఈ ఘోరమైన చర్యకు ఏ ఒక్క ఉగ్రవాదిని కూడా విడిచిపెట్టవద్దని కోరారు. మతోన్మాదులను ఉగ్రవాదులను తరిమికొట్టాలని వారికి మద్దతు ఇస్తున్న వారిని కూడా విడిచిపెట్టరాదని అన్నారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు పత్రికేయుల చేతుల మీదుగా ఘనమైన సన్మానం ...



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 26 :-ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇటీవల సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా కలెక్టర్ పురస్కారం అందుకోవడం పట్ల పాత్రికేయులు ఆయనను సత్కరించారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించారు. కార్యక్రమంలో డీపీఆర్వో తిరుమల తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే జిల్లాకు అవార్డు వచ్చిందన్నారు.ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ధాబాలో తనిఖీలు నిర్వహించిన చేగుంట పోలీసులు



మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 26( తెలంగాణ పత్రిక) చేగుంట పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి పలు దాబాల్లో మెదక్ జిల్లా ఎస్పి ఆదేశాను సారము చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అక్షిత దాదా, షేర్ పంజాబీ దాబాలలో నార్కోటిక్ డాగ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏ,ఎస్ఐ రాంబాబు, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించండి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి, ఏప్రిల్ 26.వీణవంక మండలం చల్లూరు సెక్షన్ పరిధి గ్రామలలో తేదీ 27.04.2025 రోజున ఆదివారం విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయడం కోసం ఉదయం 8:30 గంటల నుండి 10:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడును. చల్లుర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు చల్లుర్, గొల్లపల్లి, ఇప్పలపల్లి, మల్లారెడ్డిపల్లి, సుంకరి పల్లి విద్యుత్ వినియోగదారులు అంతరాయాన్ని గమనించి సహకరించగలరని, చల్లూరు ట్రాన్సకో ఏ ఈ ఓ ప్రకటన లో తెలియజేసారు.

## నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,ఏప్రిల్,26, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో నూతన సీసీ కెమెరాలను ముఖ్య అతిథిగా పాల్గొని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. నిఘా కేంద్రాలను వేములవాడ పట్టణం, పరిసర ప్రాంతాలు, అన్ని దారులను కలుపుతూ అమార్చడం అభినందనీయం. ఒక్కో సీసీ కెమెరా వెయ్యి మందితో సమానం కొన్ని ప్రాంతాల్లో 15రోజుల పాటు నిక్షిప్తం చేసే అవకాశం ఉంది దొంగతనాలు, మర్డర్లు, సంఘ విద్రోహ చర్యలు తగ్గుముఖం పట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. బహుశా మూడు మసాల క్రితం బాలికను కిడ్నాప్ చేసిన మూడు రోజుల్లో కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. పోలీసు శాఖ వారు కృషి అభినదనీయం దసరా రోజు కూడా డ్యూటీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి పోలీసు కుటుంబ పిల్లలకు కలిసి యంగ్ ఇండియా స్కూల్ ఎర్పాటు చేస్తున్నారు.ప్రతినిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది.రుద్రంగి పోలీసు స్టేషన్ నిర్మాణం కోసం 2.50కోట్లు మంజూరు చేయడం జరిగింది.వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్, జిల్లా కేంద్రంలో మహిళా, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ రావాల్సిన అవసరం ఉంది.మోడల్ పోలీస్ స్టేషన్ గురించి అసెంబ్లీ జీరో ఆవర్ లో భద్రత అంశాలపై చర్చించాను.భవిష్యత్ లో వచ్చే అవకాశం ఉంది నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే క్యాంప్ కార్యాలయాన్ని డీఎస్పీ కార్యాలయనికి అప్పగించడం జరిగింది ఐజీ రమేష్ రెడ్డి కోరిన వెంటనే భవనం అప్పగించడం జరిగింది భవిష్యత్ లో ఇతర ఆఫీసులకు వాడుకుందాం భవిష్యత్ లో కూడా ఫ్రెండ్లీ పోలీసు కు అర్థం చెప్పేలా పోలీసుల విధులు నిర్వర్తించాలి. రిసెప్షన్ దగ్గర నుండి అధికారి వరకు స్టేషన్ కు వచ్చిన అందరికీ సౌకర్యాలు కల్పించాలి. పిటిషన్లు రాయడంలో తప్పులు లేకుండా చూడాలి పిటిషన్ దారులు చెప్పినట్లే పిర్యాదులు రాయాలి ఎట్టి పరిస్థితుల్లో మార్చవద్దు.పాత పద్ధతులను మానుకోవాలి, అంతేగానీ మీకు నచ్చినట్లు రాయకూడదు.పిటిషన్ మార్చడంతో బాధితులకు అన్యాయం జరుగుతుంది. 1 శతం కూడా అన్యాయం జరగవద్దు. రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉంచేలా చూడాలి.టెంపుల్ సిటీ లు గనుక 11:30 గంటల వరకు తెరిచి ఉంచేలా చూడాలి దుకాణదారులను పోలీసులు ఇబ్బందులు పెట్టవద్దు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మనం చొరవ తీసుకోవాలి గంజాయ్, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి.మాదకద్రవ్యాల నివారణకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తాం ప్రజలు, ప్రముఖులు కూడా కృషి చేయాలి రాజన్న ఆలయ అభివృద్ధి కొరకు నిష్టతో, కంకణ బద్దులమై పని చేస్తున్నాం ఆదివారం శృంగేరీ పీఠం కు వెళ్ళి తుది అనుమతులు తీసుకువస్తాం. పట్టణాన్ని, ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. అభివృద్ధి జరగాలంటే ఇబ్బందుకు తప్పవు అయినప్పటికీ వారికి న్యాయం చేస్తూ ముందుకు వెళు_న్నాం సాగునీటి, త్రాగునీటి రంగంలో రైతన్నలు, నేతన్నలు, శాంతి భద్రతలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నాం.దేవస్థానం ఆధ్వర్యంలో 12లక్షలతో 113 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.సహకరించిన ఆలయ ఈవో, కమీషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలి.

## "బాబోయ్ ఎండలు"- వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దాం....!!!



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 26: ఎండ తీవ్రత వలన శరీర ఉష్ణోగ్రత కూడా పెరిగే మెదడు మీద ప్రభావం చూపుతుంది. దీనివలన మెదడులోని ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రం హైపో థలామాస్ దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారు.దీనినే హిట్ స్టోక్ లేదా సన్ స్టోక్ అంటారు.అది ప్రమాదకరం మరియు ప్రాణాంతకము. వడదెబ్బ తగలడానికి ముఖ్యంగా రెండు కారణాలున్నాయి అది: 1) శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం. 2)శరీరం ఉష్ణాన్ని కోల్పోవడం. వడదెబ్బ వలన శరీరంలో కలిగే మార్పులు : వాతవరణపు వేడిమికి శరీరం ఎక్కువసేపు గురికావడం వలన చెమట పట్టి శరీరంలోని లవణాలు సోడియం క్లోరైడ్ తగ్గిపోవడం.లేక శరీరంలోని నీటి నిష్పత్తి తగ్గిపోవడం సంభవిస్తుంది.అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాలలో ఎక్కువ శ్రమతో కూడిన పని చేస్తున్నప్పుడు ప్రతి గంటకు మూడు లేక నాలుగు లీటర్ల నీటిని చెట రూపంలో మన శరీరం కోల్పోతుంది. వడదెబ్బ లక్షణాలు: విపరీతమైన తలనొప్పి,తల తిరగడం,తీవ్రంగా జ్వరం కలిగి ఉండడం.మగత నిద్ర లేదా కలవరింతలు,ఫీట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి.. డాక్టర్ తెలుపుతూ ఎండ వేడి నుంచి రక్షణ పొందాలంటే.ప్రధానంగా ఇంటి వాతావరణం చల్లగా ఉండేటట్లు చూసుకోవాలి. రోజుకు కనీసం నాలుగు లీటర్ల వాటర్ తాగటం మంచిది.టైట్ దుస్తులుధరించకుండా..వదులుగా ఉండే వస్త్రాలు ఎంచుకోవడం బెటర్.. ఇక తగినంత ఉప్పు,నీరు,పోషక విలువలు ఉండేలా ఆహారం తీసుకోవాలి.కిడ్నీ ప్రాబ్లం ఉన్న వాళ్ళు నీళ్లు తాగకుండా డాక్టర్ ను సంప్రదించండి.మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. నిమ్మరసం,మజ్జిగ తాగడం బెటర్.అలాగే సంద్రజ్యూస్, కొబ్బరి నీళ్లు తాగడం కూడా మంచిదే.ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే... కచ్చితంగా ముఖానికి,తలకు గుడ్డ కట్టుకోవడం మరచిపోవద్దు. అలాగే గొడుగు తీసుకెళ్లడం. కళ్లకు కళ్లద్దాలు పెట్టుకోవడం మంచిదని తెలిపారు.

## గంట ముందే పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలి

### - పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి.- మండల విద్యాశాఖాధికారి జోగు ప్రభుదాస్.



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్26(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట ఆదర్శ పాఠశాలలో నేడు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు శనివారం దుబ్బాక మండల విద్యాశాఖాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఎ, బి రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహించబడునని 6వ తరగతిలో ప్రవేశం కొరకు ఎ. పరీక్షా కేంద్రంలో 200 మంది, బి పరీక్షా కేంద్రంలో 84 మంది , 7, 8 తరగతులలో ప్రవేశం కొరకు ఎ. పరీక్షా కేంద్రంలో 189 మంది 9,10 తరగతులలో ప్రవేశంకు బి. పరీక్షా కేంద్రంలో 54 మంది విద్యార్థులు హాజరు కాబోతున్నారని అన్నారు.ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

## ఉగ్రవాదుల హేయమైన దాడి- దేశ ప్రజల ఐక్యతే సమాధానం

### - అన్నెపు ప్రభు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు



రంగా రెడ్డి జిల్లా/ ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక ు రాజమోని. రవీందర్ గౌడ్)జమ్మూకాశ్మీర్‌లోని పహల్‌గాం ప్రాంతంలో చోటు చేసుకున్న ఉగ్రదాడి దేశాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నెపు ప్రభు,"ఇది మానవత్వాన్ని మంటగలిపే అత్యంత హేయమైన చర్య," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు."దేశ భద్రతను ధ్వంసం చేయాలనే మూర?త్వపు ప్రయత్నాలను దేశ ప్రజల ఐక్యతతో తిప్పికొట్టాలి. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలన్నదే ఈ మట్టి సంతానానికి ఉన్న అఖండ సంకల్పం,"అన్నెపు ప్రభు గట్టిగా పేర్కొన్నారు."ఇలాంటి కుట్రలకు భయపడేది భారతదేశ ప్రజల రక్తంలో లేదు. ప్రతీ దాడి మన సన్నద్ధతను మరింత బలోపేతం చేస్తుంది," అని ధీమాగా వెల్లడించారు."శత్రు శక్తులు ఏదైనా కుట్ర పన్నినా, మన దేశ ప్రజల ఐక్యత ముందు కుప్పకూలక తప్పదు," అని స్పష్టం చేశారు.పహల్‌గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ"వారి కన్నీటి వెనుక మనం నిలబడాలి. వీరుల త్యాగాన్ని నిస్సారంగా వదలకూడదు," అంటూ భావోద్వేగంతో స్పందించారు.ఈ దాడిలో పాలుపంచుకున్న వారిని, కుట్రలు పన్నిన వారిని గుర్తించి వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని మన్నె ప్రభు డిమాండ్ చేశారు."భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం మరింత బలోపేతం కావాలి. దేశ భద్రత విషయంలో ఏ చిన్న లోటు కూడా అంగీకరించదగినది కాదు," అని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు అన్నెపు ప్రభు ఘన నివాళులు అర్పించారు."వీరుల త్యాగం మన కోసం వెలసిన దీపాలుగాను, దారికొద్దు దీపగానూ ఉండాలి," అని గర్వంతో పేర్కొన్నారు.చివరగా ప్రజలకు అన్నెపు ప్రభు ఉద్వేగభరితమైన పిలుపు ఇచ్చారు,"ఉగ్రవాదానికి తలొగ్గేది లేదు. మనం ఒక్కటిగా నిలబడితే ు దేశం గెలుస్తుంది, శాంతి విజయం సాధిస్తుంది. దేశ భద్రత కోసం ప్రతి మనిషి ఒక యోధుడిగా మారుద్దాం.

## నీరడి లక్ష్మణ్ కు అరుదైన గౌరవ డాక్టరేట్ ప్రధానం

### -శ్రమకు తగ్గ ఫలితం దక్కింది




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 26నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా జలాల్ పూర్ వాసి సామాజిక విప్లవ ఉద్యమ నాయకుడు, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరామ్ రామ్‌తో ప్రయాణం చేసిన నీరడి లక్ష్మణ్ కు శ్రమకు తగ్గ ఫలితం దక్కింది. శనివారం తమిళనాడు లోని హొసూర్ లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డా.కరాటే ఏపీ శ్రీకాంత్,డా.కె. ఎస్. వేణుగోపాల్,డా.అరుణ్ చిన్న దురై, కర్ణాటక మాజీ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. లయన్ ఎస్బి చబ్బి,చేతుల మీదుగా ఎంతో ప్రతిష్టాత్మమైనా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ తాను బహుజన సమాజ్ పార్టీలో 26 సంవత్సరాల నుండి పని చేసి సామాజిక సేవా కార్యక్రమంలో ముందున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా అనేక రంగాల్లో సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సామాజిక సేవా కార్యక్రమాలు, రాజకీయ సేవా కార్యక్రమాలు అనే రంగం పైన నేడు ఇంతటి గొప్ప డాక్టరేట్ రావడం చాలా అనందంగా ఉందన్నారు. నాకు ఈ అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి ఛలో వరంగల్ సభను జయప్రదం చేయాలి

### కొత్తగూడెం తాజా మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సభకు హాజర య్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని నిన్న సభ ప్రాంగణం దగ్గర జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించటం జరిగింది అని ఎవరికీ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తుంది అని అన్నారు. రేపు 27వ తేదీన వరంగల్ లోని ఎలుకతుర్తి ప్రాంతంలో జరగనున్న సభ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ బాపు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంత చేయాలి : తోగరు రమేష్



మునగాల - ప్రతినిధి, ఏప్రిల్ 26, (తెలంగాణ పత్రిక)నేడు వరంగల్ వేదికగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే బిఆర్ఎస్ 25 సంవత్సరాలుగా రజతోత్సవ సభను విజయవంత చేయాలని మునగాల మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోగరు రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త ఈ బహిరంగ సభకు హాజరైన మండల వ్యాప్తంగా భారీ ఎత్తున్న పాల్గొనాలన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) ఏఐసీసీ పిలుపుమేరకు జమ్మూ- కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా కొత్తగూడెంలో శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించి, మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసి సభ్యులు నాగ సీతారాములు మాట్లాడుతూ దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, పట్టణ ప్రముఖులు కోనేరు పూర్ణ చందర్, పల్లపోతు వాసు, వై శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా,మండల,అనుబంధం సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పహల్గామ్ మారణకాండ ను తీవ్రంగా ఖండించిన, కోఆప్షన్ నెంబర్ ఎస్.కె రసూల్ వేములకొండ గ్రామం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 26.పహల్గామ్ మారణకాండను కోఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్ ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అమాయక పౌరుల మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దేశంలో ఇలాంటి ఘటనలు జరగటం వాంఛనీయం కాదని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మతం ఉండదని అకారణంగా తోటి మానవులను చంపటం మానవత్వం కాదని వాళ్లు మనుషులు కాదని మృగాల కన్నా దారుణంగా ప్రవర్తించారాని విమర్శించారు,ఇలాంటి ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలని పిలుపునిచ్చారు,ఇలాంటి సమయంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యం కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు,మృతుల కుటుంబాలకు సంపూర్తిగా న్యాయం చేకూర్చాలని కోరారు.

## మాకెందుకు ఇవ్వరు ఇల్లు ఉన్నవారికి ఇల్లు రాయడంతో కాంగ్రెస్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26రాయికోడ్ మండల పరిధిలోని యూసుపూర్ గ్రామంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అనుచరులు జైపాల్ రెడ్డి, ఎర్ర భద్రప్ప పై తిరగబడ్డ ఇండ్లు లేని నిరుపేద కాంగ్రెస్ పార్టీ మహిళలు గ్రామ సభ పెట్టకుండానే వాలా ఇష్టం వచ్చిన వారికి పేర్లు రాయడంతో ఇల్లు ఉన్నవారికి ఇల్లు రాయడంతో కాంగ్రెస్ పార్టీకి జెండా పట్టుకొని కష్టపడ్డ నిజమైన కార్యకర్తలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడంతో ఒక్కసారిగా గ్రామంలోని ప్రజలు తిరగబడటంతో కాంగ్రెస్ నాయకులు నోరులేపని పరిస్థితి ఎదురయింది కావున వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు రాయికోడ్ మండలం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాలలో ఉన్న నిరుపేదలకు నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేయాలని గ్రామంలోని ప్రజలు మండలంలోని వివిధ మండలాల ప్రజలు వేడుకుంటున్నారు ఇలాగే జరిగితే వచ్చే లోకల్ ఎన్నికల్లో గ్రామాలలో కాంగ్రెస్ బడా నాయకులు ప్రచారానికి రాకుంట అవకాశం కోల్పోవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే చెప్పడం విశేషం



# ధిక్కార స్వరమై గర్జించెదెన్నడు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) వందల వేల సంవత్సరాలుగా తల్లిగా చెల్లిగా నిచ్చెలిగా బహు పాత్రధారియైన సమాజంలోని స్త్రీల పట్ల అమలవుతుంది అధికారిక వివక్ష అదే కోవలో సరికొత్తకోణంలో ఉద్యమాల గడ్డనే వేదికగా అర్ధ నగ్నంగా అమ్మాయిలను ప్రదర్శించి అందాలను వీక్షించి అతివలను అవమానించి మహిళల మానాభిమానాలను మంటలో వేసి మిస్ యూనివర్స్ ను నిర్ణయిస్తున్నారు అయిననూ మాకు దయ లేదు కాస్తయిన మాలో తిరుగుబాటు రాదు మేము అసలు విమర్శించం కనీసం సమీక్షించం పుణ్య భారత భూమిలో అమ్మతనాన్ని అమ్మకపు సరుకుగా మార్చింది ఎవరు ఆడతనాన్ని అంగడి బొమ్మగా వేలం పెట్టింది ఎవరు పైశాచిక రాక్షసానందం పొందేది ఎవరు స్త్రీని దాసిగా చూసిందెవరు అబలగా మార్చి బలి చేసిందెవరు అమ్మ చేతి వంట అమృతని వంటింటి కుందేలుగా మార్చింది ఎవరు స్త్రీ రావలసింది రాత్రి వేళలో పడకగదికి మాత్రమేనని శాసించింది ఎవరు భూమాత ధనమాత చదువుల మాత జగన్మాత సంతోషిమాత ఇంతమంది మాతలు ఉన్న దేశంలో నా ఆడపడుచులు మాతలు కాదా మాతంగి కన్యలేనా గతకాలపు బానిస సమాజంలో నాటి భూస్వామ్య సమాజంలో నేటి ఆధునిక సమాజంలో ప్రస్తుత సోషలిస్టు సమాజంలో శాస్త్ర సాంకేతిక ప్రావీణ్యతతో ప్రగతిని సాధించిన తరుణంలో ఆనాడు ఈనాడు ఏనాడు ప్రతి కాలంలోనూ ఆడది ఆట వస్తువేనని స్త్రీ కేవలం





అలంకారమేనని అందాల పోటీలు కాస్తుంటే అడ్డు తగలక ఆనందిస్తున్నాం స్త్రీ దాసి కాదు దార్శనికురాలని అబల అంటే బలయేడిది కాదు మూర?త్వాన్ని బలిచ్చేడిదని స్త్రీ రావాల్సింది రాత్రి వేళలో పడకగదికి కాదు రాజ్యాధికారానికి అని నిరూపించేది ఎన్నడు తమ బిడ్డలకు పాలిచ్చిన వారే ఈ దేశాన్ని పాలించాలని కోరేది ఎన్నడు మేము అణిగిమనిగిలేము లొంగిపోయే వాళ్లం కాము పూబోణీలం కాబోము పోరాట పతాకాలము భయకంపిత నిశ్శబ్దాలం రగిలే అగ్ని పర్వతాలమంటూ నినదించేది ఎన్నడు దిక్కర స్వరమై గర్జించేది ఎన్నడు ...మాదాసి సురేష్ 9985738685 వచ్చే నెలలో హైదరాబాదులో ప్రపంచ అందాల పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా...

# మల్లాపూర్ లో భూభారతిపై అవగాహన సదస్సు

మల్లాపూర్ ఏప్రిల్ 26 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ (రికార్డు ఆఫ్ రైట్స్)" చట్టంపై అవగాహన కల్పించేందుకు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల రైతు వేదిక లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హొహొమాట్లాడుతూహొహొరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునేహొహొఅవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్హొహొచేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగామ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు



అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోహొహొమెట్ పల్లి రెవెన్యూ డివిజన్ అధికారిహొహొశ్రీనివాస్ మల్లాపూర్ తహసీల్దార్ వీర్ సింగ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా.. అన్ని ఏర్పాట్లు పూర్తి..

## - విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,26(తెలంగాణ పత్రిక): ఆదివారం 27 న ఉదయం ఏడు గంటల నుండి రాత్రి వరకు భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి రేపటి మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నిరుద్యోగులు గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకునేలా



పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఈ జాబ్ మేళా కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రతీ ఆరు నెలలకొకసారి జాబ్ మేళాను భూపాలపల్లిలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులు మొత్తం ఐదు సెట్లతో కూడిన విద్యార్హత సర్టిఫికెట్లతో రావాలని, ఎంపికైన అభ్యర్థులకు వివిధ కంపెనీలో నెలకు రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు వేతనం పొందవచ్చని టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో. పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దుకోసం పోరాడుదాం.

నర్సంపేట ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139 వ మే డే ను ఘనంగా నిర్వహించాలని నర్సంపేట పట్టణంలో మెరుగు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం. కేంద్రంలోని మోడీ బిజెపి సర్కార్ కార్మికులు అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని,అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపు నిచ్చారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త



సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజనులను, ప్రజలను కాల్చి చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.దేశ సరిహద్దులలో ఉంచాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఆదివాసీలు,మావోయిస్టులపై ఉపయోగించడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు సాంబయ్య సూరయ్య రమేష్ రణధీర్ కుమార్ స్వామి కుమార్ వెంకన్న నరేష్ చంద్రయ్య రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. విప్లవ అభివందనాలతో... కామ్రేడ్ మోడెమ్ మల్లేశం ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

# ఎల్కతుర్తి సభకు గులాబీ శ్రేణులు ప్రభంజనమై కదలాలి...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 26.వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, పాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి లు,మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు దాదాపు12 లకు బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి,బయలుదేరి 3:00 చేరుకోవాలని అన్నారు.ఈరోజు చరిత్రలో నిలిచిపోయే విధంగా భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున ఇప్పటికే నియోజకవర్గం నుంచి 50,000 నుండి 70,000 మంది సభకు తరలి వస్తారు.10 –12లక్షల మందితో 1200 ఎకరాల్లో భారీ సభ జరగనుంది. సభకు వచ్చే వారి కోసం10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలం కూడా కేటాయించబడింది. దీనికంటే ముందు కెసిఆర్హొహొ21మే 2001 న కరీంనగర్ లోహొహొసింహగర్జన పేరుతో మొదటి సభ నిర్వహించింది.

పార్టీ ఏర్పడిన 22 రోజులకే నిర్వహించిన సభ ద్వారా రాష్ట్రంలో రాజకీయాలకు పెను మార్పు లేపింది.అప్పటి సభకుహొహొజార?ండ్ ముఖ్యమంత్రిహొహొశిబూ సోరెన్ చీఫ్ గెస్ట్ హాజరయ్యారు. ప్రస్తుతం బి ఆర్ఎస్ అంచెలంచెలుగా ఎదిగి10సం.లు రాష్ట్రాన్ని పాలించి బి ఆర్ ఎస్ గా మారి నేటితో 25 వసంతాలు పూర్తి చేసుకోనుంది.రాష్ట్ర వ్యాప్తంగా చాలా రోజుల తర్వాత కేసీఆర్ ప్రజల ముందుకు వస్తుండటంతో ఏం మాట్లాడతారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతా శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వోరెం భానుచందర్,టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేష్,మాజీ వార్డ్ మెంబర్ కృష్ణ చైతన్య, వోరెం మధు, రవీందర్, సుకాసి సురేష్, నీల శ్రీకాంత్ ,హొహొబి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభను విజయవంతం చెద్దాం..

## మొగుళ్ళ పల్లి బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గురీ తిరుపతి రావు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,26 (తెలంగాణ పత్రిక): ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి..ఊరు వాడ ఉప్పెనెలా కదిలి..తెలంగాణ వాదాన్ని నలుదిక్కుల వినిపించేందుకై..చలో ఎల్కతుర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గులాబీ సైనికులు కృషి చేయాలని మొగుళ్ళ పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్బురీ తిరుపతిరావు నాయకత్వానికి పిలుపునిచ్చారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



మండలంలోని అధిక సంఖ్యలో వచ్చేట్లుగా చూడాలని, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, బీఆర్ఎస్ రజతోత్సవ సభను కనీ విని ఎరుగని రీతిలో విజయవంతం చేసి, రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సభ ద్వారా సంకేతాలు పంపించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుదని ఎల్క తుర్తి వేదికగా నిర్వహిస్తున్న రథోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.


# పెద్దపులి నాగారంలో సంచలనం

# పేదల భూములపై అధికారుల కన్ను...

## నిబంధనల్ని తుంగలో తొక్కిన దందా

## -హైకోర్టు నోటీసులు జారీ... ఈడీ, సీబీఐ విచారణకు ఆదేశం

తెలంగాణ పత్రిక/రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారంలో భూదాన్ భూముల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పేదల కోసం కేటాయించిన భూములను నిబంధనలకు విరుద్ధంగా ఉన్నతాధికారులు కబ్జా చేసి తమ పేర్లకు, కుటుంబ సభ్యుల పేర్లకు మార్చుకున్న ఘటన కలకలం రేపుతోంది. ఐఏఎస్, ఐపీఎస్లు, ఇతర కీలక పోస్టుల్లో ఉన్న అధికారుల పేర్లు వెలుగులోకి రావడంతో ఇది తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద భూదాన్ స్కాంగా అభివర్ణించబడుతోంది.ఈ కుంభకోణంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఈడీ, సీబీఐ విచారణకు ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ యంత్రాంగమే నిబంధనలు అతిక్రమిస్తే ప్రజలు న్యాయాన్ని ఎక్కడ ఆశించాలన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సర్వే నెంబర్లపై మోసాల జాడలు పెద్దపులి నాగారంలోని సర్వే నెంబర్లు 181, 182, 194, 195లలో ఉన్న భూదాన్ భూములు ప్రభుత్వ రికార్డుల ప్రకారం పేదలకు అప్పగించాల్సినవి. అయితే వీటిని కొందరు ఉన్నతాధికారులు కోట్లు విలువ చేసే ఆస్తులుగా మార్చుకున్నారు. కింది జాబితాలో ఉన్న అధికారుల పేర్లు ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తున్నాయి.అధికారుల పేర్లతో ప్రకంపనలు కొన్ని పేర్లు మాత్రమే ప్రస్తావిస్తున్నాం..బత్తుల హేమలత (బత్తుల శివధర్ రెడ్డి IPS – 20 గుంటలు),ప్రియాంక రతన్ (దివంగత రాజీవ్ రతన్ IPS – 16 గుంటలు),రవి గుప్త (IPS – 16 గుంటలు),ముదిరెడ్డి నితీష్ రెడ్డి (మహేందర్ రెడ్డి IPS– 20 గుంటలు),తాటిపర్తి పావని రావు (టి. ప్రభాకర్ రావు IPS – 16 గుంటలు),డా. జ్ఞాన్ ముద్ర (సోమేష్ కుమార్ IAS – 20 గుంటలు),నవీన్ మిట్టల్ (IAS – 20 గుంటలు),తరుణ్ జోషి (IPS –16 గుంటలు),మహేష్ భగవత్ (IPS – 16 గుంటలు), అజయ్ జైన్ (IAS – 20 గుంటలు),ఇలా మొత్తం 30 మందికి పైగా ఉన్నతాధికారుల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. వారిలో చాలామంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల కుటుంబ సభ్యుల పేర్లను ఉపయోగించి భూములు సొంతం




చేసుకున్నట్టు పత్రాలు చెబుతున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కిన వ్యవహారం భూదాన్ భూములు అమ్ముకోవడం, కొనుగోలు చేయడం చట్టబద్ధం కాదు. అయినా అధికార యంత్రాంగమే నిబంధనలను పట్టించుకోకుండా అగ్రజాతి భూములుగా మార్చుకున్న తీరు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఇక లబ్ధిదారుల ఆశలు? ఈ కుంభకోణంతో పేదల ఆస్తులు ఎవరి హస్తాలలోకి వెళ్లాయో స్పష్టమవుతోంది. ప్రభుత్వ యంత్రాంగం స్వయంగా ఈ దందాలో పాల్గొనడం నైతికంగా, చట్టపరంగా అన్యాయం. ఇకనైనా బాధ్యత వహించాల్సిన సమయం వచ్చిందన్న అభిప్రాయం న్యాయవాదులలో వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం ఈ వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా కేసు తీసుకుని, ఈడీ, సీబీఐ విచారణకు ఆదేశించింది. కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే పేదల కోసం ఏర్పాటు చేసిన భూదాన్ బోర్డు లక్ష్యాన్ని తలకిందులు చేసిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. విచారణ దూకుడుగా సాగుతుందా? బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలకు సమాధానాల కోసం దేశం వేచి చూస్తోంది.

# కలెక్టరేట్లో చలివేంద్రం ,అంబలి

# కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి , చలివేంద్రం కేంద్రము లను శనివారం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ ఇంచార్జ్ అదనప కలెక్టర్ చందర్ నాయక్ముఖ్య అతిథులుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఏర్పాటు చేసిన అంబలి చలివేంద్రం కేంద్రమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి కలెక్టరేట్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఇట్టి సందర్భంగా పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ,అంబలి కేంద్రం వారి యొక్క దాహం తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అదేవిధంగా టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అదేవిధంగా ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న టిఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం టీఎన్జీవోస్ జిల్లా శాఖ యొక్క




ఆనవాయితీగా వస్తుందని ఇట్టి చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి కార్యదర్శి ఎం నాగరాజు సహాధ్యక్షులు ఎం చక్రధర్ కోశాధికారి ఎం దేవరాజు ఉపాధ్యక్షులు యు సాయిలు, జె. శ్రావణ్ కుమార్, బి లక్ష్మణ్, రాజమణి, బి రాజేశ్వర్ మరియు ఎంసీ పోచయ్య జాయింట్ సెక్రెటరీలు రమణ, ఖదీర్, రాజమణి రాజారెడ్డి.. ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్. కల్చరల్ సెక్రెటరీ రాజ్ కుమార్. ఈసీ మెంబర్ శ్రీకాంత్, సాయినాథ్ మరియు అశ్వాక్.. కామారెడ్డి అర్బన్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి మరియు సృజన్ రెడ్డి కార్యవర్గ సభ్యులు. ఉపాధ్యక్షులు ఎం కిషన్.. రాష్ట్ర కోశాధికారి కె శివకుమార్ మరియు సమీకృత జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కెకె

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో శనివారం రోజున సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గంభీరావుపేట మండలంలో ఈ మధ్యనే అకాల మరణం చెందిన రొడ్డ రేణుక, యుండి జావీద్, దమ్మన్నపేటకు చెందిన జనగామ పుష్ప,లు దురదృష్టవశాత్తూ మరణించగా వారికి ఆత్మ శాంతించాలని మరియు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పలువురిని పరామర్శించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యండి హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, ఏఎంసి వైస్ చైర్మన్, పాతూరి అంజిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్విర్, పార్టీ సోషల్ మీడియా శంకర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్, యూత్ అధ్యక్షులు గంగి స్వామి, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు కాశ శ్రీనివాస్, కూడెల్లి లక్ష్మణ్, మేడ భాస్కర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, బిసి యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చయ్య, జంగం రాజులు, తాజోద్దీన్, ఎల్లారెడ్డి, బంటు ప్రసాద్,భూదయ్య, గణేష్, అంజయ్య, మరియు పాల్గొన్నారు,



# యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వారిచే వనపర్తి జిల్లా న్యాయ వాదులకు మెగా ఉచిత వైద్య శిబిరం

### - 40 సంవత్సరాల పైబడిన వారు 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి- ఆరోగ్యంగా ఉంటేనే న్యాయ సేవలు సమర్థవంతంగా నిర్వహించవచ్చు- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునీత






వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కోర్టు సముదాయంలో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ హైదరాబాద్ వారి సౌజన్యంతో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత మేడం ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాలఅనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాలలో కల్తీ ఉ ఒంటుందని జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్యభద్రతను సద్వినియోగం చేసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ప్రతిఆరు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. ఆర్థోపెడిక్, గైనిక్, కార్డియాలాజిలో అనుభవజ్ఞులైన డాక్టర్లచే న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఈకో,రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు నిర్వహించారు, కార్డియాలాజిస్ట్, గైనకాలజిస్ట్, ఆర్థోపెటిక్, బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఈకో,రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన యశోద ఆసుపత్రియాజమాన్యానికి డాక్టర్లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయమూర్తులు, అధికారులు, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్, కోర్టు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కలిసి మొత్తం 340 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కోర్టు సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రధాన న్యాయమూర్తి తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ .సునీత మేడం, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన మేడం, డిఎల్ఎస్ఏ సెక్రటరీ శ్రీమతి రజిని మేడం, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ రవికుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి శ్రీలత మేడం, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జానకి మేడం, వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి,కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకట రమణ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల అహంకారి,అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ ను, తక్షణమే సస్పెండ్ చేయాలి

గోదావరిఖని/ అంతర్గం :ఏప్రిల్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో ఎస్సీ మాల కులానికి చెందిన మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాజలింగమును, అతని భార్యను అకారణంగా ఎస్సీ మాల కులం పేరుతో దూషించి అవమానపరిచిన అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కాలయాపన చేయకుండా తక్షణమే తూము రవీందర్ ను అరెస్టు చేయాలని పోలీస్ అధికారులను కోరారు,

ఈనెల 24వ తేదీన అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన తహసిల్దార్ తూము రవీందర్ ను మాజీ ఎంపీపీ భార్య ఉరుమెట్ల సుజాత, సార్,మా ఇంటి వద్ద డ్రైనేజీ వ్యవస్థ బాగా లేక దుర్వాసన వస్తుందని పరిశీలించమని కోరినందుకు, ఉరిమెట్ల సుజాతను మీ ఎస్సీ కులపోలంతా ఇంతే అంటూ నన్ను డ్రైనేజీ చూడమంటావా అని ఆమెపై కులం పేరుతో దుర్భాషలాడారని అన్నారు గ్రామపంచాయతీకి వెళ్లిన తహసిల్దార్,, కొద్దిసేపటికి బయటకు వచ్చాడు, ఇంతలో ఉరుమెట్ల సుజాత భర్త మాజీ ఎంపీపీ, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజు ఠాకూర్ అనుచరుడు ఉరుమెట్ల రాజలింగం, గ్రామపంచాయతీ గేటు వద్ద కు రావడంతో ఏమి రాజలింగు మీ బుద్ధి పోనిచ్చుకోరా,,, నన్ను డ్రైనేజీ చూడమంటారా,,,

నా పేరు తూము రవీందర్ పటేల్, తహసిల్దార్ సంఘానికి జిల్లా అధ్యక్షుడిని నన్ను డ్రైనేజ్ చూడమంటారా అంటూ అందరి ముందే మీ మాల కులపోలంతా ఇంతే అంటూ అందరి ముందే కులం పేరుతో అవమానించారు, అని అన్నారు, బాబాసాహెబ్ రాసిన భారత రాజ్యాంగం లో బతుకుతున్నాము, రాచరిక వ్యవస్థలో లేము తూము రవీందర్ పటేల్ అనిపించుకోవాలనుకుంటే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయాలన్నారు, తూము రవీందర్, ప్రజలకు సేవకుడే కానీ ప్రజలను పాలించేవాడు కాదని, పటేల్ అనిపించుకునే కుతుహలం అంతుంటే తక్షణమే ఉద్యోగానికి రాజీనామా చేయాలని బొంకూరి మధు డిమాండ్ చేశారు,

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సన్మాన సభను విజయవంతం చేయండి

### - జేరిపోతుల సుధాకర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జి



ధర్మసాగర్ ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక): శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ విభాగాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ 3 దశాబ్దాల అలుపెరగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలు జాతికి అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన పీడిత వర్గాల ఆత్మగౌరవ హక్కుల ఉద్యమ ప్రతీక మందకృష్ణ మాదిగకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం 3 దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ నెరవేరడంతో ఆ మహనీయున్ని మే నెల 2వ వారంలో స్టేషన్ గణపూర్ లో జరుగు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా సత్కరించుకొని జాతి చైతన్య స్ఫూర్తిని ఆ సభతో పొందాలని అన్నారు. ధర్మసాగర్ మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని ప్రతి హృదయాన్ని తట్టి లేపేలా అన్ని రాజకీయ పక్షాలను మాదిగ జాతి నాయకులను ఉద్యమ సంఘాలను ఏకం చేసి ఐక్యంగా ఆ సన్మాన సభ విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతి అధినేతకు అన్ని పక్షాలు ఏకమై ఘన సన్మానం చేసేలా మన అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునేలా శ్రమించాలని జాతి చైతన్యం మీదనే మన వర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని అందుకు అందరిని కలుపుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ మాదిగ నక్క రమేష్ మాదిగ చిలుక అభిలాష్ మాదిగ గంగారపు సత్యం మాదిగ గంగారపు కిష్టఫర్ మాదిగ మాచర్ల సంపత్ మాదిగ చింత అరవింద్ మాదిగ కొట్టే వినయ్ మాదిగ మాచర్ల మనోజ్ మాదిగ మాచర్ల మున్నా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27న నిర్వహించే రజితోత్సవ సభను విజయవంతం చేద్దాం.

ఎలిగేడు, ఏప్రిల్26, (తెలంగాణ పత్రిక) – టిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజితోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన టిఆర్ఎస్ జండాలు ఎగురవేసి ఊరు వాడ ఉప్పెనల కదిలి తెలంగాణ వాదాన్ని నలుదిక్కుల వినిపించేందుకు చలో ఎల్కతుర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గులాబీ సైనికులు కృషి చేయాలని ఎలిగేడు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, తాజా మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు శనివారం రోజున ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్లు టిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో ప్రెస్ మీట్ నిర్వహించినారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అధిక సంఖ్యలో వచ్చేట్టుగా చూడాలని నాయకులను కోరుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు, 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టి టిఆర్ఎస్ రజితోత్సవం సభను కానీ విని ఎరగని రీతిలో విజయవంతం చేసి, రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సభ ద్వారా సంకేతాలు పంపించాలని అన్నారు.



## పదేళ్ల ప్రభుత్వంలో

# బహుజనులకు ఒరుగబెట్టిందేమి లేదు

### - చిత్తశుద్ధి ఉంటే బీసీ ఎస్సీ ఎస్టీ లకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని డిమాండ్..- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్..



చిగురుమామిడి,ఏప్రిల్26 :(తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్లు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాలకు ఏం ఒరగబెట్టిందని రజితోత్సవ సభ జరుపుతుందో ప్రజలకు చెప్పాలని కెసిఆర్ ను కేటీఆర్ ను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేయబడిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లు అప్పుల పాలు చేసి, బూటకపు మాటలతో అర చేతిలో వైకుంఠం చూపరన్నారు. వందల మంది దళిత బహుజనులు అసువులు బాసి ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. శ్రీకాంతా చారీ మొదలుకొని పోలీస్ కిష్టయ్య వరకు ఆత్మార్పణ చేశారని,కొండా లక్ష్మణ్ బాపూజీ,ఆచార్య జయ శంకర్,ఆలే నరేంద్ర లాంటి ఎందరో బహుజన నాయకులు పోరాటానికి ఊతమిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం కోసం సబ్బండా కులాలు,సకల జనులు ఆత్మ గౌరవం కోసం పోరాడారన్నారు. దళిత బహుజనుల పోరాటంతో సాధించిన తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం మాత్రం అధికారం అనుభవించిందని, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నదని అన్నారు. బిఆర్ఎస్ హాయములో బహుజనులు బాగుపడ్డదే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రిని చేసి తను కాపాల కుక్కలా ఉంటానని మాట తప్పి,దళితులకు మూడెకరాల భూమి ఇచ్చినందుకు రజతోత్సవ సభలు జరుపుతున్నారా అని ఎద్దెవా చేశారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యా,లక్ష ఉద్యోగాలని చెప్పి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టినందుక ఈ రజితోత్సవ సభలంటూ దుయ్య బట్టారు. దళిత బంధు,బీసీ బంధు, రైతు బంధు,డబుల్ బెడ్ రూములు,కొత్త పెన్షన్లు,రేషన్ కార్డుల పంపిణి స్కీంలను పక్కకు పెట్టి కారణం రేసు ఫార్ములా,భూ ధందాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్,లిక్కర్ స్కాంలతో అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించిందని,కులగణనలో పాల్గొనకుండా బహుజన సమాజాన్ని అవమాన పరిచిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ కులాల వర్గీకర బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెడితే కేసీఆర్,కేటీఆర్ హాజరు కాకుండా ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టారన్నారు. ఆత్మ గౌరవ భవనాలని బీసీ కులాలను విడదీసి కేవలం జెండాలు మోయడానికి జై కొట్టడానికి,ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీ సమాజాన్ని ఉపయోగించుకుందన్నారు. ప్రత్యేక తెలంగాణాలో కుటీర పరిశ్రమలు నెలకొల్పి కుల వృత్తులు ఆవిష్కరించబడు తాయని నమ్మిన కులాలకు గొర్లు బర్లు చేపల పేరు జెప్పి వారి జీవనోపాధిని కొల్లగొట్టిందన్నారు. గత 24 సంవత్సరాల నుండి పార్టీ అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి మంత్రి పదవులు తమ కుటింబీకులే అనుభవిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని,ప్రజా ప్రాతినిధ్యాన్ని పక్కకు పెడిదే గత ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కకు పెట్టారన్నారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని బహుజన సమాజ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే రజతోత్సవ సభలో పార్టీ అధ్యక్ష పదవి బీసీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాని పక్షములో చైతన్య పూరితమైన బహుజన సమాజం రాబోయే కాలములో ఆ ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీని బంగాళఖాతములో కలపడం ఖాయమన్నారు. ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నవారు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రామోజీ రాజుకుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్,చీకుట్ల సదానందం,గంగుల లింగం కుమార్ యాదవ్,పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్,పోతర్ల శివాంజనేయులు,కక్కెర్ల సంపత్ కుమార్ గౌడ్,చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నార్సింగి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తి శివునూరు గ్రామంలో మనస్తాపంతో వ్యక్తి చెట్టుకు ఊరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నడు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం తుడుం సుధాకర్ తండ్రి ఎల్లయ్య 35 సం. నిజాంపేట్ మండలం చల్మెడ వాస్తవ్యుడు గత 4 సం క్రితం జప్తి శివునూరు గ్రామానికి చెందిన తుడుమ్ అరుణ తో వివాహం జరిగింది. పెళ్ళై 4 సంవత్సరలైనా వీరికి సంతానం కలగలేదు. సుధాకర్ దంపతులకు చల్మెడ లో ఒక ఎకరం భూమి ఉండగా జప్తి శివునూరు లో ఒక ఎకరా ఉంది. బతుకు తెరువు కోసం భార్యా భర్తలు పనులు చేసుకుంటూ మూడు సం హైదరాబాద్ లో ఉన్నారు. ఏడాది క్రితం శ్రీధర్ దంపతులు అత్త గారి ఊరైన జప్తి శివునూరు కు వచ్చి అక్కడ ఉన్న ఎకరా పొలం లో వ్యవసాయం చేస్తున్నారు. గతం లో శ్రీధర్ చల్మెడ గ్రామంలో తెలిసిన వారి వద్ద అప్పు తీసుకుని తీర్చ లేకపోయాడు. అప్పు తీర్చనందుకు బాధ తొ పాటు పెళ్ళై ఇన్ని ఏళ్ళయినా పిల్లలు కలగలేదని మనస్తాపం చెందేవాడు. సుధాకర్ శనివారం ఉదయం 8 గం లకు పొలం వద్దకు వెళ్లి వస్తానని భార్యతో చెప్పి బయటకు వెళ్ళాడు. సమయం 11 గం అయినా భర్త ఇంటికి తిరిగి రాలేదని అరుణ పొలం వద్దకు వెళ్లి చూడగా పొలంలో ఉన్న చెట్టుకు నైలాన్ తాడుతో ఊరి వేసుకుని మృతి చెంది ఉన్నాడు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించారు. మృతుని భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో పట్టణ బంద్ విజయవంతం. ..



సత్తుపల్లి, ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)ఇస్లామిక్ ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని వారికి సహకరించే గుంట నక్కలను కూడా వదలమని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, పుల్లారావు యాదవ్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం బంద్ కు వర్తక సంఘాలు బంద్ కు మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ఈ బంద్ కి సహకరించిన సత్తుపల్లి పట్టణం లోని దుకాణదారులకు,ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. కాశ్మీర్ లో జరిగిన దాడిని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వదిలిపెట్టదని, ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని, ఉగ్రవాదులకు సహకరించే పార్టీలను,వ్యక్తులను దేశం వదిలి పారిపోయేలా చేస్తామని ఆయన అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, పుల్లారావు యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలోని ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్,వక్ఫ్ బోర్డు నియంత్రణ చట్టం వంటివి తెచ్చి ముస్లిం వర్గానికి మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని విచ్చిన్నం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బంద్ కి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి, వేంసూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పర్శ రాంబాబు, కృష్ణయ్య, సత్తుపల్లి బిజెపి మండల కార్యదర్శి శాలి శివకృష్ణ, వసంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మంద శివకృష్ణ యాదవ్, తెనాలి అశోక్ కుమార్, మెరుగు శేషగిరిరావు, సుబ్రమణ్యం, కార్తీక్ యాదవ్, రాము. రేచర్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి వల్ల కాని భూ సమస్యలు- భూభారతిచట్టం ద్వారా పరిష్కారం

### ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26భూ సమస్యలు ఇకపై గ్రామాలలోనే రెవెన్యూ యంత్రాంగమే పరిష్కరిస్తుంది. ఇకపై భూమి కొనాలన్నా, అమ్మాలన్న భూభారతి పోర్టల్ ద్వారా నేరుగా భూమి విలువలు తెలుసుకోవచ్చని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు .శనివారం ఆలేరు, గుండాల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ధరణి లోపాలకు భూ భారతి చట్టం భూ సమస్యలకు చెక్ పెట్టనున్నదన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలగనున్నదన్నారు. ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి (ఆర్.ఓ.ఆర్. )చట్టం రూపొందించిందని, నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది. భూ సమస్య ల పరిష్కారానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి రెవెన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా సులభతరంగా భూ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన , ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు ,ఇతర నిపుణుల సూచనలు సలహాలతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని ప్రభుత్వం దీర్ఘ ఆలోచన చేసి భూ భారతి చట్టాన్ని రూపొందించారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం (భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు. ఇకపై భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ భూభారతి చట్టం లో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం ) ప్రతి రైతు అవగాహన కలిగి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పేద ప్రజల భూ సమస్యలు ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేనందున నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం లో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని,రెవెన్యూ శాఖ సిబ్బంది కి కూడా భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. తాసిల్దార్ పరిధిలో పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామని, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు, ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా,సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ,కంప్యూటరీకరణ చేస్తామని, భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించి భూ సమస్య లేని జిల్లాగా జిల్లా యంత్రాంగం పట్టుదలతో పని చేస్తుందన్నారు.

# భూ సమస్యలపై దరఖాస్తు చేస్తే భూభారతి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై కామారెడ్డి జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారం బీబీపేట్, దోమకొండ మండల కేంద్రంలోని రైతువేదిక లలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ప్త%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని, దానికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ఆర్డీఓ పూర్తి విచారణ జరిపి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారనీ తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రోవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. బీబీపేట్, దోమకొండ లోని పలువురు రైతులు మాట్లాడుతూ, ధరణీ వలన రైతులు సమస్యలను ఎదుర్కొన్నారని, సమస్యలు ఉత్పన్నమైనవని తెలిపారు. రైతుల సంక్షేమం దృశ్య ప్రభుత్వం భూ భారతి చట్టం సరళీకృతం చేసిందని తెలిపారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రం లోని షేక్ అల్మా బేగం, భర్త – సద్దాం పాషా ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లల కుటుంబాలతో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ కవర్స్ లతో కప్పబడి ఉన్న ఇంటిలో గత 20 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, తన కున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే గారి సౌజన్యంతో 8 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కు అందజేత



తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన గూడెల్లి నరేష్ కుమార్తె అనారోగ్యము వలన చాలా రోజుల నుండి ఇబ్బందికి గురి అవుతున్నారు, సరైన ట్రీట్మెంట్ కోసం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో 8లక్షల రూపాయల ఎల్ వో సి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె రసూల్, సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్, ఆధ్వర్యంలో, ఇ,ఎన్, టి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కోసం 8 లక్షల రూపా యల ఎల్ఓసి గూడేల్లి నరేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గారు అందజేసినారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ లీస్ట్ పరిశీలించిన అధికారులు..



సత్తుపల్లి, ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డులో ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులను, ఇళ్ల కాగితాలను శనివారం స్పెషల్ ఆఫీసర్ బృందం పరిశీలించారు. ఇందిరమ్మ టీం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక 3వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ లిస్ట్ లో ఉన్న ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను ప్రత్యేకాధికారి వెంకటేశ్వర రావు 3 వ వార్డు స్పెషల్ ఆఫీసర్ సంపత్ వెంట ఇందిరమ్మ కమిటీ బాధ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బెజవాడ రాంబాబు, ఖమ్మంపాటి కాంతారావు, ఏలూరి రవి పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, వంటి ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# మే డే గోడ ప్రతులు ఆవిష్కరణ

## - ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు,




కల్లూరు ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)కార్మికులను కోరారు. వాడ వాడలా కార్మికుల జెండాను ఎగరవేయాలని కోరారు. దశాబ్దం పాటు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడిదారులకు కార్పోరేట్లకు బడా వ్యాపారస్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తెచ్చింది.నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాటిటీ బోనస్ పెన్షన్ చట్టాలను అమలు చేయాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం గురుకుల మోడల్ హాస్టల్ ఐకెపి కార్మికులు ఆసుపత్రి కార్మికులు పాఠశాల స్వీపర్లకు 26,000 వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులు కు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జడ్పీ నిధుల నుంచి వేతనాలు చెల్లించాలని ఎన్ హెచ్ ఎం స్కీమ్ సెకండ్ ఏఎన్ఎం లను అన్ని రకాల కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పనితనాలు కల్పించి రోజుకి 600 రూపాయలు దినసరి కూలి చెల్లించాలని కోరుతూ మేడేను అన్ని గ్రామాల్లో ఎర్ర తోరణాలతో జండా దిమ్మలకు ఎర్ర రంగులు వేసి ఎర్ర జండాలతో అలంకరించి పరిసర ప్రాంతాలను ఎరుపెక్కించాలనిపోరాట స్ఫూర్తిని అమరలు త్యాగాలను ఆదర్శంగా తీసుకుని పోరాటాలను ఉధృతం చేసేందుకు పెట్టుబడిదారీ విధానాన్ని అంతమంచి కార్మిక రాజ్య స్థాపనకు కార్మికులలో ప్రజలలో మేడే స్ఫూర్తినిచ్చేలా నిర్వహించాలని వేము రాంబాబు కార్మికులను కోరారు.

# బాధితులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు

## - నరేందర్ రెడ్డి చిట్ట ఒక్కటి ఒక్కటి బయట పెడతాం- న్యాయబద్ధంగా 196 గజాలు కొనుగోలు చేశాను- 400 గజాలు కబ్జా చేసినట్టు మాట్లాడడం అవాస్తవం- నరేందర్ రెడ్డి ఆరోపణలపై ఘాటుగా స్పందించిన కంసాన్పల్లి మున్నా



రంగారెడ్డి జిల్లా బ్యూరో /ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక )నేను కొనుగోలు చేసింది 400 గజాలు కాదు.. కేవలం 196 గజాలే. అది కూడా పూర్తిగా లీగల్‌గా. ఒకవేళ తప్పు చేసి ఉంటే, గ్రామ బొడ్రాయి దగ్గర ఏ శిక్షకైనా సిద్ధమే అని స్పష్టం చేశారు . కంసాన్పల్లి గ్రామ నివాసి మున్నా. శనివారం ఫరూక్‌నగర్ మండలం కంసాన్పల్లిలో గ్రామస్తులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమై ఉన్నాయి అని మండిపడ్డారు. మీ వ్యాపార ప్రయోజనాల కోసం మీరు పార్టీలు మారినా, మేము కాదు. మేము ప్రజల కోసం పని చేసే కార్యకర్తలమూ, పార్టీ పట్ల నిబద్ధత గలవాళ్లం అన్నారు మున్నా.2013లో అబ్దుల్లా షరీఫ్ నుంచి 196 గజాల స్థలాన్ని లీగల్ డాక్యుమెంట్స్‌తో కొనుగోలు చేసినట్లు మీడియాకు డాక్యుమెంట్లు చూపించారు. దీన్ని 400 గజాల కబ్జాగా చిత్రీకరించడం అసత్యప్రచారం. నరేందర్ రెడ్డికి అన్ని వివరాలు తెలిసే ఉన్నాయి. అయినా ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసమే ఇలా చేస్తూ నా పేరు నష్టపరిచే ప్రయత్నం చేస్తున్నారు అని వ్యాఖ్యానించారు.నరేందర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం 76 లక్షలు ఖర్చుపెట్టినట్టు చెబుతుండటం అవాస్తవమని, వాస్తవానికి ఆ డబ్బులు ఎన్నికల్లో గెలుపు కోసమే పెట్టారన్నది స్పష్టం చేశారు. మీరు తయారు చేసిన దొంగ డాక్యుమెంట్ల వల్ల గ్రామ యువత కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఇదంతా మీ వల్లే జరిగింది.. ఇప్పుడు నన్నే నిందించడం అన్యాయం అని ఆరోపించారు.మీ వెంచర్లలో 10 శాతం భూమిని ఎక్కడిచ్చారో చూపించండి. లేకపోతే మీ నిందలు పక్కన పెట్టండి. చెరువులు, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి లాభపడినవారే మీరు అని తీవ్రంగా మండిపడ్డారు.నరేందర్ రెడ్డి కుటుంబం పూర్వంలో చేసిన సేవలకు గౌరవం ఉందన్నా, ప్రస్తుత పద్ధతులు మంచివి కావని ఆయన సూచించారు. ప్రజల సమస్యలు, గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలనే ఉద్దేశం ఉంటే అందరితో కలిసి చేయాలి. అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తే ఊరు నమ్మదు అని మున్నా స్పష్టం చేశారు.

# కెసీఆర్ సైకత శిల్పాన్ని వేయించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

## బీఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా కెసిఆర్ సైకత శిల్పం




షాద్ నగర్/ఏప్రిల్ 26/తెలంగాణ పత్రిక పూరీ గోల్డెన్ బీచ్, ఒడిశా: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) గారి పై ఉన్న అమితమైన అభిమానంతో, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ప్రత్యేక సైకత శిల్పాన్ని రూపొందించారు. పూరీ గోల్డెన్ బీచ్‌లో ప్రముఖ సైకత శిల్పకళాకారుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిల్పంలో, "కెసిఆర్ మా కోసం నువ్వు నిలబడ్డావు.. నీ కోసం మేము నిలబడతాం" అనే సందేశాన్ని ప్రతిబింబింపజేశారు.బీఆర్ఎస్ 25 ఏళ్ల గొప్ప ప్రస్థానం, ఈ శిల్పంలో చక్కగా ప్రతిఫలించాయి.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి క్రియేటివిటీని, భావోద్వేగాన్ని అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్."కల్లు చెమర్చించేలా ఉన్నది ఈ సైకత శిల్పం. పార్టీ స్ఫూర్తిని ప్రజల్లోకి చాటి చెప్పే ప్రయత్నం ప్రశంసనీయం" అని కెటీఆర్ వ్యాఖ్యానించారు.ఒడిశా పూరీ బీచ్‌లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి చేసిన నిస్వార్థ సేవకు గుర్తింపుగా కెసిఆర్ సేవలను అందరికీ గుర్తు చేయాలనే ఉద్దేశంతో ఈ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశాం. ఇది మా గౌరవం, గర్వం" అని పేర్కొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణంలో గల జె కన్వెన్షన్ పంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన గుడిపాటి బాలస్వామి – దేవమణి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులు జశ్విత – మధుసూదన్ లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఐపీఎల్ తరహాలో ఎస్ పి ఎల్ క్రికెట్ టోర్నీ, నిర్వాహకులు ఏ గౌతమ్ రెడ్డి బద్దం శ్రీనివాస్

సోన్ మండల ప్రతినిధి ఏప్రిల్ 26( తెలంగాణ పత్రిక). మాదాపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ మార ఇస్తారి, అల్లూరి చిన్నారెడ్డిల స్మారకార్థం ప్రతి ఏటా నిర్వహించే ఎస్ పి ఎల్( సిద్దుల కుంట ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నీని నిర్వాహకులు గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్ లు ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు 6 జట్లుగా ఏర్పడి టోర్నీలో పాల్గొంటున్నారు ఐపిఎల్ తరహాలో ప్రతి జట్టు ఐదు మ్యాచ్లు ఆడవలసి ఉంటుంది ఫైనల్ లో గెలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా 12 వేల రూపాయల నగదును, ద్వితీయ బహుమతిగా 8 వేల రూపాయల నగదును అందజేస్తామని తెలియజేశారు. పరిసర గ్రామాల ప్రజలు క్రికెట్ ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని మ్యాచ్లను తిలకించడానికి రావడంతో శ్రీ వెంకటేశ్వర క్రికెట్ గ్రౌండ్ కోలాహలంగా మారింది.

## శేరిపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్సింగి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో లబ్ధిదారుడి కి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ చేతుల మీదుగా శనివారం అందజేశారు.గ్రామానికి చెందిన పోకల శ్రీశైలం ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందాడు.సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు లబ్ధిదారుడి కి అందజేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే రోహిత్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని,పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. చెక్కును మంజూరు చేయించి నందుకు శ్రీశైలం ఎమ్మెల్యే కు, సహాయ సహకారాలు అందించిన గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణా గౌడ్, గజవెల్లి లక్ష్మీ నరసింహులు, తాళ్ల చిన్న కృష్ణ గౌడ్, శ్రీరామ్ భరత్, శ్రీరామ్ మల్లేశం, జయరాం గౌడ్, అశోక్ గౌడ్, సత్తయ్య, యూత్ నాయకులు సంధిగారి బాలకృష్ణ గౌడ, చేప్యాల బాబు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ స్థలంలో ఉన్న బోరును గ్రామ పంచయతీకి అప్పగించాలి

### - చిన్న మల్లారెడ్డి గ్రామస్తులు



కామారెడ్డి ,ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) గ్రామపంచాయతీ స్థలంలో వేసిన బోరును గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరుతూ శనివారం కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామస్తులం గ్రామ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న మల్లారెడ్డి గ్రామపంచాయతీ స్థలం లో అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బాలచంద్రం బోరు వేయడం జరిగిందనీ, దీనిపైన చర్యలు తీసుకొని ఆ బోర్ ను గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకోనీ ప్రజలకు నీరు అంతే విధంగా చూడాలని ఆ వినతిపత్రంలో గ్రామ కార్యదర్శి కోరడం జరిగిందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చిన్న మల్లారెడ్డి గ్రామస్తులు పెరుక నాగరాజ్, పన్యాల లక్ష్మారెడ్డి, బోలి గద్ద కృష్ణ, గొంట్ల స్వామి , కే నర్సింలు, స్వామి తదితరులున్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో మహిళకు రక్తం అందజేత

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ,ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో జ్యోతి కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఇంజీరింగ్ విద్యార్థి దీకొండ రోహిత్ అశ్వత్ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కొండపాక, ఏప్రిల్ 26,(తెలంగాణ పత్రిక):కొండపాక మండల పరిధిలోని వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద ఉమ్మడి కొండపాక మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా డైరెక్టర్ గా ఎన్నికైన విరుపాక శ్రీనివాస్ రెడ్డి, బట్టు పరశురాములు, తాళ్లపల్లి అంజయ్య గౌడ్లను శనివారం వివిధ గ్రామాలకు సంబంధించిన కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాసుల శ్రీనివాస్, తాళ్లపల్లి రాజు, సిద్ధులు, కొలుపుల గంగాధర్, ప్రవీణ్, ఖమ్మం పల్లి మల్లేశం, రవీంద్ర నగర్ గ్రామ అధ్యక్షులు మంద కొమురయ్య, కిషన్ రావు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

నార్సింగి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునేందుకు శనివారం గ్రామస్తులు నడుం బిగించారు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతు ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వీరెందర్ మాట్లాడుతూ గుణాత్మక విద్య,నాణ్యమైన విద్యను అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని హామి ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో కన్న నాణ్యతతో కూడిన విద్యతో పాటు డిజిటల్ విద్యను అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్ళ స్వప్న,హెచ్ఎం వీరెందర్, ఉపాధ్యాయులు జగన్,రాజు,లింగం, మాజీ సర్పంచ్ చెప్యాల మల్లేశం, జమాల్పూరి రమేష్, మాజీ ఉపసర్పంచ్ బాలాజీ, రమేష్,గ్రామ పెద్దలు చంద్రంగౌడ్,లక్ష్మి నర్సింహులు, జంగం స్వామి,శ్రీరామ్ యాదగిరి పాల్గొన్నారు.



## రాష్ట్రానికి టిఆర్ఎస్ ఏం చేసిందో

# రజోత్సవ వేడుకగా నిలదీయండి

### - పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్

, కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26: తెలంగాణ ఉద్యమ పేరుతో ఆరోజు కోట్ల రూపాయలు దండుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సెంటిమెంట్ పేరుతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ వచ్చిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ సమాజంతో పాటు తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో జరగబోయే రజతోత్సవ వేడుకగా ప్రజలారా నిలదీయలని పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. అబద్ధపు హామీలతో కల్లిబొల్లి మాటలతో తుపాకి రాముని మాటలతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కేవలం దాచుకో దోచుకో అనే సిద్ధాంతాన్ని అమలు చేసింది తప్ప ఎక్కడ కూడా ప్రజలకు చేసింది ఏమీ లేదని, దానికి తోడు కాలేశ్వరంలో లక్షల కోట్లు కూని చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కుటుంబంలో వ్యక్తుల కోసం పనిచేసిన పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? నిరుద్యోగుల పాలిట యమపాశంగా మారి, ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కనీసం రుణమాఫీ చేయనటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా గత బిఆర్ఎస్ పాలన సాగలేదా? అది చూసి చలించిన యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే అది చూసి




ఓర్చుకోలేని కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలను అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం కోసం బిజెపితో కుమ్మక్కు ఐ చేయరని ప్రయత్నాలు చేస్తున్న మాట నిజం కాదా? కనీసం ప్రతిపక్ష నాయకుని హోదాలో అసెంబ్లీలో అడుగుపెట్టినటువంటి కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని రజితోత్సవం వేడుకలలో మాట్లాడతారో ప్రజలకు చెప్పాలి.. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కూడా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలో ధైర్యంగా నిలదీయాల్సినటువంటి అవకాశం వచ్చింది దానికి తోడు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని అని అన్నారు.

## గోదావరిఖని సి.యస్.పి ని సందర్శించిన డి.సత్యనారాయణ రావు డైరెక్టర్ (ఇ.అండ్.యం)



గోదావరిఖని:ఏప్రిల్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఇ. అండ్. ఎం డైరెక్టర్ సత్యనారాయణ జిడీకే సి.యస్.పి లో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత మరియు రవాణా వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన 2024-2025 రవాణా లక్ష్యాన్ని 1097 రేకుల ద్వార 134 శాతం తో 43 లక్షల 63 వేల టన్నులు రవాణా చేసినందుకు గాను ఉద్యోగులందరికీ అభినందనలు తెలియ చేశారు. తరువాత జిడీకే సి.యస్.పి లోని అట్లాస్ క్రషర్ మరియు C1 మొదలైనా పని ప్రదేశాలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు మెయిన్టేనన్స్ పనులు చేసుకుంటూ బ్రేక్ డౌన్ లు జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-2026) నిర్దేశించిన లక్ష్య సాధనకు ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేయాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వర్ రావు, ఎజియం (ఇ అండ్ యం), గీతేంద్ర సింగ్, డిజియం (ఇ.అండ్.యం) దాసరి శ్రీనివాస్ యస్.ఇ (ఇ.అండ్.యం) .చంద్రశేఖర్ గారు యస్.ఇ (ఇ.అండ్.యం) హరిశ్ కుమార్ DYSE (ఇ.అండ్.యం) వీరితో పాటు గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి బండి మల్లేశం గారు,మెకానికల్ ఫోరేమేన్ రాజేందర్ గారు మరియు ఎలక్ట్రికల్ ఫోరేమేన్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల కష్టాలు తీరాలంటే కెసిఆర్ రావాలి...

### ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక): తెలంగాణలో సబ్బండ వర్గాల మేలు జరగాలంటే మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రాజాల సురేందర్ అన్నారు. ఆయన శనివారం చలో వరంగల్ సభకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. గ్రామాల్లో అట్టడుగు వర్గాల ప్రజల ముఖాల్లో కేసీఆర్ పాలనలో సంతోషం ఏర్పడ్డాదన్నారు. 17 నెలల క్రితం మోసపూరి తా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో అటు రాష్ట్రాన్ని, ప్రజలను వంచించారన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ,కుల వృత్తుల ప్రజలు సంతోషంగా బ్రతికారన్నారు. అలాంటి పరిస్థితులను చిత్రం చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. వరంగల్ బహిరంగ సభకు తరలి రావడానికి ఏ గ్రామానికి పోయిన అపూర్వమైన స్పందన వస్తుందని, తామంటే తాము వస్తామని ప్రజలు ముందుకు వచ్చి తనపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. కానీ ప్రస్తుత ఎండల తీవ్రత పట్టి మన నియోజకవర్గం నుంచి అన్ని గ్రామాల నుంచి కొంతమందిని మాత్రమే తరలిస్తున్నామని, రానివారు టీవీల వద్ద కేసీఆర్ ప్రసంగాన్ని వినాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానివారు ఇబ్బందులు



పడవద్దని, ఎల్లవేళలా అందరికీ టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. వరంగల్ కు వచ్చేకార్యకర్తలు ప్రయాణం జాగ్రత్త వెళ్లి రావాలన్నారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో సకాలంలో సభా స్థలానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, సదాశివ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్ ,బద్దం శ్రీనివాస్ రెడ్డి, గైని రమేష్, దోకూరిరామ్ రెడ్డి, రామారెడ్డి మాజీ ఉపసర్పంచ్ నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, గండిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ ఫారూఖ్ సీతయ్య ,పల్లి గంగాధర్ పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

గోదావరిఖని/ అంతర్గం :ఏప్రిల్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈరోజు అంతర్గాం మండల కేంద్రంలో అమాలి కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ. నరేష్.పాల్గొని ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులతో పాటు అన్ని రకాల వస్తువులను ఎగుమతి,దిగుమతి చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన కాళ్లు,చేతులు, నడుము నొప్పులతో బాధలు అనుభవిస్తున్నారని, మానసిక,శారీరక అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.టన్నులకొద్దీ బరువులు మోస్తున్న వీరి కుటుంబాలు మాత్రం దుర్భర జీవనం గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ఎవరు అధికారంలో ఉన్న వీరి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. పాలకులు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలతో మీకు అది చేస్తాం ఇది చేస్తామని అర చేతిలో వైకుంఠం చూపెట్టి ఎన్నికలయ్యాక కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు.సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడుతున్నప్పటికీ పాలకులకు చీమకుట్టినట్టు



కూడా అనిపించడం లేదని, చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హమాలీలకు సంక్షేమ బోర్డు,గుర్తింపు కార్డులు,పెన్షన్లు చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు, ఇల్లు లేని హమాలీలకు పక్కాగృహాలు మంజూరు చేయాలని తదితర డిమాండ్స్ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సంక్షేమ బోర్డు ,చట్టబద్ధ హక్కుల కై పోరాడాలని కార్మికులు పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ ఐడెంటి కార్డ్స్ కార్మికులకు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో అమాలి కార్మిక సంఘం నాయకులు కొల్లూరి మల్లేష్,బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, రమేష్, సారయ్య, నల్లతీగల రమేష్, ఆలకుంట మల్లేష్ దండు కుమార్, ఆలకుంట దేవయ్య, నసీరుద్దీన్, యూ సారయ్య. తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.. మనిషికి ఆధార్ - భూమికి భూధార్. జిల్లా కలెక్టర్ హనుమంతరావు

గుండాల, తెలంగాణ పత్రిక: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గుండాల మండలం లో శనివారం ఆర్డీవో కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పా టుచేసిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం రైతన్న ల చుట్టమని ఈ రైతుకు ఇబ్బంది కలగకుండా అంచలంచలుగా క్షేత్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న చట్టం భూభారతి అని గత ప్రభుత్వం ధరణి ద్వారా అనేక సమస్యలు తలెత్తాయని తన భూమి మీద తనకే హక్కు లేకుండా చేసిందని రైతుల ధరణి శాపంగా మారిందని,రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా మొదటగా జిల్లాలో నాలుగు మండలాలను తీసుకోవడం జరిగిందని జూన్ రెండు కళ్ళ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ద్యాపకృష్ణారెడ్డి, ఇంచార్జి తహసిల్దార్ ఎన్ నీలిమ, ఎంపీడీవో పి దేవేందర్ రావు, మండల ప్రత్యేక అధికారి డి పద్మావతి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మండల అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్ రాజ్ స్మారక జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న, ధనరాజ్ స్మారకార్థ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు. లక్కీ సిజనల్ 2 టోర్నీ లో 3వ, రోజు 2 మ్యాచ్ లు నిర్వహించగా, ఎక్స్ప్రెజ్ టీమ్, గూడూర్ టీం గెలుపొందగా అట్టి మ్యాచ్ లలో, ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఆదిల్ సింగ్, షాఖీర్ లకు మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేసిన మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్. వారితోపాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

## రెండొవ రోజు భారత్ సమిట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్,




సత్తుపల్లి, ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్ నోవాటల్ హొటల్ లో రెండొవ రోజు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెంక్షన్ భారత్ సమిట్ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమం లో మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## వరంగల్ సభను విజయవంతం చేయండి.:మీనుగు చంద్రశేఖర్



మల్లాపూర్, ఏప్రిల్26 (తెలంగాణ పత్రిక): వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని బోయ వాల్మీకి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మీనుగు చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు కేసీఆర్ కోసం ఎదురు చూస్తున్నారని రాష్ట్ర రాజకీయాలలో అనేక మార్పులు వస్తాయన్నారు.ఈ సభ కోసం ప్రతి పల్లెలో, ప్రజలలో చర్చ జరుగుతుందన్నారు.రజతోత్సవ సభకి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి పల్లె నుండి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సంగారెడ్డి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. పహాల్గ%శీ% లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడికి నిరసనంగా సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ శనివారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడుతూ దాడి చేసిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదులను ఏమాత్రం విడిచిపెట్టకుండా వారిని లేదంటే కాల్ చేయాలి కానీ ఏ మాత్రం విడిచిపెట్టినా వాళ్లు దేశ ద్రోహానికి పాల్పడే అవకాశం ఉంది కనుక వారిని విడవకుండా కాల్చి చంపాలని తెలిపారు. దేశంలో దేశద్రోహులు ఎందుకుంటారని ఆయన ప్రశ్నిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఉగ్రవాదిని ఎదుర్కోలేమా భారతదేశంలో ఉన్నటువంటి మన సైన్యము మన పార్టీలు ఏం చేస్తున్నట్లు అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయరాజ్. కార్యవర్గ సభ్యులు మల్లేశం, సాయిలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26 ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ,ఎలుగల రామచంద్రయ్య కుటుంబాన్ని, ఆలేరు మున్నూరు కాపు సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించిప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపారు.తక్షణ సహాయంగా మృతుడి కుమారుడు జగన్ కి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పో రెడ్డి శ్రీనివాస్,ఎలుగల అంజయ్య, పత్తి రాములు,తోట మల్లయ్య, గాండ్ల సత్తయ్య,ఎలుగల స్వామి, చిరిగే శ్రీనివాసు, యేలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





## కఠిన చర్యలు తీసుకున్న ఐదు రోజులకే

# ప్రారంభమైన కల్తీకల్లు దుకాణాలు

### తూతూ మంత్రంగా ఎక్సైజ్ సివిల్ అధికారుల పనితీరు

కామారెడ్డి, ఏప్రిల్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఒకవైపు ప్రభుత్వం కల్తీకల్లు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రయత్నం చేస్తుంటే మరోవైపు నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు అనుమతి లేని కల్తీ కల్లు దుకాణాలను మూసివేసిన అధికారులు 5రోజులకే మళ్ళీ తెరిపించారు. కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు, అనుమతి లేని దుకాణాల లో విక్రయాలు చేపడుతున్నారు. పేరు కు టి ఎఫ్ టిలైసెన్స్ తీసుకొని అనుమతి లేకుండా ఎక్సైజ్ అధికారులతో కుమ్మ క్కై దుకాణాలను తెరిచారు. కల్తీ కల్లును అరి కట్టాలని, అమ్మకాలపై ఉక్కు పాదం మోపాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్ అధికారులతో హైదరాబాద్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టి ఎఫ్ టి లైసెన్స్ పొందిన వారు కల్లు మూస్తే దారుల కు ఏడాదికి డబ్బులు ఒకేసారి తీసుకొని అమ్ముకునేందుకు అవకాశం కల్పించా రు. ముస్తేదారులు లక్షల రూపాయలు అగ్రస్ పాడి దక్కించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాలను నడిపి స్తున్నారు. ఎక్సైజ్ అధికారులు మాత్రం నెలసరి మా మూల్లా కు అలవాటు పడి కల్లు మూస్తే దారులతో కుమ్మక్కై దర్జాగా కల్తీకల్లు ను యదేచ్ఛగా విక్రయించడంతో ఇటీవల కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గ ంలోని నస్రుల్లాబాద్ మండలం పరిధి లోని అంకుల్ అంకుల్ తండా దుర్గి గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో కల్తీ కళ్ళు సేవించి 80 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. మరుసటి రోజే ఎల్లారెడ్డి ని యోజకవర్గంలోని గాంధారి మండలం గౌరారం గ్రామంలో కల్తీ కల్లు సేవించి30 మందికి పైగా అస్వస్థతకు గురైన విషయం తెలిసిం దే. దీంతో ప్రభుత్వం సీరియస్ కావడంతోపాటు ఎక్సైజ్ అధికారులను అనుమతి లేని కల్తీకల్లు దుకాణాలను గుర్తించి అమ్మకాలు బంద్ చేయించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో హడావిడిగా ఎక్సైజ్ అధికారులు అనుమతి లేని కల్తీకల్లు దుకాణాలను బందు చేయడమే కాకుండా అల్ఫజోలం వంటి మత్తు పదార్థాలను కల్తీ కల్లులు కల్పవద్దని లేకుంటే డ్రగ్స్ నియంత్రణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కల్తీ కళ్ళు డ్రగ్స్ వంటి వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. వాల్ పోస్టర్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో హడావిడిగా ఎక్సైజ్ అధికారులు అనుమతి లేని కల్తీకల్లు దుకాణాలను బందు చేయడమే కాకుండా అల్ఫజోలం వంటి మత్తు పదార్థాలను కల్తీ కల్లులు కల్పవద్దని లేకుంటే డ్రగ్స్ నియంత్రణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కల్తీ కళ్ళు డ్రగ్స్ వంటి వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. వాల్ పోస్టర్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎక్సైజ్ అధికారులు ప్రతి గ్రామంలో కల్తీకల్లు తాగవద్దని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని పోస్టల్లలో వివరిస్తూ ప్రధాన చౌరస్తాల్లో గోడలకు అతికించారు. అంత హడావిడిగా చేసిన ఎక్సైజ్ అధికారులు పోలీసులు, రెవిన్యూ, గ్రామ మహిళా సమాఖ్య లతో డ్రగ్స్ కల్తీ క ల్లు నియంత్రణ చేపట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజులు గడపకు ముందే మళ్ళీ కల్తీ కల్లు దుకాణాలు తెరిచారు. కల్తీ కల్లు నియంత్రించాలని ప్రభు త్వం పగడ్బందీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి అనుమతి లేని దుకాణాలను కల్తీ కల్లు విక్రయాలపై ఉక్కు పాదం మోపెందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో కల్లు మూస్తే దారులు ఆందోళనకు గురయ్యారు. లక్షలు పెట్టి దక్కించుకున్న కల్లుమాముల మూసివే వేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో తాము కోట్లలో నష్టపోవడమే కాకుం డా ఎంతో మంది ఉపాధి కోల్పోతారని ప్రజలు కల్తీ కల్లుకు హడాల్టు అయినవారు పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తారని దీంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందంటూ చెప్పి మళ్ళీ కల్తీకల్లు విక్రయాలు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి ప్రభుత్వ పెద్దల నుంచి ముస్తే దారులు గ్రీన్ సిగ్నల్ పొందినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మూడు నాలుగు రోజులు మూసివేసి అనుమతి లేని దుకాణాలను కల్తీ క ల్లు ను విక్రయిస్తూ పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ కల్లును నియంత్రించాలని కోరుతున్నారు. లైసెన్స్ లేని దుకాణాలను మూసివేయాలని కోరుతున్నారు. ఎక్సైజ్ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కల్తీ కల్లు అమ్మకాలు విక్రయాలు చేపడుతున్నారు. ప్రతిరోజు పేద,మధ్యతరగతి ప్రజలు పొద్దస్తమానం కష్టపడి సాయంత్రం వేళలో క ల్లు సేవించి సేద తీరాలని భావించే వారికి కల్తీ కల్లు ప్రాణాలను హరిస్తుంది. ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి. పేద ప్రజల ప్రాణాలు పోయిన ప్రభుత్వానికి పట్టింపు లేదా అని గ్రామాల్లోని పేద ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కల్తీ లేని క ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వారం రోజులు కాకముందే అనుమతి లేని కల్తీకల్లు దుకాణాలను మళ్లీ తెరవడం గ్రామాలలో ప్రజలను



ఆందోళనకు గురిచేస్తున్నాయి. తమ పేరు చెప్పి క ల్లు మూస్తే దారులు తమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో మత్తుమందు కల్పిన కల్తీకల్లు పూర్తిగా అమ్మకాలు నిలిపివేయాలని జిల్లాలోని గ్రామాల ప్రజలు కోరుతున్నారు నిరుపేదల బ్రతుకుల ప్రాణాలతో జలవాటమాడుతున్న కల్తీకల్లును అరికట్టాలని వారి డిమాండ్ చేస్తున్నారు కల్తీకల్లు పై ఉక్కు పాదం మోపినట్లు ఎక్సైజ్ అధికారులు అధికారులు తీసుకున్నప్పటికీ వారం రోజులకే ఎప్పటిలాగా అన్ని కళ్ళు షాపులు తెరుచుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా కళ్ళు అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి ఎక్సైజ్ అధికారులు మరి ఏం చేస్తున్నట్లు అని ఆయా గ్రామాల యువకులు ప్రశ్నిస్తున్న రు

## జూన్ 12 కంటే ముందే ఏకరూప దుస్తులు పాఠశాలకు చేరాలి: సెక్టోరియల్ అధికారి వెంకటేశం

సదాశివపేట,ఏప్రిల్ 26,(తెలంగాణ పత్రిక)సదాశివపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన యూనిఫాం బట్టలను ఈరోజు గ్రామ సమైక్య సంఘాలకు అందజేయడం జరిగిందని...జూన్ 12 కంటే ముందుగానే యూనిఫామ్స్ పాఠశాలకు కచ్చితంగా చేరాలని జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం ఆదేశించడం జరిగింది...యూనిఫామ్ దుస్తులను నాణ్యతతో కుట్టాలని ఆదేశించడం జరిగింది.పాఠశాల అభివృద్ధిలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది..,అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వెంకటేశం, మండల విద్యాధికారి ఎన్ .శంకర్ , ఎ.పి.యం . నర్సింలు,మండల సమైక్య అధికారులు పాల్గొన్నారులి



## శంషాబాద్‌లో 105వ వారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ

### భక్తి పరవశంలో మునిగే శనివారం సాయంత్రం

శంషాబాద్, ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):శంషాబాద్ ఓల్డ్ గొల్లపల్లి రోడ్డులోని వైఎస్ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం 8:30 గంటలకు 105వ వారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా జరగనుంది.దేవాలయ కమిటీ సభ్యులు మరియు ధర్మకర్తలు భక్తులకు పిలుపునిస్తూ, “సామూహిక పారాయణం ద్వారా హనుమంతుని కృపను సంపాదించుకోవాలని, కుటుంబానికి ఆరోగ్యం, శాంతి, శుభ ఫలితాలు చేకూరుతాయని” పేర్కొన్నారు. భక్తి భావంతో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తే, అన్ని కష్టాలు తొలగిపోతాయని, అంజనేయుని అనుగ్రహం ఎల్లప్పుడూ మనపై ఉంటుందని భక్తులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.హనుమాన్ చాలీసా ప్రత్యేకత,హనుమాన్ చాలీసా అనేది భక్తి భావంతో నిండిన 40 శ్లోకాల సమాహారం. తులసిదాస్ మహర్షి రచించిన ఈ చాలీసా పారాయణం వల్ల



మనోబలాన్ని పెంచుతుంది, భయాలను తొలగిస్తుంది, దుష్టశక్తుల నుండి రక్షణ కలుగజేస్తుంది. జీవితంలో విజయ మార్గాన్ని సూచిస్తుంది.ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ, శంషాబాద్ జై శ్రీరాం సిద్ధు ముదిరాజ్ భక్తులను ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు.

## కన్న కొడుకుని కిరాతకంగా చంపిన కసాయి తండ్రిని రిమాండ్ కి పంపిన పోలీసు అధికారులు

నిర్మల్ -జిల్లా ప్రతినిధి-( సాయన్న ) ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కన్న కొడుకుని కిరాతకంగా గొడ్డలితో కన్న తండ్రి నరికి చంపి వేసినాడు వివరాల్లోకి వెళితే చనిపోయిన వ్యక్తి పేరు బైనం అశోక్ తండ్రి పేరు ఎర్రన్న వయస్సు 32 కులం తెనుగు వృత్తి వ్యవసాయం అను అతనిని తన యొక్క తండ్రి బయనం బైనం ఎర్రన్న వయస్సు 70 గల వ్యక్తి తన సొంత కొడుకుని కిరాతకంగా మంచంలో పడుకున్న తన కొడుకు ఇంటిలో ఉన్న గొడ్డలితో అశోక్ నిద్రిస్తున్న సమయంలో నరికి చంపి వేసినాడు నిందితుడు మరియు అతని భార్య బైనం గంగవ్వ ఇద్దరు చాలా సంవత్సరాల నుండి మాట్లాడుకోవడం లేదు వారికి ఒక కొడుకు ఒక ఆడబిడ్డ సంతానం కలరు, నిందితుడు తన తల్లితో ఒక గదిలో మరియు మృతుని తల్లి అశోక్ మృతుని భార్య తన పిల్లలను చూసుకొని ఇంకో గదిలో నివాసం ఉంటున్నారు మృతుడు అశోక్ తనకు పెళ్లి కాకముందు మూడు సంవత్సరాల నుండి సౌదీ అరేబియా దేశంలో పనిచేసి తర్వాత స్వదేశం దేశం వచ్చినాక లక్ష్మణ చందా గ్రామానికి చెందిన లక్ష్మీ అనే అమ్మాయితో వివాహం చేసుకున్నాడు ఆ తరువాత అతనికి ఒక కూతురు పుట్టినాక మరల బెహరాన్ దేశానికి వెళ్లి అక్కడ పనిచేసే డబ్బులు తన తండ్రికి పంపేవాడు గత నాలుగు సంవత్సరాల క్రితం అశోక్ విదేశం నుంచి తిరిగి వచ్చి అతను తండ్రికి పంపిన డబ్బులు లెక్కలు తన తండ్రి ఎర్రి అన్నకి అడిగి తనతో తరచుగా గొడవపడేవాడు మరియు తన పిల్లలను ముట్టుకున్న తిట్టేవాడు తన భార్య లక్ష్మితో అక్రమ సంబంధం ఉంది అని అనుమానించి తిట్టేవాడు కొట్టేవాడు కూడా అలానే ఎప్పటికైనా చంపేస్తాను బెదిరించినాడు తేదీ 25-04-2025 నాడు రాత్రి సమయంలో అశోక్ తన తండ్రితో గొడవపడి అదే రోజు రాత్రి చంపేస్తా అని బెదిరించి ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డులో పడుకున్న అశోక్ ని ఇంట్లో ఉన్న గొడ్డలితో తలపై ముఖంపై మూడుసార్లు అశోక్ తండ్రి ఎర్రన్న నరికగ అశోక్ అక్కడికక్కడే మృతి చెందినాడు అదే సమయంలో అతని



భార్య అరుపులు విని ఇంటి బయటకు రాగా ఆమెను కూడా ఇంటికి వెళ్ళిపో అని చెప్పి అందరు వస్తారు అని ఎవరికి తెలియకుండా వారి ఊరు బయట ఉన్న చిన్నయ్య వరి పొలంలో గొడ్డలి పారే వేసినాడు చీకటి పోయేవరకు చాటు కూర్చొని తెల్లవారుజామున మెల్లగా పొలాల మీదుగా లక్ష్మణ్ చందా బస్టాండ్ కి చేరుకున్నారు నిందితుడు తేదీ- 25- 04 - 2025 నాడు తెల్లవారుజామున లక్ష్మణ్ చందా బస్టాండ్ వద్ద ఉండగా లక్ష్మణ పోలీసు వారు పట్టుకొని విచారించగా తన నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు తర్వాత పూర్తి విచారణ జరిపి నిందితుడు పై క్రైమ్ నెంబర్ 85/ 2025 సెక్షన్ 103 బిఎన్ఎస్ కింద లక్ష్మణ చందా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి తేదీ-26-04-2025 రోజు నిందితుడిని దర్యాప్తు చేసిన అధికారులు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం నిర్మల్ అధికారి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ పెట్టి, బి గోవర్ధన్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోన్ సర్కిల్, ఎండి మాలిక్ రెహమాన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లక్ష్మణచందా వారు తరలించారు. గోవర్ధన్ రెడ్డి సీఐ సోన్, ఎండి మాలిక్ రెహమాన్ ఎస్సై లక్ష్మణ్ చందా మరియు లక్ష్మణ చందా పోలీస్ సిబ్బందిని ఎస్పీ జానకి షర్మిల ఎస్డిపిఓ రాజేష్ మీనా అభినందించడం జరిగింది.

## పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలో చల్మెడ కొవ్వొత్తుల నివాళ

వేములవాడ,ఏప్రిల్,26, తెలంగాణ పత్రిక.జమ్మూకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల శనివారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అమాయకులపై దాడులు జరపడం చాలా బాధాకరమన్నారు. కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు,మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 26): వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పాత బస్టాండ్ వరకు శాంతి ప్రదర్శన ఖమ్మంమధ్య భారత దేశంలోని దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేయాలని ఆదివాసులపై జరుగుతున్న మరణ హెూమాన్ని దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. గత నాలుగు రోజులుగా కర్రిగుట్టలో మావోయిస్టులు ఉన్నారు అనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఆపరేషన్ను వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. తన దేశ పౌరుల పైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని దేశ సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామీకం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు. కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు,బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి విక్రమ్, ఎర్ర శ్రీనివాస్,సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, పోటు కళావతి, శివరామకృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, సర్దార్,ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి నాగరాజు, తెలంగాణ పీపుల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి,జిల్లా నాయకులు కే.వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు బాబురావు, తాళ్లూరు వేణు, రాష్ట్ర నాయకులు విజయ్, సామాజిక ఉద్యమకారులు అరవపల్లి విద్యాసాగర్, గుంతెటి వీరభద్రం, పేల్లూరి విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ,విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు అజిత్ పాషా, నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, దాసరి శ్రీను, దశరథ చావ రమేష్, రవి, సుభాను, కళ్యాణం వెంకటేశ్వరరావు, పరకాల లక్ష్మి, గాంధీ, మోహన్ రావు, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్,పాషా తదితరులు పాల్గొన్నారు.




## జమ్మూ కాశ్మీర్లో పహాల్గమ్ ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

### మండల జిపి కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో....



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26.కోటగిరి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల జీపీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో పహాల్గమ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నామ ని మండల జీపీ యూనియన్ నాయకులు తెలిపారు. జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.... కాశ్మీర్లోని ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని యూనియన్ తరపున కోరుతున్నామన్నారు. దాడిలో మరణించిన కుటుంబాల సభ్యులకు అందరికీ మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. జాతి మొత్తం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను గుర్తించి వారి సంస్థను మంట పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ జిపి పంచాయతీ సోషల్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్ సభ్యులు లింగం వసూరామ్ పోశెట్టి సాయవ్వ పోచమ్మ లింగవ్వ గ్రామపంచాయతీబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి సైకిల్ అందచేత అకోల్ కృష్ణ

బీర్కూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్26 బీర్కూర్ గ్రామమనికి చెందిన అంకోల్ కృష్ణ శనివారం రోజు ఇదే గ్రామానికి చెందిన గోపన్ పల్లి మహేష్ 9వ తరగతి చదివే నిరుపేద విద్యార్థికి సైకిల్ అందచేశారు. సైకిల్ తో పాటు వేయి రూపాయల నగదు, పెన్నులు అందచేసి చదువుకు అవసరం ఏ సహాయం అయినా చేస్తానని హామీఇచ్చారు. మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు మేకల విట్టల్, పెంద్యాల శ్రీకాంత్, రాచప్ప పటేల్, రాణం పల్లి పీరయ్య, మెక్క శివరాజ్, బీరప్ప తదితరులు ఉన్నారు.



# కందిలో బిజెపి కార్యకర్తలను కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. కంది ఇంట్రెస్ట్ లో ఉన్న జిన్నారం బీజేపీ నాయకులను ఎమ్మెల్సీ అంజిరెడ్డి శనివారం ప్రమాణసించి. 18 మంది కార్యకర్తలను, కాషన్ డిపాజిట్ కింద 60.000 రూపాయలు చెల్లించి కార్యకర్తలను విడిపించడం జరిగినది. మంచి పని చేస్తున్న వారిని జైల్లో పెట్టడం కాంగ్రెస్ వాళ్ళ పని అని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో సంగారెడ్డి బిజెపి కార్యకర్తలను అరెస్టు చేసే హక్కు ఎవరికీ ఉండరాదని ఆయన తెలిపారు తప్పు చేసిన వారిని అరెస్టు చేసి ఎల్లో పెట్టాలి గాని నేరుగా దీక్షలు చేసుకునే వారిని అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదా వరి అంజిరెడ్డి. ఉపాధ్యక్షుడు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శివ కుమార్ పాల్గొన్నారు.





# సంగారెడ్డిలో కొవ్వొత్తుల ప్రదర్శన

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. పహాల్గంలో టూరిస్టులపై ఉగ్రవాద దాడికి నిరసనగా సంగారెడ్డిలో చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులప్రదర్శన నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుంచి ఐబి వరకు కొవ్వొత్తులర్యాలీ తీయడం జరిగినది. ఈ యొక్క ర్యాలీలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్, మాట్లాడుతూ పాకిస్తాన్ వాసులు పాల్గొల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేసినటువంటి వ్యక్తులను వెంటనే ఉదయాలని నినాదాలు చేసుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి నిరసనకు అందరూ మద్దతు తెలపాలని శివాజీ యూత్ భోజన అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన సంఘం సభ్యులు ద్వారకా రవి, మరియు



యువజన సంఘం సభ్యులు బందన గౌడ్ పాల్గొన్నారు.%ం

# అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి...

**- సిపిఐ మండల కార్యదర్శి నర్రా గిరి...**

శంషాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 26, తెలంగాణ పత్రిక..ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్నదే భారత్ నినాదమని ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయం లో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని. సిపిఐ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి ధీమా వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ పహాల్ గావ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఇ దారుణానికి పాల్పడిన వారికి కుట్ర చేసిన వారికీ బయటకు లాగి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు. పహాల్గం ఉగ్రదడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.



# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

**- వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**- జగిత్యాల డీఎస్పీ రఘుచందర్**



ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్అవుట్ నోటీసులు జారీ చేయొచ్చన్నారు. అలాంటి వారి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానాలైనా సందేహాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజల భద్రత లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతియుత జీవనం గడిపేలా చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

# మొగుళ్ళ పల్లి మండల నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి ..

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షులు కాలస ప్రతాప్**




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,25(తెలంగాణ పత్రిక)జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో. ఈనెల 27న ఆదివారం రోజున జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మొట్ల పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షులు తెలిపారు. శనివారం రోజున ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ. మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలోని నిరుద్యోగ యువతీ,యువకులకు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు . ఈ జాబ్ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల వయసుగల చదువుకున్న, చదువు లేని నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని కాలస ప్రతాప్ తెలిపారు.

# ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మైనార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 26 :-జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ముస్లిం యువత కోరారు. శుక్రవారంఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక రంజాన్ పుర చౌరస్తా నుండి ప్రధాన మార్కెట్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు పాకిస్థాన్ డౌన్ డౌన్...హిందుస్థాన్ జిందా బాద్, అని చేతిలో ప్లే కార్డులు ధరించి నినాదాలు చేస్తూ శాంతియుత క్యాండిల్ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముజాబుర్ రహ్మాన్ మాట్లాడుతూ.... అమాయక ప్రజలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపడం మానవత్వానికి మాయని మచ్చని ఇది ఇస్లాం ధర్మం లో ఎక్కడ చెప్పబడ లేదని...ఇలాంటి ఉన్మాద చర్యలు మానవాళికి పెను ప్రమాదం అని ..ఇలాంటి ఘటనలకు కారకులు..వారిని పోషించుతున్న పాకిస్థాన్ కు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మృతుల



కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు సాజిద్ ,నౌషాద్, సాబీర్ , మాజీ ఎంపీటీసీ జాహేద్,నాయకులు ఎక్బాల్,మరియు సామాజిక కార్యకర్తలు రాథోడ్ అనిల్ కుమార్ ,నిమ్మల సంతోష్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం...

మఠంపల్లి, ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ వ్యవసాయమార్కెట్ నూతన కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన షేక్ నాగులమీరా ను మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, మాజీ ఎం పి టి సి మేడి సామెల్, మండల నాయకుడు అమరారపు ప్రవీణ్ శనివారం మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేశారు. ఈసందర్భంగా నాగులమీరామాట్లాడుతూ నాపై ఉన్న నమ్మకంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పగించిన భాద్యతను నెరవేరుస్తానని అన్నారు.



# వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): మండలంలోని బాగాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుకు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమం లో పిఏసిఎస్ డైరెక్టర్



సుదీర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అర్ష ప్రసాద్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి అర్ష రవితేజ, ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం కిరాణం సరుకులు కూరగాయలు పంపిణీ...

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26 లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ శ్రీ వల్లూరి శ్రీనివాసరావు కూతురు జన్మదినమును పురస్కరించుకొని నిరుపేద కుటుంబం అయినామున్సిపాలిటీ పరిధి రామాపురం లోని పత్తిపాటి బాలస్వామికి తాను సంపాదించు కొన్న ఆదాయంలో కొంత నిరుపేదలకు సహాయం చేయాలని ఆలోచన తో బియ్యము కిరాణం సరుకులు కూరగాయలు 2500 రూపాయల విలువ గల నెలకు సరిపోను పంపిణీ చేసినారు లయన్స్ క్లబ్ అనేది సేవే మార్గముగా విద్యకు వైద్యానికి నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ముందు వరుసలో ఉంటుంది దాత అయినవల్లూరి శ్రీనివాసరావు కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు ఈ కార్యక్రమానికి హాజరైన లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి బోన గిరి అంజయ్య




చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి కొప్పుల రంగారెడ్డి కీత కనకయ్య చిత్రం విశ్వనాథ్ బసవ కోటేశ్వరరావు మూలగుండ్ల వెంకట్ రెడ్డి చిలక రాజు శ్రీనివాస్ బండి బుద్ధ రెడ్డి పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

వేములవాడ,ఏప్రిల్,26, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో బ్రిడ్జి పైనా,పహాల్గాం లో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎన్కౌంటర్ చేయాలని,ఉగ్రవాద మూలాలను సైతం ధ్వంసం చేయాలని,ఈ దేశంలో వుంటూ ఉగ్రవాదులకు,ఉగ్రవాద దేశాలకు మద్దతు ఇచ్చేవారు,షెల్టర్ ఇచ్చేవారు, అక్రమ వలసదారులకు ఆశ్రయం ఇచ్చేవారిని దేశ ద్రోహులుగా ప్రకటించి కఠినంగా శిక్షించి దేశం నుండి వెల్లగొట్టాలని,ఇది ఎవడుపడితే వాడు వచ్చి అక్రమంగా ఉండడానికి ఈ దేశం ఏమి అన్నసత్రం కాదని,పహల్గాం దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సీపీఐ, ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల ద్వారా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ పార్టీ కార్యదర్శి



గాజుల.పోశెట్టి, రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల.నర్సయ్య,పెంట.మల్లయ్య,బొంబాయి.లక్ష్మన్, శ్రీనివాస్,శేఖర్,రాజన్న తదితర సీపీఐ నాయకులు, కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం....

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 26)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గల స్కూల్ గ్రౌండ్ లో ప్రతి రోజు ఉదయం చిన్న పిల్లలకు మరియు పెద్ద వారికీ యోగ ఆసనాలు, ప్రాణాయామ%శీ%, ధ్యానము,మరియు సూర్య నమస్కారాలు ఉచితంగా నేర్పించబడును. కృష్ణ హరి, సార్ ఆధ్వర్యంలో ఉచితంగా నేర్పించబడును కావున వేసవి సెలవుల్లో ఈ మీ సమయాన్ని సద్వినియోగ పరుచుకొని మరింత ఆరోగ్యం గా ఉండండి. సమయం:ఉదయం 6:00%జూవీ% నుండి 7:30 వరకు సమయం వరకు ఉచితంగా నేర్పబడును.



## నలుగురితో కలవకపోవడం.. ఒంటరిగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ల ముప్పు..



న్యూఢిల్లీ: స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసుండటం మానసిక ఆరోగ్యాన్ని చక్కగా ఉంచడంతో పాటు గుండె జబ్బులు, గుండెపోటు, టైప్ 2 డయాబెటిస్, ఇన్ఫెక్షన్ల లాంటి వ్యాధులు రాకుండా నిరోధించే అవకాశం ఉందని తాజా అధ్యయనం తేల్చింది. యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, ఫుడాన్ యూనివర్సిటీ యూకే బయో బ్యాంక్‌లోని 42 వేల మంది డాటాను విశ్లేషించిన తర్వాత ఈ వివరాలను వెల్లడించింది. నలుగురితో కలవకపోవడం, ఒంటరిగా ఉండటం వల్ల రక్తంలో ఉండే నిర్దిష్ట ప్రొటీన్లు ఇన్ఫ్లమేషన్(నొప్పి, మంట), రోగనిరోధక శక్తి ప్రతిస్పందన, ఒత్తిడి నియంత్రణ వంటి తీవ్ర అనారోగ్య పరిస్థితులను పెంపొందిస్తాయని వారు కనుగొన్నారు. ఆక్సిటోసిన్ లాంటి హార్మోన్లను ఏడీఎమ్ అనే కీలక ప్రోటీన్ నియంత్రిస్తున్నదని పరిశోధకులు గుర్తించారు. భావోద్వేగాలు, సామాజిక సంబంధాల ప్రాసెసింగ్‌కు బాధ్యత వహించే ఈ ప్రోటీన్ స్థాయిలు ఎక్కువైతే మరణ ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు.

## హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు

## ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి..

# జాగ్రత్త పడండి..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు.

ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

**కళ్ల కింద వాపులు..:** హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు.

అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.

**ఛాతిపై బరువు పెట్టినట్లు..:** రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈనొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లిచికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.

**ఎడమ వైపు నొప్పి ఉంటే..:** చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి.

ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.



## రోజూ ఒక కప్పు దానిమ్మ పండ్ల జ్యూస్‌ను తాగితే

# ఏం జరుగుతుందో తెలుసా..?

ఎరుపు రంగులో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా మనకు దానిమ్మ పండ్లు కనిపిస్తాయి. ఇవి మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కనుక దానిమ్మ పండ్లను మనం ఎప్పుడైనా తినవచ్చు.సాధారణంగా చాలా మంది కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా శస్త్ర చికిత్స జరిగినప్పుడు మాత్రమే దానిమ్మ పండ్లను తింటుంటారు. లేదా వాటి రసం తాగుతుంటారు. కానీ వాస్తవానికి ఈ పండ్లను మనం రోజూ తినాలి. అయితేఈ పండ్లను తినడం ఇష్టంలేనివారు వీటి జ్యూస్‌ను అయినా సరే రోజూ తాగవచ్చు.

రోజూ ఒక కప్పు మోతాదులో దానిమ్మ పండ్ల జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే అనేక లాభాలు ఉం టాయని వారు అంటున్నారు.

**గుండె పనితీరుకు..:** దానిమ్మ పండ్లలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు వంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే హైబీపీ నియంత్రణలోకి వస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ నుంచి విముక్తి లభిస్తుంది. అదేవిధంగా క్యాన్సర్ కణాల నాశనం అవుతాయి. క్యాన్సర్ పెరగకుండా చూసుకోవచ్చు.

**జీర్ణ వ్యవస్థకు..:** దానిమ్మ పండ్ల రసాన్ని సేవించడం వల్ల జీర్ణ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. ముఖ్యంగా విరేచనాలు తగ్గుతాయి. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇదిరోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుం ది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం దానిమ్మ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలురకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవ చ్చు. ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**చర్మం యవ్వనంగా కనిపిస్తుంది..:** దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు,విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి.వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోచర్మం యవ్వనంగా కనిపిస్తుంది.

ముఖంపైఉండే ముడతలు, మచ్చలు, కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలు తగ్గిపోతాయి. దానిమ్మ పండ్ల జ్యూస్‌నురోజూ తాగడం వల్ల మెదడు యాక్టివ్ గా మారుతుంది.

జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీంతోవయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగితేశరీరం ఇన్సులిన్‌నుమరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్‌లెవల్స్‌తగ్గుతాయి. డయాబెటిస్‌లేదా ప్రీడయాబెటిస్ ఉన్నవారికి ఇదిఎంతగానో మేలు చేస్తుంది. ఇలా దానిమ్మ పండ్ల రసాన్ని రోజూ సేవించడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# రూ.15 వేల కోసం మూడేళ్ల చాకిరీ!



రూ. 15వేల అప్పుతీర్చడం కోసం ఈబడుగు జీవులుమూడేళ్లు వెట్టి చాకిరీ చేశారు. కళ్లముందే కన్నబిడ్డలు చనిపోతే, పనిచేసే చోటికికాస్తంత దూరాన,మట్టిలో పాతేయమన్నాడు యజమాని. తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూలు జిల్లా గుంపనపల్లిలో దాసరి వీరయ్య, జ్యోతికి జరిగిందీ విషాదం.మొన్న నవంబరుతో వీరివె ట్టికి కాలంతీరి,ఈ విషయం వెలుగుచూసింది. ఇంతటి దారుణ మైన పరిస్థితు లు అనుభవించిన ఈ జంట ఇప్పుడు రోజు కూలికి వెళుతున్నారు. తమ పెద్ద బిడ్డ నాలుగేళ్ల చిన్నారిని భుజాన వేసుకుని పనికెళ్తున్న వీళ్లుతాము పడ్డ కష్టాలను ఆవేదనతో వివరిస్తున్నారు. చెంచు తెగకు చెందిన వీరయ్య, జ్యోతి చంద్య నాయక్ ముదావత్ పొలంలో మూడేళ్ల క్రితం పనికి వచ్చారు. పొలం యజమాని ద గ్గరతీసుకున్న రూ. 15వేలు అప్పుతీర్చడం కోసంఈపనికి కు దిరారు. రెండు నెలలు, రెండేళ్లు, నాలుగేళ్ల వయసున్న బిడ్డలతో పనికి వచ్చిన ఈకుటుంబం పట్ల యజమాని ఎప్పుడూ దయ చూపలేదు. తను పడ్డ కష్టాల గురించి వీరయ్య ఇలా చెబుతున్నాడు. 'చిన్న బిడ్డలిద్దరికీ జ్వరం వచ్చింది, కామెర్లు సోకాయి. ఆస్పత్రికి వెళ్దా మంటే మా చేతిలో చిల్లిగవ్వ లేదు. యజమానిని ఎన్నిసార్లు అడిగినా డబ్బు ఇవ్వలేదు. 'రేపు, మాపు' అంటూ కాలయాపన చేశాడు. చూస్తుండగానే బిడ్డలిద్దరూ మా కళ్లెదుటే చనిపోయారు. మేంపని చేస్తున్న పొలానికి కాస్తంత దూర ంలోనే ఇద్దరినీ మట్టిలో కలిపేశాం' అని వీరయ్య ఏడుస్తూ చెబు తుంటే జ్యోతి అచేతనంగా శూన్యంలోకి చూస్తూ ఉంది.

**చెప్పులతో కొట్టేవారు:** రేషన్ బియ్యం కొనుక్కునేందుకు యజమాని అనుమతి ఇచ్చేవాడు. కానీ కూరగాయలకు డబ్బులు ఇవ్వకుండా వేధించేవాడు. పాడైపోయిన,ఎండిపోయిన కూరగాయలు తీసుకొ చ్చి వాటితోనే వంట చేసుకోమనేవారు. ఈ మూడేళ్లపాటు ఒక్క జత బట్టలతోనే కాలం గడిపాను. ఎప్పుడైనా డబ్బులు కావాలని అడిగితే చెప్పులతో కొట్టేవారు. ముఖం మీద, వీపు మీద, ఎక్కడ పడితే అక్కడ అదేపనిగా బాదేవారు. ఈ అవమానాలన్నీ రూ. 15 వేలు అప్పు తీర్చేందుకే పడ్డాం' అని వీరయ్య తను పడ్డ వేదనను వివరించాడు. జ్యోతి, వీరయ్య ఈపనికి రాకముందే, జ్యోతి తల్లిద ండ్రులు ఈ పొలంలో వెట్టి చేస్తున్నారు. జ్యోతి తండ్రి చనిపోయేం తవరకు అక్కడే పనిచేశాడు. తల్లి ఇంకా అక్కడే పనిచేస్తోంది. పొలంలో మనుషులు తక్కువైన ముదావత్, వీరయ్య పనిచేస్తున్న పొలం యజమానితో ఒప్పందం చేసుకున్నాడు.

అతని దగ్గర వీరయ్య చేసిన అప్పు తీర్చేసి, అక్కడ నుండి తన పొ లానికి వీళ్లని తీసుకొచ్చాడు. ఈమొత్తం వ్యవహారం వీరయ్య, జ్యోతికి చివరివరకు తెలియదు. ముదావత్ పొలానికి వచ్చాక వీరయ్య పిచికారీ చేసే పని, జ్యోతి పత్తి తీయడం, కలుపు తీయడం చేశారు. కరెంటు సౌకర్యం లేని, ఒక్క మనిషికి సరిపోయే గదిలో ముగ్గురు పిల్లలతో ఈ జంట మూడేళ్లు గడిపింది.

విశ్రాంతి లేకుండా పనిచేశాం:ఎక్కువ పనిగంటలు చేసినా యజ మానికిఅసలు కనికరం ఉండేది కాదు. ఒళ్లు నొప్పులు, తీవ్ర అ లసటతో నిద్ర లేవడం ఆలస్యమైనా తన్ని లేపేవారు. 'ఇప్పటిదాకా పడుకుంటారా' అని నోటికొచ్చినట్లు తిట్టేవారు. కొట్టేవారు, చేతిలో ఏదిఉంటే దాంతో బాదేవారు. చాలాదయనీయ పరిస్థితులు అను భవించాం. పండక్కి ఊరు వెళ్లాలన్నా తక్కువ రోజుల సమయమే ఇచ్చేవారు' అని ఆ బాధను గుర్తు చేసుకున్నాడు వీరయ్య. వెట్టి నుండిబయటికి వచ్చిన ఈజంటని స్థానిక స్వచ్ఛంద సంస్థ కలిసింది. దానిచొరవతో ఈవిషయం మరో సంస్థ ఫౌండేషన్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ (ఎఫ్ఎస్‌డి) దృష్టికి చేరింది.

## ఎమ్మెల్యేలకు సర్వే టెన్షన్?!

చంద్రబాబు.. సీఎం మాత్రమే కాదు.. ఓసీఈఓ అని చాలా మంది చెబుతూ ఉంటారు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరి పనితీరుపై ఆరా తీస్తూనే ఉంటారు. వారి పనిలో ప్రొగ్రెస్ గురించి నిత్యం తెలుసుకుంటూనే ఉంటారు. ప్రజెంట్ ఆయన టీడీపీ ఎమ్మెల్యేల ఆరు నెలల పని తీరు ఎలా ఉందో తెలుసుకోవడంపై ఫోకస్ చేశారు. ప్రజలకు ఎంఖీూ కాల్స్ చేసి ఎమ్మెల్యేలు ఎంత వరకు అందుబాటులో ఉంటున్నారో తెలుసుకుంటున్నారు. పనితీరు బాగుంటే ఒకటి .. పర్వాలేదు అనిపిస్తే రెండు .. బాగోకపోతే మూ డు ప్రెస్ చెయ్యాలని కోరుతూ ప్రజలకు కాల్స్ వెళ్తున్నాయి.పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం నుంచి ఈ సర్వే మొదలైంది. గత ప్రభుత్వం లాగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు వార్నింగ్ ఇస్తున్నారు. నాయకులు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాబులో ఉండాల్సిందేనని అన్నారు. గతంలో టికెట్ ఇచ్చే సమయంలోనే చంద్రబాబు ఈ కాల్స్ ద్వారానే అభ్యర్థులను ఎంపిక చేశారు.

# సునీల్ పొలిటికల్ ఎంట్రీ..!?

నటుడిగా సునీల్ మళ్లీ బిజీ అయిన సంగతి తెలిసిందే. సెకెండ్ ఇన్నింగ్స్ లో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షుకల్ని అలరిస్తున్నారు. నటుడిగా సునీల్ మళ్లీ బిజీ అయిన సంగతి తెలిసిందే. సెకెండ్ ఇన్నింగ్స్ లో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షుకల్ని అలరిస్తున్నారు. ఓవైపు సీరియస్ పాత్రలు పోషిస్తూనే అవే తరహా పాత్రల్లో కామెడీని సైతం పండిస్తున్నాడు. గత ఏడాదే 11 సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చా డు. ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతోనూ అలరించాడు. రామం రాఘవం మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో మెప్పించాడు. కొత్తగా మరికొన్ని ప్రాజెక్ట్ లోనూ భాగమవుతున్నాడు. ఈ నేపథ్యంలోనే సునీల్ పొలిటికల్ ఎంట్రీ కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పాత్రలతోనూ తనదైన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నాడు. ఇంతకీ ఏంటా సినిమా? వివరాల్లోకి వెళ్లాల్సిందే. దళపతి విజయ్ కథానాయకుడిగా కోలీవుడ్ లో వినోధ్ దర్శక త్వంలో జననాయగన్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిం దే. విజయ్ రాజకీయంగా ఎంట్రీ ఇచ్చిన నేప థ్యంలో చేస్తోన్న తొలి పొలిటికల్ చిత్రమిది. వచ్చే ఎన్నికల్లో పోటీని దృష్టిలో పెట్టుకుని విజయ్ ఈ తరహా చిత్రానికి పూనుకున్నాడు. జన నాయకుడు పాత్రల్లో ప్రేక్షకుల్ని అలరించబోతున్నాడు. ఆయనతో పాటు ఇదే సినిమాలో మరికొంత మంది రాజకీయ నాయకుల పాత్రలు పోషిస్తున్నారు. వారంతాతమిళ నటులే. అయితే ఓతమిళ రాజకీయ నాయకుడి పాత్రలో నటించే అవకాశం సునీల్ కి దక్కిందిట. సినిమాలో ఆ పాత్ర చాలా కీలకమని కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. ఇది విజయ్ కి ప్రత్యర్థి పాత్ర అంటున్నారు. సునీల్ ఆహార్యం, వైట్ అండ్ వైట్ గెటప్ ఇంట్రెస్టింగ్ ఉంటుందంటున్నారు. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తేలాలి. ఇంతవరకూ ఇలాంటి పాత్ర పోషించే అవకాశం సునీల్‌కి తెలుగులో ఏ సినిమాలో రాలేదు. ఆ రకంగా కోలీవుడ్ లో సునీల్ అరుదైన ఛాన్స్ అందుకుంటున్నాడు. ఇప్పటికే తమిళ్ లో సునీల్ చాలా సినిమాలు చేసాడు. జైలర్ సినిమాతో మంచి పేరొచ్చింది. అదే ఇమేజ్ తో జననాయగన్ లోనూ ఛాన్స్ అందుకుంటున్నాడు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# రైస్ మిల్లు లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న లారీ డ్రైవర్లు...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 26) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మిల్లులలో లారీ డ్రైవర్లకు కనీస వసతులు కల్పించాలి సిపిఎం పార్టీ డిమాండ్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి సీజన్లో రైస్ మిల్లర్లకు వడ్లను తరలించే లారీ డ్రైవర్లకు వడ్లు కొనుగోలు చేసే రైస్ మిల్లు పరిసర ప్రాంతాల్లో రైస్ మిల్ యాజమాన్యం లారీ డ్రైవర్లకు విశ్రాంతి గదులు కల్పించకపోవడం వల్ల ఎండాకాలం సమయంలో అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యరీత్యా కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు, మరియు రైస్ మిల్ యాజమాన్యాలకు వడ్ల కొనుగోలు మీద ఉన్న దృష్టి లారీ డ్రైవర్ల స్థితిగతులపై దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇప్పటికైనా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తం మీద రైస్ మిల్లులో తాగునీటి వసతి, మెడికల్ వసతి, భోజన వసతి, విశ్రాంతి గది, వసతి,తదితర వసతులు ఉమ్మడి జిల్లా అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని ట్రాన్స్పోర్ట్ రంగం వడ్లు తరలించే లారీల,డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన రైస్ మిల్ యాజమాన్యాలతో చర్చలు జరిపి వారికి కనీస వసతులు ఏర్పాటు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు డిమాండ్ చేయడం జరుగుతుంది.

## కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండించలేని శాసన సభ్యురాలు రాజీనామా చేయాలి

### -భాజపా నాయకులు దొంగరి మహేందర్



పాలకుర్తి ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక)బీఇటీవల కాలంలో భారత దేశ తల మాణికమైన కాశ్మీర్ లో పహాల్గావ్ ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దారుణంగా హిందువు అని నిర్ధారించుకొని మరీ అతి కిరాతకంగా మర్మాంగాల ప్రాంతంలో కాల్చి చంపారని,ఈదుచ్చర్యను కూడా ఖండించలేని దీనస్థితిలో ఉన్న స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి . తన పదవికి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడిన ప్రతి ఒక్కరూ ఆ దేశం పట్ల వినయ విధేయతలు చాటుకొని సార్వభౌమాధికారాన్ని కాపాడుతారని కానీ మన భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం పక్కదేశాల పట్ల దేశభక్తిని చాటి ,ఈ దేశం పట్ల దేశభక్తిని నటిస్తారని, దేశ ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని ,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన విధంగా బుద్ధి చెప్తారని అన్నారు

## మండుటెండలో లక్ష్మణ చందా పారిశుద్ధ కార్మికులు





### - ఎంత ఎండలో పనిచేసిన పారిశుద్ధ కార్మికులకు నెలలు గడిచిన వేతనాలు చెల్లించని ప్రభుత్వం

లక్ష్మణ్ మండలం - జిల్లా ప్రతినిధి( సాయన్న ) ఏప్రిల్ 26-(తెలంగాణ పత్రిక) లక్ష్మణ మండలంలోని ప్రధాన కూడలి మూల మలుపు వద్ద నీటి యొక్క పైప్ లైన్ గత కొన్ని రోజులుగా చెడిపోయింది కానీ కార్మికులు ఎండలో ఎంత తవ్విన ఆ యొక్క కనెక్షన్ దొరకడం లేదని ప్రతిరోజు చెమటతో అలసిపోతూన్న ఆ యొక్క కనెక్షన్ దొరకడం లేదు ఇలాంటి సమస్యలు లక్ష్మణ్ చందాలో చాలా సంఖ్యలో ఉన్నాయి, మిషన్ భగీరథ నీటి నల్లలు కూడా ట్యాబులు లేకుండా ఇష్టం వచ్చినట్లు నీరు వృధా అవుతున్నది అలాగే కొన్ని స్థలాలలో మిషన్ భగీరథ నల్లలు వాటికవే నీరు ప్రవహిస్తూ మురికి కాలువలుగా మారుతున్నాయి, కానీ మిషన్ భగీరథ ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు, కాలం గడపడం తప్ప శాశ్వత పరిష్కారం చేస్తే లేరని గ్రామస్తులు.ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

# భూభారతిలో రికార్డులు సవరణ వెసులుబాటు

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 26:భూ భారతి చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం నల్గొండ జిల్లా, పెద్ద అడిశర్లపల్లి మండల కేంద్రంలో భూ భారతి (భూమి హక్కుల చట్టం- 2025) పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు.భూమి ఉన్న రైతులు, లేని రైతులు సైతం భూ భారతి చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టం ఇదివరకే అమల్లోకి వచ్చిందని, అయితే భూ భారతి పోర్టల్ మాత్రం జూన్ 2 నుంచి అమలులో కి రానుందని తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, ధరణి పోర్టల్ లో రికార్డులను సవరించే అవకాశం లేదని, భూ భారతి లో రికార్డులను సవరణ చేసుకోవచ్చని తెలిపారు. భూములపై జరిగిన లావాదేవీలన్నింటిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న సంబంధిత గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో అందరికీ తెలిసేలా ప్రచురించడం జరుగుతుందని చెప్పారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మోఖా మీద ఉన్న ప్రతి రైతుకు భూమీ పై హక్కు కల్పించే బాధ్యత రెవెన్యూ శాఖదని ఆమె స్పష్టం చేశారు.భూ భారతిలో తప్పు చేస్తే ఉద్యోగులను ప్రభుత్వ సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగించే అధికారం చట్టంలో ఉందని వెల్లడించారు. అందువల్ల రైతులు భూ భారతి చట్టంపై ఎలాంటి ఆపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. గతంలో సమస్య పరిష్కారం కాక పోయిన అన్యాయాలు జరిగినా భూ భారతిలో సవరించడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ అదనపు ఇంచార్జ్ కలెక్టర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ సమయంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, తహసిల్దార్ ,ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికీ పనులు కాలేదని, భూ భారతిలో అలాంటి బాధ లేదని తెలిపారు. ధరణిలో రికార్డులు లేకుంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు తహసిల్దార్ వద్దనే రికార్డులు ఉంటాయని తెలిపారు. భూ భారతిలో 80 శాతం సమస్యలను తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అవుతాయని, 10 శాతం ఆర్ డి ఓ ,10 శాతం జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించబడతాయని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగా భూదార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని, రైతులు అందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో సాధాబైనామా,పౌతి,మ్యుటేషన్ తదితర అన్నింటికీ రైతులు సమస్యలు ఎదుర్కొన్నారని, భూ భారతిలో అలాంటి ఇబ్బంది లేదని, కింది స్థాయిలో అన్యాయం జరిగితే పై స్థాయికి అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.అడిషనల్ ఎస్పీ మౌనిక మాట్లాడుతూ రైతుల భూములకు పోలీస్ తరఫున రక్షణ కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారిని నియమించడం జరిగిందని ,ఎవరైనా భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అందువలన రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అందుబాటులోకి రానుందని, అందువల్ల రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వర రావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రమౌళి, తదితరులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# పహెల్గమ్ ఉగ్ర దాడిని ఖండించండి...

### - మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు



నర్సంపేట ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రికజమ్మూ కాశ్మీర్ లోని పల్గామ పర్యటక ప్రాంతంలో జరిగిన ఉగ్ర మూకలు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మౌనం పాటించి జరిగిన ఘటనను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ వైఫల్యంతో ఈ ఘటన జరిగిందని నిగ్గు వర్గాలు హెచ్చరించిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఉండటంవల్లే ఈ ప్రమాదం జరిగిందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూంశాఖ మంత్రి రాజీనామా చేయాలని మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి అంతమొందిస్తామని బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెప్పుతూ రాజకీయ లబ్ధికే వాడుకుంటుంది తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని గతంలో జరిగిన పుల్వామా దాడి నుండి నేటి వరకు దేశంలో అనేక చోట్ల ఇలాంటి మారణ హెూమాలు జరగటమే నిదర్శనమని అన్నారు. దేశ భద్రత కోసం ఉగ్రవాదం అంతం అందించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్న బిఆర్ ఎస్ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, సీనియర్ నాయకులు రామారావు, మాజీ కౌన్సిలర్లు బండి రమేష్, మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి వాసం సాంబయ్య దేవూజు సదానందం, పెండెం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, పెరమండ్ల రవి, రావుల సతీష్, రాయరాకుల సారంగం, రచ్చ రఘు, కుంకీసా కుమార్ రుద్రారపు పైడయ్య, గుండెబోయిన కోటి, పోతరాజు బాబు గౌడ సంఘం అధ్యక్షుడు గిరిగాని సాంబయ్య నాయకులు పైసా ప్రవీణ్, తోట సదానందం గోనెల కర్ణాకర్, మద్దెల సాంబయ్య భోలే పాషా రాపోలు రాములు రాపోలు శీను, రాపోలు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గాం లో చనిపోయిన వారికి కొవ్వొత్తులతో నివాళి...

### - దొంగల్లా వచ్చి సామాన్య ప్రజలను చంపటం పిరికిపంద చర్య.మాదిగ ఐక్యవేదిక



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. మాదిగ ఐక్యవేదిక,నాయకులు మాట్లాడుతూ.జమ్మూ కాశ్మీర్లో అమాయక ప్రజలను ఉగ్రవాదులు కాల్చి చంపటాన్ని నిరసిస్తూ మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుజాతనగర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపి ప్లకార్డ్స్ తో ఉగ్రవాదం నశించాలి అని నినాదాలు చేశారు" ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ" ఉగ్రవాదులు భారతదేశంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టేందుకే ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, పాకిస్తాన్ ఉగ్రవాదులకు ధైర్యం ఉంటే భారత దేశ సైనికు ఎదురుగా వచ్చి ఢీకొనాలని ,ఆ ధైర్యం లేకనే పిరికిపందల్లా వచ్చి అమాయక ప్రజలను చంపుతున్నారని, ఈ చర్యను అందరం ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు "కేంద్రం ఈ దమనకాండ విషయంలో ఉగ్రవాదంపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ,చనిపోయిన కుటుంబాలకు పాలక ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు" కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, మండల గౌరవ అధ్యక్షురాలు కనుకుంట్ల నిర్మల, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,కోశాధికారి మురిపిటి మాధవరావు ,గౌరవ సలహాదారులు మురిపిటి రాములు ,బుడగ జంగాల జిల్లా నాయకులు ఐక్యవేదిక గౌరవ సలహాదారులు సిరిగిరి మురళి, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మండల నాయకులు గుండేటి రాములు, కాకటి నరసింహారావు, గుండేటి నాగరాజు, మురిపిటి ముతేష్ ,వేల్పుల రాజు ,మంద చంటి, దంసలపూడి గాంధీ ,కుక్కముడి ప్రసాద్ ,దంసలపూడి పవన్ ,తోకల వెంకటేశ్వర్లు, కత్తి నరసింహారావు, కత్తి కృష్ణ ,చారి బాబు ,కత్తి మనోజ్, కేసు పాక శ్రీను, కాకటి సుందరం, కేసు పాక పుల్లయ్య ,నిఖిల్ ,కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి, బాయమ్మ ,సరోజిని ,అమృత, వెంకటమ్మ, భవాని ,కోటేశ్వరి ,ఉమా, రాధ ,సంతోషం, కృష్ణవేణి, మెరిసి, అంజమ్మ ,అరుణ ,రాజ్యలక్ష్మి, రేణుక, సీతారాములు, లక్ష్మి ,దుర్గ, అలివేలు, మరియమ్మ, దివ్య, లత, ఆరోగ్యం ,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గమ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైనది

### - రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల.




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గమ్ ప్రాంతంలో పర్యటిస్తున్న భారత టూరిస్టులపై పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమైనదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్, లో శుక్రవారం రాత్రి,నిరసన ర్యాలీ, బాధితుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీలి నిర్వహించారు. వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ పహాల్గమ్ లో పర్యాటకులపై,ఉగ్రవాదుల అమానుష దాడి పాశవిక ఘటనలి అన్నారు. దేశంలో,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దాడులను ప్రోత్సహిస్తున్నవారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దాడులకు నిరసనగా యావత్ భారత ప్రజలు నినదించాలని, మృతి చెందిన వారికి ఆత్మలకు శాంతి చేకూరేలా ప్రార్ధనలు చేయాలనీ,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులూ ఎస్ ఏ, జలీల్, బాలినేని నాగేశ్వరరావు, సాదం రామకృష్ణ, బద్ది కిషోర్, కాల్వ భాస్కర్ రావు, పైడిపల్లి మహేష్, వై,వెంకటేశ్వర్లు, దేవీలాల్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఎస్.కె.చాంద్ పాషా, బండి నాగరాజు, గణేష్, సుమన్ నాయక్, రాములు నాయక్, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, సందు ప్రభాకర్, కాపా శ్రీను, చౌగాని పాపారావు, అబ్దుల్, భూక్యా గిరి ప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, బాలు, అజిత్, రాంబాబు, సతీష్, తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణ "పథకాలు" దేశానికే ఆదర్శం...

## కొలనుపాకలో మేరా భారత్ మహాన్ సినిమా షూటింగ్ ప్రారంభం...



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26 యాదాద్రి భువనగిరి జిల్లాఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జైన మందిరంలో మేరా భారత్ మహాన్ సినిమా షూటింగ్ శనివారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా దర్శకుడు టి.రాము మాట్లాడుతూ మనీష్ గౌర్ హాలీవుడ్ సమర్పణలో ఈ చిత్రం నిర్మిస్తున్నామని తెలిపారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సోమేశ్వర ఆలయం, శ్రీ అన్నపూర్ణేశ్వర విశ్వేశ్వర స్వామి ఆలయం, లతో పాటు కొలనుపాక పరిసర ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించామని చెప్పారు.ఈ సినిమాలో నటినటులు,ప్రదాన పాత్ర దారులుగా డప్పు శ్రీనివాస్,రేవుతారామే,రోజారాణి,సుందరమ్మ,రామశర్మ,శేషుకుమారి.సురభి జ్యన్,శ్రీ సురభివీణ,సురభి ప్రియాంక పాత్రలలో ఉన్నారని తెలిపారు.సంగీతం అనిల్ కుమార్,కెమెరా మెన్ సర్వేపల్లి వెంకన్న,మేకప్ రఘు,కోడైరక్టర్. ఎన్ బ్రహ్మఖి రావు,ప్లేబాక్ సింగర్ లావణ్య,కోట లావణ్య,నిర్మాత తి.సంధ్య, మనీషి గౌర్,కథ,స్ర్కీన్ ప్లే, మాటలు,పాటలు,దర్శకత్వం టి.రాము అని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అబ్బాపూర్ డీలర్



-%అ% అంత్యక్రియలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి ఎప్రిల్ 26(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ వాస్తవ్యులు గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెవుల రవింధర్ తండ్రి చెవుల రాజలింగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా శనివారం నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారుఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ చెవుల రాజలింగయ్య మరణం చాలా బాధకరమని సంతాపం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### - అభివృద్ధి - ప్రజాసంక్షేమానికి, రేవంత్ సర్కార్ పెద్దపీట
### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గడచిన ఏడాదిన్నర కాలంలోనే అమలు అవుతున్న ప్రజారంజక, పలు సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తున్నాయి..

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక)మిగులు బడ్జెట్ తో 2014 లో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం గత మాజీ సీఎం కే.సి.ఆర్ పదేండ్ల బి.ఆర్.ఎస్. పాలనలో అప్పుల రాష్ట్రంగా మారిన విషయం విదితమే. గత 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల సందర్భంగా కాంగ్రెసు పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలను చేర్చి రాష్ట్ర ప్రజలకు నాటి పి.సి.సి అధ్యక్షులు, నేటి సి.యం రేవంత్ రెడ్డి హామి ఇచ్చిన నేపథ్యం. బి.ఆర్.ఎస్ ఓటమి పాలు కావడం కాంగ్రెసు పార్టీ అధికారాన్ని చేపట్టడం అధిష్టానం సి.యం.గా రేవంత్ రెడ్డిని ఎంపిక చేయడం అధికారాన్ని చేపట్టిన రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గం ప్రజాపాలనపై దృష్టి సారించి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సుపరిపాలన దిషగా అడుగులు వేయడం తెలంగాణలో అమలుఅవుతున్న ప్రజారంజక పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని పలు రాష్ట్రాల చూపు తెలంగాణ రాష్ట్రం వైపేనని రాజకీయ విశ్లేషకులు, ప్రజాస్వామిక వాసులు అభిప్రాయ పడుతున్నారు. తెలంగాణ ఆడపడచులకు రాష్ట్రంలో ఉచిత బస్ సౌకర్యం ఆర్. టి. సి ద్వారా కల్పిస్తుంది. దీంతో సంవత్సారానికి ఆర్.టి.సి.కి ప్రభుత్వం చెల్లిస్తుంది. గృహ అవసరాల నిమిత్తం 200 యూనిట్ల వరకు ఉచిత పథకం అమలు చేసింది. గతంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్య నిమిత్తం 5 లక్షలు ఉన్న పథకాన్ని 10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏకకాలంలో రాష్ట్రంలోని రైతులందరికి 2లక్షల బ్యాంకు ఋణాలను మాఫీచేసి రైతు నేస్తంగా మారింది. రైతు భరోసా పథకాన్ని ఎకరాకి 12వేల చొప్పున అందించింది. భూమి లేని నిరుపేదలకు సంవత్సారానికి 12 వేలు అభయ హస్తం ద్వారా అందించడమే కాకుండా, దీపం పథకం క్రింద గ్యాస్ సిలిండర్ 5 వందలకే అందిస్తుంది. మహిళలకు కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాశక్తి పథకం క్రింద స్వయం సంవృద్ధిని సాధించుటకు గాను మహిళలకు మహిళా సంఘాల ద్వారా ఋణాలను అందించేందుకు ముందడుగు వేసింది. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలను అందించుటకు గాను మొదటి దఫా నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేసింది. గత పదేండ్ల నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందిస్తుంది. ఈ హామీలే కాకుండా నూతనంగా రాజీవ్ యువ వికాస పథకం పేరుతో నిరుద్యోగ యువతకు 50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఋణాలను అందించాలన్న లక్ష్యంతో ముందుకు నిధులను సైతం మంజూరు చేసింది. గడిచిన 16 నెలల్లోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. రైతులు పండించిన సన్న వడ్లకు ఒక కింటాకి 5 వందల రూపాయలను బోనస్ గా ఇస్తుంది. విద్యకు ప్రాధాన్యతనిస్తూ సాంఘీక సంక్షేమ గురుకులాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి సన్న బియ్యంతో భోజనం కల్పించడంతో పాటు, రాష్ట్రంలోని 60 నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఒక్కో నియోజకవర్గానికి ఇంటర్ నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి 2 వందల కోట్లను కేటాయించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించుటకుగాను సి.ఎం.ఆర్. ఎఫ్ ద్వారా నిధులను మంజూరు చేయడం, నిరుపేదలకు వైద్యం కోసం అడ్వాన్స్ డ్ గా చెక్కులను అందిస్తూ కార్పొరేటు వైద్యానికి పెద్దపీట వేస్తుంది. హైదరాబాద్ నగరాన్ని ఐటీ హబ్ గా మార్చడానికి ప్రపంచానికే భాగ్యనగరం ఆదర్శంగా నిలపాలనే తపనతో విదేశీ పర్యటనలు చేస్తూ సి.యం రేవంత్ పెట్టుబడులను ఆకర్షించే పనిలో సఫలీకృతులు అవుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని పథకాల అమలే కాకుండా రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు నెలకు 6 కిలోల సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం చారిత్రాత్మక ఘట్టం అని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నూతన విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్రాన్ని ఒప్పించి భూసేకరణకు శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ లో మెట్రో రైల్ పొడగింపు, మరియు ఔటర్, ఇన్నర్ రింగు రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు సాగుతుంది. సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో పాటు, హైదరాబాద్ లో మూసి నదిని ప్రక్షాలణ చేసి శుభ్రంచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భాగ్యనగరంలోని భూములను, చెరువులను రక్షించుటకుగాను "హైడ్రా" ను ఏర్పాటు చేసి భూకబ్జాదారుల గుండెల్లో గుబులు పుట్టించి సెంటు భూమిని వదలకుండా అక్రమంగా నిర్మించిన అతి పెద్ద భవనాలను సైతం నేలమట్టం చేసి చరిత్ర సృష్టించిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కింది.

### బి.సి కులగణన చారిత్రాత్మకం....

జనాభాలో సగానికిపైగా ఉన్న బలహీన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్రంలో కులగణనకు రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టి బీసి కులాల లెక్క తెల్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. బి.సి బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపడం పట్ల రాష్ట్రంలోని బి.సి కులాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఎస్.సి వర్గీకరణ....

బి.సి కులగణనే కాకుండా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎస్.సి వర్గీకరణ చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా అసెంబ్లిలో ప్రవేశపెట్టి ఆమోదించడం మాదిగ జాతి పట్ల తమకు ఉన్న గౌరవాన్ని చాటి చెప్పిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్ల కే.సి.ఆర్. పాలనలో ఎం.ఎల్. ఏ లు, మంత్రులు సైతం సి.యం.ను కలువడం ఉండేది కాదు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే హక్కును కాలరాసిందు కే.సి.ఆర్. అనే ఆరోపణలు వున్నాయి. కానీ రేవంత్ ప్రభుత్వంలో నిత్యం సమస్యలపై స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కల్గింది.ధర్నాచౌక్ ఎత్తివేసి ప్రజాపాలన అందిస్తానని చెప్పడం సి.యం. రేవంత్ ను ప్రజాస్వామిక నాదులు సైతం పోగడ్తలతో ముంచేయడం గతంలో ఎన్నడూ జరిగింది కాదు.

### తెలంగాణ భూ భారతి చట్టం, భూ పాలనలో ఒక పెద్ద సంస్కరణ....

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భూ భారతి (హక్కుల రికార్డు) చట్టం, 2025 ద్వారా భూ పరిపాలనలో ఒక మైలురాయి సంస్కరణను ప్రవేశపెట్టింది. ఈ చట్టం మునుపటి ధరణి పోర్టల్ వ్యవస్థ నుండి తలెత్తిన విస్తృతమైన ఫిర్యాదులను పరిష్కరించడానికి, లొసుగులను సరిచేయడానికి ప్రయత్నిస్తుంది . వికేంద్రీకరణ, పౌరుల భాగస్వామ్యంపై దృష్టి సారించడం ద్వారా, భూ భారతి చట్టం మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా , సమగ్రంగా భూ పరిపాలన చట్రాన్ని రూపొందించడానికి రూపొందించబడింది. 2020 లో ప్రవేశపెట్టబడిన ధరణి పోర్టల్ , భూమి లావాదేవీలకు ఒక ఏకైక పరిష్కారంగా ఊహించబడింది, భూమి రికార్డులను ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలతో అనుసంధానించింది. అయితే, దీని అమలు అనేక కీలకమైన లోపాలను వెల్లడించింది , ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది భూ యజమానులు ఇబ్బందుల్లో పడ్డారు. భూ భారతిలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్‌ను పొందుపరిచారు. ప్రజాపాలనను ఇలాగే కొనసాగాలని కోరుకుందాం.



వ్యాసకర్త - సోమిడి అంజన్ రావు
(సీనియర్ జర్నలిస్ట్)

# వేసవిలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా, ప్రత్యేక బృందాలు ఏర్పాటు

### -ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
### -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

తెలంగాణ పత్రిక, నల్లగొండ ఏప్రిల్ 26:జిల్లా ప్రజలు వేసవికాలంలో దొంగతనాల ను అరికట్టేందుకు ముందస్తు చర్యలు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...మీ ఇంటి పరిసరాల్లో,కాలనీల్లో , ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం.అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి,వెంటనే తగు సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి అందించాలి.వేసవి కాలం సెలవులు ప్రారంభం అయినవి పెళ్లి ముహుర్తాలు,వేసవి కాలం స్నేహితుల తో ఫ్యామిలీ మెంబర్స్ అంతా టూర్ ప్లాన్ చేస్తూ ఉంటారు. ఇదే అదునుగా దొంగతనాలకు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు.మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబ%శీ%ధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు.ఇంటి బయట, డాబాల పైన పడుకునేవారు తమరి మెడలో నగలని జాగ్రత్తగా పెట్టుకోండి , ఇంటిలో బంగారు ఆభరణాలు ఉంచకండి.బసుల్లో ప్రయాణాలలో మీ బ్యాగ్ను మీ పైన ఉంచుకొని గట్టిగపట్టుకొని వెంట అంటిపెట్టుకోండి, గుర్తు తెలియని వ్యక్తులు తిను బండరాలు, కూల్డ్రింక్స్ లాంటివి ఇస్తే తినకండి తీసుకోకండి.మీరు ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు బంగారం ఆభరణాలు పెట్టకండి వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం.బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద ఇంట్లో పెట్టి వెళ్లవద్దు.వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిది.ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి గేటు బయట గొళ్ళెం పెట్టకండి.ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి.ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి.బయట గేటుకు లోపల నుంచి తాళం వేయండి.బయటకు వెళ్ళేపుడు ఇంట్లో బయట లైట్ వేసి ఉంచండి.పేపర్ బాయ్,పాలు పోసే వాళ్లకు రావద్దని చెప్పండి.నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించుకోండి.మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి.ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలి.బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త. వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది.మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది, భద్రత ఎక్కువగా ఉంటుంది.మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని డివిఆర్ రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలి. మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది.మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయకండి.మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.



## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన కామ్రేడ్ ఎస్.కె. సాబీర్ పాషా



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో నూతనంగా ఏర్పాటు అయినా కొత్తగూడెం కార్పొరేషన్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరి కొంతకాలం పని కల్పించాలి.మునిసిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ ( ఎం ఈ పిఎంఏ ) ద్వారా యువతకు, పేదలకు పనిని కల్పించాలి.కొత్తగూడెం పాల్వంచ పట్టణాలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు సుజాతనగర్,నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం లక్ష్మీదేవి పల్లి,మంగపేట, నరసింహ సాగర్ గ్రామపంచాయతీలను కలుపుతూ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులను తక్షణమే చెల్లించాలి.పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చేయడం కోసం ఉద్యోగ ఉపాధి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన గ్రామాలలో నిధులు మంజూరు చేసి ఉపాధి కల్పించాలి. ఉపాధి హామీ కూలీలతో కలిసి పలు సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేపే చలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు

### - హెచ్బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో కార్యకర్తల సమావేశం
### - కరిపే ప్రవీణ్ వంజరి ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ,
### - ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో 100 మంది కార్యకర్తలకు కుర్తాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ రంగు కుర్తాలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ ప్రవీణ్ ని అభినందిస్తూ, రేపటి చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.






# పన్నుల వసూలు ప్రక్రియ త్వరి తగిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు ఆదేశాలు






నిర్మల్ జిల్లా – ప్రతినిధి( సాయన్న )ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజున పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ అధికారులతో పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ, వేసవి క్యాంపుల నిర్వహణ, తదితర అంశాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పన్నుల వసూలు, రావాల్సిన బకాయిల వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి పన్నులు చెల్లించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న వేసవి శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని, ఆమోదం పొందిన దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి






### - శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు

నిర్మల్ జిల్లా– ప్రతినిధి( సాయన్న) ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక)శుక్రవారం రాత్రిహఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో లబ్ధిదారుల జాబితాలో అర్హులను గుర్తించాలన్నారు. నియోజక వర్గాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మామడ మండలం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ –మామడ మండలం–రిపోర్టర్–ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) మామడ మండలంలోని కమల్ కోట్ గ్రామంలో మామడ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ సిఈవో గంగారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు దళారి చేతిలో మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు వీరితో పాటు గ్రామ నాయకులు . మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి నరేందర్ రెడ్డి గంగం మల్లేష్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# రెండు కోట్ల 66 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు





### - శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
### - మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) శనివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు రెండు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,60 లక్షలతో బీటీ రోడ్డు కార్పెటింగ్, బీరప్పగడ్డ నుండి మల్లాపూర్ ఇండస్ట్రీ, మనిక్ చంద్ వరకు. 35 లక్షలతో, వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులు. 30 లక్షలతో, బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు. 45 లక్షలతో గుల్ మోహర్ గార్డెన్స్ జి బ్లాక్ వద్ద బాక్స్ డ్రైన్ పెండింగ్ పనులు. 45 లక్షలతో సింగం చెరువు తండా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు. శంకుస్థాపన కార్యక్రమంలో జిహెచ్ఎంసి , కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డి ఈ రూపా ఏ ఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు స్థానిక కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం-శ్రీరాంపూర్ లో కొవ్వొత్తులతో అశ్రు నివాళి

మల్లాపూర్ ఏప్రిల్ 26 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని సంగం శ్రీరాంపూర్ గ్రామంలో కాశ్మీర్ లో పహాల్గామ్ వద్ద జరిగిన భయానక ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ అమాయక పర్యటకులపై జరిగిన ఈ దారుణ చర్యలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది బాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద కొవ్వత్తులతో ఘన నివాళిలు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు మరియు యువత పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిర్మల్ జిల్లా– జిల్లా ప్రతినిధి –( సాయన్న )ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)లక్ష్మణ్ చందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్,ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దళారి చేతిలో మోసపోకుండా ప్రతి ఒక రైతు ప్రభుత్వ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న నాయకులు తాజా మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ గంగాధర్ గౌడ్ తాజా మాజీ ఎంపీటీసీ గణేష్ ప్రతాప్ రెడ్డి మల్లేష్ రవి రమేష్ ఐకేపీ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# తండ్రికి బైక్ గిఫ్ట్ కొని తీసుకెళ్తూ కూతురు మృతి




మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక) తన జీతంతో తండ్రికి బుల్లెట్ బండి కొని బహుమతిగా తీసుకెళ్తూ రోడ్డు ప్రమాదంలో కూతురు మృతి చెందిన సంఘటన ఆకుపాముల సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మునగాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం తుందూరి గ్రామానికి చెందిన చేదే యశస్విని (24) హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తూ తన జీతంతో తండ్రికి బుల్లెట్ బండి గిఫ్ట్ గా కొనుగోలు చేసి తన స్నేహితుడు బద్దు కొండ అచ్యుతా కుమార్ సహాయంతో హైద్రాబాద్ నుంచి తన స్వగ్రామానికి వెళ్తుండగా మునగాల మండలం ఆకుపాముల సమీపంలో రోడ్డు పై



పడి ఉన్న గేదె కు బుల్లెట్ బండి తగలగా యశస్విని ఒక్కసారిగా కిందపడిపోవడంతో వెనకనుంచి వస్తున్న లారీ మృతురాలి తలమీదనుంచి వెళ్లడం జరిగింది. మృతురాలి బాబాయ్ చా సురేష్ పిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్లు మునగాల ఎఎస్ఐ దార వెంకటరత్నం తెలిపారు. మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి పంచనామ నిర్వహించి డెడ్ బాడీ కుటుంబసభ్యులకు అందించారు.

# వేసవిలో ప్రజలు జాగ్రత్త వహించాలి...

### - సిఐ రామకృష్ణ రెడ్డి



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక)వేసవిలో రైతులు పశువులను మేతకు వదలడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో పశువులు రోడ్డు మీదకు రావడం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయన్నారు. రైతులు ఎవరి గేదెలను వారు మేపుకోవాలని సూచించారు. సాగర్ కెనాల్ వెంట ఉన్న రైతులు తమ వ్యవసాయ మోటర్లు, పొలాల్లో బావుల దగ్గర ఉన్న మోటార్లను వ్యవసాయ పనిముట్లను జాగ్రత్త పరచుకోవాలని, రైతుల పొలాలు పూర్తైన వెంటనే మోటార్లు, వైర్లను తీసుకొని ఇంటి దగ్గర జాగ్రత్త పరుచుకోవాలన్నారు, లేనిచో వాటిని దొంగలు దొంగలించే అవకాశం కలదు. వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫార్మర్లు వైర్లు ప్రమాదవశాత్తు గాలి దుమారంకు తెగి పశు వులకు, మరేదైనా జీవాలకు తగిలి మరణించే అవకాశం కలదు. కనుక వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫార్మర్లు బందు చేయవలెనని తెలిపారు. వేసవిలో యాత్రలకు, ఊర్లకు వెళ్ళే వాళ్ళు మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురికావద్దన్నారు. చిన్న పిల్లలు ఈతకు వెళ్ళడంలో ప్రమాదాలు జరుగుతుంటాయని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సిఐ సూచించారు..

# ఉగ్ర దాడికి నిరసనగా పాకిస్తాన్ పై యుద్ధనికి సిద్ధం

### - గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు డాక్టర్ గౌటే గణేష్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26పహాల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ శివసేన పార్టీ తరుపున శుక్రవారం రోజున కాచిగూడ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి పాకిస్తాన్ జండాను దగ్ధం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను అత్యంత దారుణంగా చంపడం దుర్మార్గమైన చర్య భారతదేశంలో టెర్రరిజానికి తావు లేదు పాకిస్తాన్ చేసిన ఉగ్రవాద దాడిని శివసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము మన భారతదేశం పాకిస్తాన్ పై యుద్ధం చేసి పాకిస్తాన్ అక్రమించుకోవాలి భారతీయుల రక్షణకు ప్రతి ఒక్కరం ఐక్యమత్యంతో ఉండాలని శివసేన పార్టీ పిలుపునిచ్చారు ఈ




కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బాత రాజు వెంకటేష్ రాష్ట్ర ప్రధన కార్యదర్శిలు ఏ సుదర్శన్ పూస శ్రీనివాస్ గ్రేటర్ హైదరాబాదు శివసేన అధ్యక్షులు డాక్టర్ గౌట్ గణేష్ ఉపాధ్యక్షులు వంశీదర్ అదికార ప్రతినిధి మహేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి వికాస్ సింగ్ ఠాకూర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి సేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ మైనర్ డ్రైవింగ్'లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ సెంటర్'ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ





### - తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక: వనపర్తి ట్రాఫిక్ పోలీస్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్'లో పట్టుబడిన వారికీ కౌన్సిలింగ్ డ్రంక అండ్ డ్రైవ్ మైనర్ డ్రైవింగ్ చేసే పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, అటువంటి వారి మీద చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ ఆవరణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్'ను ప్రారంభించిన వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ మైనర్ డ్రైవింగ్'లో పట్టుబడ్డ మైనర్లకు, వారి తల్లదండ్రులకు ప్రతి శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని అన్నారు. కౌన్సిలింగ్ ద్వారా వారి ప్రవర్తనను మార్చుకోవడానికి, తిరిగి బాధ్యత గల పౌరులుగా మారే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. మైనర్లు బైకు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు శిక్షలు కఠినంగా ఉంటాయని లైసెన్స్'లు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఇకముందు మైనర్ డ్రైవింగ్ చేస్తూ కట్టుబడితే మైనను, తల్లిదండ్రులు లేదా యజమానిని మోటార్ వాహనాల చట్టం 2019 ప్రకారం 199 ఏ ప్రకారం సంబంధిత కోట్ల హాజరు పరచబడును వాహన యజమానికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 25వేల జరిమానా వరకు విధించబడతారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు సిబ్బంది, ఉన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం..

**- భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం చూపుతాం**
**- సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూభారతి పోర్టల్**
**- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26రైతాంగానికి భరోసా నిస్తూ,భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ భూభారతి అవగాహన సదస్సులో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని దానికి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు లేకుండా చూస్తారన్నారు.ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు, ఇతర నిపుణులతో చర్చించి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా రూపొందించిందన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా, కష్టాలను తీర్చేలా ప్రభుత్వం భూ హక్కుల చట్టం భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు.భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు భూ సమస్యల పరిష్కారానికి అపీల్ వ్యవస్థ ను భూభారతి చట్టం లో పొందుపరిచారన్నారు.భూ సమస్యల పరిష్కారానికి వీలుగా తహసిల్దార్ స్థాయి నుంచి సీసీఎల్ఏ వరకు భూ సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా సెక్షన్ల వారీగా భూభారతి చట్టాన్ని రైతులకు క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు.గ్రామాలలో అవగాహన లేని రైతులకు భూభారతి చట్టం తో అవగాహన కల్పించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.ఇకపై గ్రామ, మండల ,జిల్లా స్థాయిలో భూ సమస్య లేదు అని ప్రకటించే వరకు జిల్లా యంత్రాంగం జవాబుదారీతనం తో, పారదర్శకంగా పనిచేస్తుందన్నారు.భూభారతి భూ సమస్య పరిష్కారానికి మంచి చట్టం అని,రెవెన్యూ అధికారులకు కూడా భూభారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం సులభతరంగా న్యాయబద్ధంగా ఉందన్నారు.ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా రెండుఅంచెలు అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కార మవుతాయన్నారు.భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా తగిన న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి , సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ లో చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ డివిజన్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు రూపొందించిన పోస్టర్ ను ముఖ్య అతిథి గా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం...



రాయికల్ ఏప్రిల్ 26(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న కొడిమ్యాల రిచిత అనే విద్యార్థిని కి ఇదే పాఠశాల లో 2002- 03 పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు తన విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామన్నారు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఈ విద్యార్థికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేస్తు మానవత్వాన్ని చాటుకుంటున్నారు.అలాగే ఆ విద్యార్థి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. తన తోటి పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం చేయడంతో రిచిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఐ సుదీర్ రావు మరియు మున్సిపల్ కమిషనర్ మనోహర్ చేతుల మీదుగా నగదుని అందజేశారు.పాఠశాలప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ పిల్లలకు ఆశీర్వచనాలు ఇచ్చి వాళ్ళు జీవితం లో రాణించాలని ఆకాంక్షిస్తూ వచ్చిన అతిథులను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,షారు , రజిత ,సంజన , ఇందుజా,మమత ,ప్రత్యూష,అపర్ణ , మనీషా, స్రవంతి ,మమత, రాజ్యలక్ష్మి, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రైతులకు మేలు...

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**




ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మరియు జగిత్యాల రూరల్ మండలం లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు భూ భారతి చట్టం ద్వా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూదార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్ అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మళ్లీ కేసీఆర్ నే కోరుకుంటున్నారు...



**- బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ.**

సదాశివపేట, ఏప్రిల్ 26, (తెలంగాణ పత్రిక) 6వ వార్డు ఇన్చార్జ్ నాగుల విజయ్ కుమార్సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలో శనివారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసుకుపోయారన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు మళ్ళీ కేసీఆర్ నే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి పట్టణ ప్రధాన కార్యదర్శి నాసిర్, బిఆర్ఎస్ నాయకులు మంబి గారి ఆంజనేయులు, గంజి రమేష్, శ్రీశైలం, బాలు, జగదీశ్వర్, సంగమేశ్వర్, నాగరాజు,రాజు, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'మేడే'ను జరుపుదాం

**- వాడవాడలా 'మేడే' జెండా ఎగరాలి**
**- అమానవీయ ఉగ్రదాడి కాండిద్దాం**
**- కేంద్రం ఏనిర్ణయం స్వాగతిస్తుంది**
**- మండలాల కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**







కొత్తగూడెం టౌన్ ఏప్రిల్26( తెలంగాణ పత్రిక) కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తూ కార్పొరేట్ జపం వల్లిస్తున్న కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వాన్ని తట్టిలేపేవిధంగా మేడే ఉత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి కమ్మవారి కల్యాణమండపంలో జరిగిన కొత్తగూడెం టౌన్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సిపిఐ కౌన్సిల్ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పాలకులెవరైనా కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగుల హక్కులను వాడా పారిశ్రామిక, కార్పొరేట్ల కోసం నిర్వీర్యం చేస్తున్నారని, దేశ సంపదను సృష్టిస్తున్న కర్మవర్గ చట్టాల అమలు కోసం ఎర్ర జెండాను చేతబట్టుకొని పోరాడాలన్నారు, ఐక్య పోరాటాలే సమస్యలకు పరిస్కారం మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ అల్లర్లకు తెరలేపుతోందని, మందబలంతో అడ్డగోలు చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జగిరినా ఉగ్రదాడి అమానవీయమని, దీని ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న సిపిఐ స్వాగతిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో, బస్తీలో, కార్మిక క్షేత్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మండలాల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరాస్వామి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, మాతంగి లింగయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా..

**- కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26 శనివారం రోజున ఆలేరు పట్టణంలో ఈ నెల 28న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న జరిగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వెంటనే ప్రజల వ్యక్తిగత సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆలేరు పట్టణంలో అనేక సమస్యలు పరిష్కారం కాకర పోవడం వలన అభివృద్ధి కొంటుపడిందని ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని అదేవిధంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఆలేరు పెద్దవాళ్ళు బ్రిడ్జిని వెడల్పు చేయాలని ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఐక్యంగా కదిరి 28 తారీకు రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు లిమహా ధర్నాకు ముందు భువనగిరి సిపిఎం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారులిఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ నాయకులు మొరిగాడి రమేష్ చెన్న రాజేష్ ఘనగాని మల్లేష్ మోరీగాడి స్వరూప రచ్చ వజ్రమ్మ దుడక గణేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# చిల్కానగర్ డివిజన్లో సుమారు 50 లక్షల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**- ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన అదేవిధంగా కుమ్మరి గ్రేవియార్డు ప్రారంభోత్సవము చేయడం జరిగింది, డివిజన్లో ఇప్పటివరకు సుమారు 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ప్రణాళిక బద్దంగా ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి ఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు , సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుమ్మరి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గరిడేపల్లి,ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలోని నవచైతన్య ఉన్నత పాఠశాలలో 2005- 06 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.అప్పటి ఉపాధ్యాయులు కోనుగంటి వీరారెడ్డి,దేవులపల్లి వెంకట చారి ని ఘనంగా సన్మానించారు.అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు.చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో,ప్రైవేటు రంగాల్లో,రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు.విద్యార్థిని,విద్యార్థులు ఒకచోట చేరిన ఆనాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంతో ఉత్సాహంగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేసి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెవుల వీరబాబు, బోలిశెట్టి వీరబాబు,పోలిశెట్టి వినయ్,మహమ్మద్ రహీంపాషా,శాసనలా రవీందర్,పష్య ప్రవీణ్ రెడ్డి, కీసరి నరేష్,కుసుమ రాజశేఖర్ రెడ్డి,రావుల విజయ్,రావుల సతీష్, వీరశేఖర్,గోళ్ల నాగరాజు, సిద్దల పుల్లయ్య,రెడబోతు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నా

# హెూలీ గాస్పల్ సొసైటీ నేతృత్వంలో ప్రజల ఆరోగ్య అవగాహన సదస్సు



–ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు

నేలకొండపల్లి తెలంగాణ పత్రిక ప్రతినిధినేలకొండపల్లి మండలం, అంబేద్కర్ నగర్ లో హెూలీ గాస్పల్ సొసైటీ నేతృత్వంలో గ్రామ ప్రజలలో ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ( ఎం.ఆర్.పి.ఎస్) రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు, వైద్యులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరమైన అలవాట్లు కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు, గుట్కా కైనీలకు, దూరంగా ఉండాలని ఉద్ఘాటించారు. అలాగే, ఈ సమ్మర్ లో ఎండ వేడిమి కి జాగ్రత్తగా ఉండాలని, తాజా పండ్లు కూరగాయలు, ఆకుకూరలు, ఎక్కువ నీరు తీసుకోవాలని సూచించారు. అలాగే, అంటు వ్యాధులు ప్రబలకుండా,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, అలాగే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేదలకు, ఉచితంగా మందులు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, జిల్లపల్లి నాగేశ్వరరావు, సత్యపాల్, నరేష్ పాల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా..

**-కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26 శనివారం రోజున ఆలేరు పట్టణంలో ఈ నెల 28న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న జరిగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వెంటనే ప్రజల వ్యక్తిగత సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆలేరు పట్టణంలో అనేక సమస్యలు పరిష్కారం కాకర పోవడం వలన అభివృద్ధి కొంటుపడిందని ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని అదేవిధంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఆలేరు పెద్దవాళ్లు బ్రిడ్జిని వెడల్పు చేయాలని ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఐక్యంగా కదిరి 28 తారీకు రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు లిమహా ధర్నాకు ముందు భువనగిరి సిపిఎం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారులిఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ నాయకులు మొరిగాడి రమేష్ చెన్న రాజేష్ ఘనగాని మల్లేష్ మోరీగాడి స్వరూప రచ్చ వజ్రమ్మ దుడక గణేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ సభను విజయవంతం చేయండి

**- సోషల్ మీడియా నాయకులు బైకరి పర్శరాములు.**



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్26(తెలంగాణ పత్రిక):నేడు వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని శనివారం బిఆర్ యస్ దుబ్బాక సోషల్ మీడియా నాయకులు బైకరి పర్శరాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు కేసీఆర్ కోసం ఎదురు చూస్తున్నారని ఈ సభ తర్వాత రాష్ట్ర రాజకీయాలలో అనేక మార్పులు వస్తాయన్నారు.ఈ సభ కోసం ప్రతి పల్లెలో, ప్రజలలో చర్చ జరుగుతుందన్నారు.రజతోత్సవ సభకి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి పల్లె నుండి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు



**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మరియు జగిత్యాల రూరల్ మండలం లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు.భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూదార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్ అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు : కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 26ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి(ఆర్.ఓ.ఆర్.) చట్టం పై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ నెల 28 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని,ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి,ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని,అధికారులకు సహకరించాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఆన్యువల్ డే వేడుకలు



కొండపాక, ఏప్రిల్ 26,(తెలంగాణ పత్రిక):కొండపాక మండలం దుద్దెడ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే, ఆన్యువల్ డేలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తదనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఏఎన్ఎం స్వరూప రాణి, అంగన్వాడి టీచర్ శోభా రాణి, ఆశా వర్కర్లు స్వరూప, నవనీత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు క్రీడాకారుల ఎంపిక...



నంగునూరు ఏప్రిల్ 26(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడలకు క్రీడాకారుల ఎంపికను నిర్వహించారు. సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసం, ప్రధాన కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో 11వ జూనియర్స్ ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ క్రీడలకు బాల బాలికలను ఎంపిక చేశారు. జిల్లాలో వివిధ మండలాల నుంచి ఈ ఎంపిక పోటీలకు వందమంది క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులకు సాఫ్ట్ బాల్ క్రీడలో పోటీలు నిర్వహించి జిల్లా టీంలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారుల నుంచి బాల బాలికల టీంలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు మే రెండవ తేదీ నుంచి నాలుగవ తేదీ వరకు జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతి కైలాసం, రేణుక తెలియ జేశారు. బాలికల టీంకు ఎంపికైన క్రీడాకారులకు గట్లమల్యాలలో శనివారం నుండి 5 రోజుల పాటు బాలికలకు సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. హాజరైన క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, దర్శనాల రాజ్ కుమార్, కోచ్ నవీన్, ఓం ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# మరోసారి. 'ఇందిరమ్మ ఇళ్ల ' సర్వే

**- ఇందులో అర్హులు మాత్రమే ఎంపిక...**



ఎంపీడీవో కొండా లక్ష్మణ్ తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 26 :-ఇచ్చోడ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల తుది సర్వే కొనసాగుతోంది. శనివారం రోజు నా మాన్కుగూడ, రాగుగూడ, ముక్రా బి, రఘునాథ్ తండా, కోకస్ మన్నూర్ గ్రామాల్లో ఇలాంటి తప్పిదాలు లేకుండా సర్వేనెంబర్ నిర్వహించాలని అర్హులకి ఇండ్లను కేటాయించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తుది జాబితా సర్వేను ఎంపీడీవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో జాబితా రూపొందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నటు పేర్కొన్నారు.

# రజితోత్సవ సభకు ఆహ్వానం పలుకుతూ ఇంటింటికి బొట్టు కార్యక్రమం, కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు కుటుంబ సమేతంగా రావాలని ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున కుమ్మరి కుంట లో ఇంటింటికి బొట్టు పెట్టి కుటుంబ సమేతంగా వరంగల్లో జరగబోయే రజితోత్సవ సభకు ఆహ్వానించడం జరిగింది .అనంతరం కాలనీ సభ్యులు మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్వచ్ఛందంగా మేమందరం కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో కలిసి వరంగల్లో జరగబోయే రజితోత్సవ సభకు పెద్ద ఎత్తున బయలుదేరి వస్తామని ఎంతో సంతోషంగా చెప్పడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కార్పొరేటర్ తో కలిసి కాలనీ సభ్యులు కేక్ కట్ చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న టిఆర్ఎస్ పార్టీకి శుభాకాంక్షలు తెలుపుతూ జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితునికి మంత్రి పొన్నం బాసట..!

**- మంత్రి చొరవతో హుస్నాబాద్ చేరుకున్న గల్ఫ్ బాధితుడు.**
**- సమస్యలతో బాధపడుతున్నానని సెల్ఫీ వీడియో తీసి పంపిన గల్ఫ్ బాధితుడు.**

హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 26 (తెలంగాణ పత్రిక)గత వారం క్రితం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తనని ఇండియా తీసుకోవాలని హుస్నాబాద్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు చొప్పరి లింగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ని సెల్ఫీ విడియో ద్వారా విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పరి లింగయ్య కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి ఏం వినోద్ కుమార్ ,వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి లను సమన్వయం చేశారు.అనంతరంమంత్రి పొన్నం ప్రభాకర్ పంపించిన పలువురు ఎన్నారై ప్రతినిధులు అనారోగ్యంతో



ఉన్న చొప్పరి లింగయ్య వద్దకు వెళ్లిన పరామర్శించి ధైర్యం చెప్పారు.అనారాగ్యంతో ఇబ్బందులు పడుతున్న తనకి బాగోగులు చూసుకోవడానికి పంపించి ,ఫ్లైట్ టికెట్ డబ్బులు చెల్లించి స్వగ్రామానికి తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు చొప్పరి లింగయ్య భార్య ఆయన కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు

# అధికార బలంతోనే మాపై దాడి చేయించారు

**- చందు గౌడ్**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26 ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం చందు గౌడ్ కల్లు దుకాణం నడుపుచుండగా మొగిలి గంగాధర్ గౌడ్ మనుషులు వచ్చి దుకాణం పై పడి కల్లు కేసులను పగలగొట్టి మాపై దాడి చేశారని చందు గౌడ్ ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార బలముతో గంగాధర్ గౌడ్ మా కల్లు దుకాణం పై దాడి చేస్తున్నారని గత 30 సంవత్సరాల నుండి వారి అన్నదమ్ములే కలు ్ళ వ్యాపారం చేస్తున్నారని కల్లుగీత కార్మికులైన మేము మా కుటుంబాలకు వ్యాపారం చేసుకోవడానికి అవకాశం కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మా కల్లు దుకాణాన్ని సజావుగా నడుపుకునే విధంగా చర్యలు



తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వారు పేర్కొన్నారు

# ప్రజల సమస్యలపై వ్యక్తిగత దరఖాస్తులు మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు అందించిన సిపిఎం నాయకత్వం

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక) మున్సిపాలిటీ ప్రజలు స్థానిక సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు రెవిన్యూ అధికారి సూర్యనారాయణలకు సిపిఎం నాయకత్వం ప్రజల వ్యక్తిగత దరఖాస్తులు అందించారు.ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మూసిపాలిటీలో ప్రధాన సమస్యలైన మంచినీరు,డ్రైనేజీ,ఇల్లు ఇళ్ల స్థలాలు సమస్యలు అధికారులకు వివరించారు.స్పందించిన మున్సిపల్ కమిషనర్ పది రోజుల్లో కిన్నెరసాని మంచినీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు నందిపాటి రమేష్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు



# వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**- వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ**
**- కొనుగోలు కేంద్రాల్లో టెంట్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**
**- రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులాది**
**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 తెలంగాణ పత్రిక: వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం పెద్దమందడి మండలంలోని అల్వాల్ జగత్ పల్లి, చిన్నమందడి, పెద్దమందడి, మణిగిల్ల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు సేద తీరేందుకు కొనుగోలు కేంద్రాల్లో టెంట్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేకుంటే సెంటరును మూసివేస్తామని హెచ్చరించారు. రైతులు ఇబ్బందులు



పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై ఉందని సూచించారు. అదేవిధంగా తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు పెట్టడంలో ఆలస్యం చేయవద్దని, అలా చేస్తే బరువు తగ్గి రైతులు నష్టపోతారని సూచించారు. అనంతరం వెల్టూరు, మదనపూర్ గోదాములు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# కెమిస్ట్రీ విద్యార్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు

**- గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 29- ఏప్రిల్ 2025న ఎంఎస్ఎన్- ఫార్మాసిటికల్ కంపెనీ బిక్నూర్ వారి ఆధ్వర్యంలో "ఉ ద్యోగ ఇంటర్వ్యూ"కార్యక్రమముగలదని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పత్రిక ప్రకారం ద్వారా తెలియజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 29 -4 -2025న జరిగే ఇంటర్వ్యూకు బీఎస్సీ కెమిస్ట్రీ సబ్జెక్టు కలిగి ఉండి 2021 నుండి ప్రస్తుతం చదువుతున్న 2024-2025 బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు అర్హులని తెలిపారు ఈ ఇంటర్వ్యూకు సెలెక్ట్ అయిన వారిని "జూనియర్ ఎగ్జిక్యూటివ్ "అని పిలుస్తూ, సంవత్సరానికి రెండు లక్షల పదివేలు నుండి రెండు లక్షల 50 వేల వరకు సాలరీ తో పాటు ఇతర అలవెన్సులు కూడా ఉంటాయని తెలిపారు ఇట్టి ఇంటర్వ్యూకు హాజరయ్యే వారికి కావలసినవి 1. బయోడేటా ఫామ్ 2. ఉద్యోగ అర్హతల సర్టిఫికెట్లు 3. పాన్ కార్డ్ 4. ఆధార్ కార్డ్4. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్, మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరై ఇంటర్వ్యూను విజయవంతం చేయగలరని కోరుతూ మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు మరిన్ని వివరాల కోసం 8328383285.డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ లెక్చరర్ వి. వాణి మేడం ని సంప్రదించాలని కోరారు

# జిల్లా స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం

**- భూముల రక్షణే ప్రభుత్వ ధ్యేయం**
**- భూ భారతి అవగాహనా సదస్సులో పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి**

కుకునూరుపల్లి, ఏప్రిల్ 26,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం పై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. కుకునూరుపల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల యొక్క భూములను రక్షించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రైతుల భూములు కబ్జాలకు గురికాకుండా సంరక్షణ చేయడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. భూ సమస్య ఏది తలెత్తిన కోర్టుల వద్దకు వెళ్లకుండా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ద్వారా నే సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి చట్టంలో భూమికి సంబంధించి అన్ని వివరాలు సమగ్రంగా పొందుపరచబడతాయన్నారు. జూన్ 2నుండి ఈ చట్టం పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూ భారతి అవగాహనా సదస్సులు నిర్వహించడం ద్వారా చట్టం పట్ల రైతులకు ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా పవర్



పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అన్ని విషయాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, గజ్వేల్ ఆర్డివో చంద్ర కళ, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కుకునూరుపల్లి ఎమ్మార్వో సుజాత, ఎంపీడీఓ రాంప్రసాద్, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ రాజేంద్రప్రసాద్, పంచాయతీ శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, తూం శ్రీకాంత్ రెడ్డి, కోల ఉపేందర్, కొంతం కర్ణాకర్, సంతోష్ రెడ్డి, కిష్టారెడ్డి, నర్సింహా చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రెడ్డమైన రవీందర్, శివలింగు సత్యం, మద్దూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు వివిధ గ్రామాల ప్రజలు, రైతులు అవగాహనా సదస్సులో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే 'భూభారతి'






**- చట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం**
**- విచారణ, సర్వే జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు**
**- గ్రామాల వారీగా రికార్డుల నిర్వహణ**
**- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 26:రైతుల భూ సమస్యలు పరిష్కరించి.. వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడ్ రైతువేదిక, కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదని.. భూభారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు.ధరణి లో ఉన్న 33 మాడ్యూల్స్ కారణంగా రైతులు తమ భూ సమస్య దేని పరిధిలోకి వస్తుందో తెలియక కోర్టులు, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. నూతన చట్టంలో మాత్రం రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని అన్నారు. భూమి సవయాణల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు. రైతులు తమ భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరగలేదనుకుంటే.. ఆర్డీవో వద్దకు.. అక్కడ సంతృప్తి చెందకుంటే.. కలెక్టర్.. భూమి ట్రిబ్యునల్ వద్దకు వెళ్లి అప్పీలు చేసుకోవచ్చని పేర్కొన్నారునూతన చట్టంలో అబాదీ, వ్యవసాయేతర భూములు, నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరించారు.ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి భూకమతానికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహానీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు. గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉ ండేదని.. భూభారతి ప్రవేశపెట్టే ముందు తహసీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్ లో 11వేల దరఖాస్తులు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని.. అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భూభారతి చట్టం.. రైతుల చుట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంలా వ్యవహరిస్తుందని కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ధరణి కారణంగా చెప్పులు అరిగేలా తిరిగినా.. రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ధరణితో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు వందల ఎకరాలు తమ పేరిట చేసుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్ లో నాకు కూడా 20 గుంటలు తక్కువ ఉన్నట్లు నమోదు కావడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారు.రైతుల సమస్యను అధిగమించేందుకే భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టంతో తహసీల్దార్, ఆర్డీవో వద్దనే సుమారు 80 శాతం భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని.. ఈ చట్టంపై అవగాహన పెంచుకొని తోటి వారికి వివరించాలని సూచించారుఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రాజు, రాజేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 26:భూ భారతి చట్టాన్ని చిత్త శుద్దితో అమలు చేసి రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భూ భారతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ఎలాంటి అవినీతికి పాల్పడకుండా తు.చ తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల రెవెన్యూ అధికారులు నిజాయితీగా పనిచేయాలన్నారు.భూములు సర్వే చేసిన తర్వాత మ్యుటేషన్ చేసినట్లయితే ఎలాంటి వివాదాలకు అవకాశం ఉండదన్నారు. ఒక ఎకరా ప్రభుత్వ భూమి కూడా మాయం కాకుండా కాపాడుతామన్నారు. మొఖా మీద ఉన్న రైతులకు హక్కు కల్పించడమే భూ భారతి ఉద్దేశమని, అందువలన రైతులు వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలను కలిగి ఉండడమే కాక మోకపై ఉండాలని కోరారు. ధరణి పోర్టల్ లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో 4 వ సెక్షన్ లో అనుభవదారు కాలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోకాపై ఒకరు, రికార్డులలో ఒకరు ఉంటే నిజమైన రైతులు దరఖాస్తు చేసినట్లయితే వాటిని



పరిశీలించి విచారణ చేసి సారి చేస్తామన్నారు.గతంలో. ధరణి లో ఏదైనా తప్పులు జరిగితే సవరించేందుకు అవకాశం లేకుండేదని, భూ భారతిలో ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ స్థాయిలో సవరించే అధికారం ఉందన్నారు. భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో ఎంజాయ్ మెంట్ సర్వేను తప్పనిసరిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు చెప్పారు.నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డిభూ భారతి చట్టం ప్రాముఖ్యతను తెలియజేశారు.మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు మాట్లాడారు.తహసిల్దార్ పద్మ సమావేశానికి అధ్యక్షత వహించగా, మండల స్థాయి అధికారులు, రైతులు హాజరయ్యారు.